Pubilshed from Ananthapuramu

PRGI NO : APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




అనంతపురము ANATHAPURAMU | సంపుటి : 03 | సంచిక : 149 | గురువారం | జనవరి 29, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Vol.No : 03 | Issue No :149 | Thursday | 29 JANUARY 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



# అసలు వీరు మనుషులేన..

**మహిళలపై లైంగికంగా వేధిస్తే చర్యలు ఉండవా..**

- ప్రజాస్వామ్యములో ఉన్నామా..
- లేక ఆటవిక రాజ్యంలో ఉన్నామా..
- ఏడాదిన్నర ఆగండి..అన్ని లెక్కలు తేలుస్తా
- పాదయాత్ర ద్వారా ప్రజలనే అడుగుదాం
- వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి : కూటమి నేతలు, ప్రజా ప్రతినిధుల బరితెగింపునకు అడ్డు లేకుండా పోయిందని, విచ్చలవిడి తనం ఊహించని స్థాయికి వెళ్లిపోయింది అంటే, చంద్రబాబు, ఆయనకు మద్దతు ఇస్తున్న ఎమ్మెల్యేలు ఏ స్థాయికి వెళ్లారంటే.. రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్. అసలు అతడు మనిషేనా ఒక ప్రభుత్వ ఉద్యోగినిని బెదిరించి, భయపెట్టి దారుణంగా లైంగికంగా వేధిస్తే, ఆ అమ్మాయి అన్నీ సాక్ష్యాధారాలతో సహా బయపడితే, ఏ చర్యా లేదా అని వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ప్రశ్నించారు.

2 పేజీలో..

**(రామమోహన్ రెడ్డి)**

"ఈ దుర్యోధన దుశ్శాసన దుర్వినీతలోకంలో రక్తాశ్రులు చిందిస్తూ రాస్తున్నా శోకంతో మరో మహాభారతం ఆరవవేదం మానభంగపర్వంలో మాతృహృదయ నిర్వేదం నిర్వేదం పుడుతూనే పాలకేడ్చి పుట్టి జంపాలకేడ్చి పెరిగి పెద్దకాగానే ముద్దుమురిపాలకేడ్చి తనువంతా దోచుకున్న తనయులు మీరు మగసిరితో బ్రతకలేక కీచకులై కుటిలకామ నీచకులై స్త్రీ జాతిని అవమానిస్తే మీ అమ్మల స్తన్యంతో మీ అక్కల రక్తంతో రంగరించి రాస్తున్నా ఈనాడే మీకోసం మరో కన్న మహాపాపానికి ఆడది తల్లిగ మారి మీ కండలు పెంచినది ఈ గుండెలతో కాదా ఎర్రని తన రక్తాన్నే తెల్లని నెత్తురుజేసి పెంచుకున్న తల్లిఒక ఆడదని మరిచారా కనబడలేదా అక్కడ పాపలుగా మీ చరిత్ర ఏనాడో మీరుంచిన లేతపెదవి ముద్ర ప్రతిభారత సతిమానం చంద్రమతి మాంగల్యం మర్మస్థానం కాదది మీ జన్మస్థానం మానవతకి మోక్షమిచ్చు పుణ్యక్షేత్రం శిశువులుగా మీరు పుట్టి పశువులుగా మారితే మానవరూపంలోనే దానవులై పెరిగితే సభ్యతకి సంస్కృతికి సమాధులే కడితే కన్నులుండి చూడలేని ధృతరాష్ట్రుల పాలనలో భర్తలుండి విధవ అయిన ద్రౌపది ఆక్రందనలో నవశక్తులు యువశక్తులు నిర్వీర్వం అవుతుంటే ఏమైపోతుంది.



# మీది ప్రజాకాంక్షనా.. లేక కామ కాంక్షనా..?





- ఓరి మీ కామం తగలెయ్యా..!
- మీరున్నది ప్రజాసేవకా..పవళింపు సేవకా..?
- ప్రజలు ఎన్నుకొన్నది ఇందుకోస మేనా..!
- ప్రజా సమస్యల చూడరా అయ్యా అంటే..
- పువ్వుల వాసనలు చూస్తూ ఉంటారా..?
- జనసేనానికే ఎందుకిలా అవుతుంది..
- ఆయనేమో మహిళా పక్షపాతి..
- వీరేమో మహిళా భక్షకులు అవుతుంటే..
- ఆరవ శ్రీధర్ గారు ఈ ఆస్లీల వీడియోలు నిజమేనా..
- కూటమి ప్రభుత్వానికి ఎంత కానీ కాలం వచ్చేనో కదా..
- చంద్రబాబు సమర్ధతకే సవాల్ విసురుతున్నారే..
- మొన్న తిరుపతి జిల్లా,నిన్న శ్రీకాకుళం జిల్లా,నేడు అన్నమయ్య జిల్లా...
- సామాజిక మాధ్యమాలలో పరిచయాలు..
- చివరికి సంసారాలు వీధి పాలు..
- రాష్ట్ర పరువు బజారు పాలు..
- వీరికెందుకయ్యా ఈ ప్రజాప్రతినిధుల హోదా..
- ఇలాంటి వారు ఏ చట్టాలు రూపకల్పన చేస్తారు..
- వీరికి ప్రజలతో సంబంధం లేదు...ఆ అవసరం లేకపోయే..
- చీ వీరి బ్రతుకులు చెడ..మీరేమి నాయకులురా అయ్యా..
- అవన్నీ నకిలీ వీడియో లే అంటున్న ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్..
- మా అబ్బాయిని ట్రాప్ చేసిందంటున్న ఎమ్మెల్యే తల్లి ప్రమీల..
- తనని రేప్ చేసి ఏడాదిన్నర కాలం ఐదు అబార్షన్‌లు చేయించచడంటున్న బాధిత మహిళ..
- విచారణ కమిటీ వేసిన జనసేనాని...
- నిజాలు నిగ్గుతేలుతాయా.. నీరుగారిపోతాయా...
- చంద్రబాబు గారు మీరు చర్యలు తీసుకోవాల్సిందే..
- పవనన్న ఈ పనికి మాలిన పనులపై పటిష్ట చర్యలు తీసుకో అన్న...
- అనితమ్మా ఈ అఘాయిత్యాలను ఆశ్రద్ధ చేయకమ్మ...
- ఈ కామాంధులకు కళ్లెం పడేదెన్నడో...

సభ్యసమాజం ఏమైపోతుంది మానవధర్మం ఏమైపోతుంది ఈ భారతదేశం మన భారతదేశం మన భారతదేశం" ప్రతిఘటన లోని 'చేదుపాట'. ఇది సమాజంలోని అసమానతలు, మరియు బానిసత్వానికి వ్యతిరేకంగా సామాన్యుడి ఆవేదనను, నిరసనను వ్యక్తం చేస్తుంది.

2 పేజీలో..




## జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై
# తక్షణం కేసు పెట్టాలి

- బాధితురాలినే నిందితురాలిగా చేసే కుట్రలో భాగంగానే జనసేన నాయకులతో కమిటీ
- పోలీసులు, న్యాయ స్థానాలపై నమ్మకం లేక పార్టీ నాయకులతో కమిటీ వేశారా
- తలలు తీసేసే చట్టం, చేతిలో గీతలు అరగదీస్తామని చెప్పినవన్నీ మీకు వర్తించవా
- మహిళా ఉద్యోగి ఆవేదన ఈ ప్రభుత్వానికి కనిపించడం లేదా
- తప్పు చేసినట్టు కళ్ల ముందే ఆధారాలుంటే వెనుకడుగు దేనికి
- ఎమ్మెల్యే వ్యవహారంపై సీఎం, డిప్యూటీ సీఎం, స్పీకర్, హోంమంత్రి స్పందించాలి
- మంత్రి గుమ్మడి సంధ్యారాణి కొడుకు పైనా కేసు నమోదు చేయాలి
- ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి

2 లో..

# విమానం క్రాష్ ల్యాండింగ్





**అజిత్ పవార్ దుర్మరణం**

పుణె : మహారాష్ట్రలో జరిగిన విమాన ప్రమాదంలో ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ దుర్మరణం చెందారు. పుణె జిల్లాలోని బారామతిలో ఆయన ప్రయాణిస్తున్న విమానం కుప్పకూలడంతో అజిత్ తుదిశ్వాస విడిచినట్లు పీటీఐ తెలిపింది. ఈ ప్రమాదంలో మొత్తం ఆరుగురు మృతి చెందారు. అందిన సమాచారం ప్రకారం. జిల్లా పరిషత్ ఎన్నికలకు ప్రచార సమావేశాలు బారామతిలో నిర్వహిస్తున్నారు.

2 పేజీలో..




## తిరుమల తరహాలో 'దుర్గమ్మ'
# ప్రసాదాల తయారీ

- తిరుమలలో ఇంద్రకీలాద్రి అధికారుల బృందం
- క్షేత్రస్థాయి పరిశీలన



ప్రజాభూమి ప్రతినిధి,తిరుమల : విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో భక్తులకు అందించే ప్రసాదాలు, అన్నప్రసాదం నాణ్యతను మరింత పెంచేందుకు అధికారులు ముందడుగు వేశారు. రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, కమిషనర్ కె. రామచంద్ర మోహన్ ఆదేశాల మేరకు, ఆలయ ఈఓ వి.కె. శీనా నాయక్ నేతృత్వంలోని అధికారుల బృందం తిరుమల క్షేత్రాన్ని సందర్శించింది. తొలుత ఈఓ శీనా నాయక్, తిరుమల అదనపు ఈఓ వెంకయ్య చౌదరిని కలిసి దుర్గమ్మ వారి ప్రసాదాన్ని అందజేశారు.

2 లో












ప్రజాభూమి
గురువారం, జనవరి 29, 2026


## సంపాదకీయం

# కబళిస్తోన్న పేదరికం



ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాలతో పాటు భారత్‌నూ పట్టి పీడిస్తోన్న భూతం పేదరికం. 147కోట్ల దేశ జనాభాలో నేటికీ 28 శాతం మంది పేదరికంలోనే మగ్గుతున్నారని ఇటీవలి అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత్ జిలుగు వెలుగుల గురించి మనం వినని రోజంటూ వుండదు. 'ఇండియా ఈజ్ నాట్ పూర్. ఇండియన్స్ ఆర్‌పూర్' అనేవారట మాజీ రక్షణమంత్రి కృష్ణమీనన్. భారత్ పేద దేశం కాదని, భారతీయులే పేదవారని ఆయన అభిప్రాయం. పేదరికం ఎంతటి సామాజిక రుగ్మత అంటే- అది మనిషిని సహజ హక్కులను, జీవితానందాలను పరాయీకరించి, లోలోపలి నుంచి ధ్వంసం చేస్తుంటుంది. ఆ ఊబి నుంచి బయటపడే అవకాశం లేక ఆత్మహత్యే శరణ్యమన్న ధోరణిలోకి నెట్టివేస్తుంది. దేశంలో గతేడాది 1.7లక్షలకు పైగా ఆత్మహత్యలు నమోదయ్యాయి. వాటిలో 40శాతం పేదరికం, సంబంధిత కారణాలే ప్రధానమైనవి. 'పేదరికం అత్యంత హింసాత్మకమైనది, అది జీవితాలను నాశనం చేస్తుంది' అంటారు నెల్సన్ మండేలా. దీనికి తాజా ఉదాహరణే పార్వతీపురం మన్యం జిల్లాలో ఆత్మహత్యకు పాల్పడిన ఓ దళిత కుటుంబం. పేదరికం, ఆర్థిక ఇబ్బందులే దీనికి కారణం. ఓ నిరుపేద వృద్ధురాలు ఆస్పత్రిలో చనిపోతే... చెత్త తీసుకెళ్లే రిక్షాలో మృతదేహాన్ని తరలించిన హృదయ విదారక ఘటన కూడా ఇదే జిల్లాలో గత నెల చోటు చేసుకుంది. ఆకలి, జీవన ఒత్తిళ్లు ఒక కుటుంబాన్ని, ఎలా నిస్తేజంగా మార్చుతాయో, నిశ్శబ్దంగా వారి ప్రాణాలనే ఎలా మింగేస్తున్నాయో... ఈ ఆత్మహత్యలు ధ్రువీకరిస్తున్నాయి.

'పాత ప్రపంచం మరణిస్తూ... కొత్త ప్రపంచం జనిస్తున్న ఈ సంధి కాలంలో రాక్షసులు రాజ్యమేలుతున్నారు' అని వందేళ్ల క్రితం అన్న ఆంటోనియో గ్రాంసీ మాటల ప్రాసంగికత నేటికీ వర్తిస్తుంది. దేశంలో పేదరికం గణనీయంగా తగ్గిందని ప్రపంచబ్యాంక్, మోడీ ప్రభుత్వం గొప్పగా చెబుతున్నప్పటికీ వాస్తవిత మరో విధంగా వుంది. 'ప్రస్తుత కాలం భారతీయ మహా కుబేరులకు స్వర్ణయుగంగా మారింది' అని 2026 అంతర్జాతీయ అసమానతల నివేదిక చెబుతోంది. అంతేకాదు... బ్రిటీష్ పాలన నాటికంటే ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరిగాయని కూడా ఈ నివేదిక వెల్లడించింది. దేశ సంపదలో సగానికి పైగా సంపద కేవలం 10శాతం మంది కుబేరుల దగ్గర పోగుబడిందని 'బ్లూమ్ వెంచర్స్' అనే పెట్టుబడుల సంస్థ నివేదించింది. మేడిపండు చూడు మేలిమై వుండు' అన్న చందంగా మోడీ పాలనలో రూపాయి విలువ చరిత్రలో కనివిని ఎరుగనంత పతనావస్థకు దిగజారింది. పేదలు మరింత పేదలు కావడానికి, మధ్య తరగతి వర్గం పేదరికంలోకి జారిపోవడానికి ప్రధానకారణం... వ్యవసాయ క్షీణత, నిరుద్యోగం, విద్య, వైద్యం అత్యంత ఖరీదైనవిగా మారడం అని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచ ఆకలి సూచీ-2025లో భారత్ 102వ స్థానంలో నిలవడం ఆందోళన కలిగించే విషయం. ఈ గణాంకాలు దేశంలోని పేదరికానికి అద్దం పడుతున్నాయి. కొద్దిమందిగా వున్న కార్పొరేట్లకు లక్షల కోట్ల రాయితీలిస్తున్న మోడీ ప్రభుత్వం- సంక్షేమ పథకాలను కుదించడమో లేదా రద్దు చేయడమో చేస్తున్నారు. గ్రామీణ పేదలకు పని హక్కుగా వున్న గ్రామీణ ఉపాధి పథకాన్ని రద్దు చేయడంతో మరింత ఆకలి కేకలు పెరుగుతాయి. అభివృద్ధి చెందుతున్న భారత్ వంటి దేశాల్లో ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, సామాజిక సమస్యలు పేదరికానికి కారణమౌతున్నాయి. ఇవి ఒకదానితో ఒకటి ముడిపడి వుంటాయి. గత కొన్ని దశాబ్దాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనకు అనేక ప్రణాళికలు రూపొందిస్తున్నా... వాటి ఫలాలు, ఫలితాలు పేదలకు చేరడంలేదు. అట్టడుగు వర్గాలు, పేదలు... పేదరికం ఊబిలో కూరుకుపోతునే వున్నారు. సంపన్నుల ఆదాయం రెట్టింపవుతూనే వుంది. ఫోర్బ్స్ ఇండియా లెక్క ప్రకారం... దేశంలోని టాప్-25 బిలియనీర్ల సంపద సగటున దేశవ్యాప్తంగా వున్న పేదల సంపదకన్నా అనేక రెట్లు ఎక్కువ. 'సమాజం ఎంత సంపద సృష్టించిందన్నదే కాదు, ఆ సంపద అవకాశాలను ఎంత న్యాయంగా పంచిందన్నదే సమాజాన్ని అంచనా వేసే ప్రమాణం' అంటారు ప్రముఖ ఆర్థికవేత్త అమర్త్యసేన్. ఇలాంటి సంక్షోభ సమయంలోనూ 'తీవ్ర పేదరిక రహిత రాష్ట్రం'గా కేరళ నిలవడం విశేషంగా చెప్పాలి. 'కాలే కడుపుకు గరిటెడు గంజి/ జారే సిగ్గుకు మూరెడు పాతా/ ఎల్లర కందే చల్లని రోజులు/ వెలిసే విధమును వెదకండీ' అంటాడు రాయప్రోలు. దేశంలో సృష్టించబడుతోన్న సంపద పేదలకు చెందాలి. అందుకు అవసరమైన మార్గాలను వెదకాలి. దీనికి కావాల్సింది... కేవలం చిత్తశుద్ధి మాత్రమే.

# మీది ప్రజాకాంక్షనా.. లేక కామ కాంక్షనా..?




జనసేన JANASENA
28.01.2026
D.No. 11-1903, Sri Lakshmi Narasimha Colony, Mangalagiri, Andhra Pradesh, Pincode: 522503, India, Contact: +91 86452 93140
www.janasenaparty.org contact@janasenaparty.org /janasenaparty

ఇక్కడ నేడు సమాజంలో ప్రజాసేవ అన్న పేరుతో రాజకీయ రంగు పులుముకుని పదవి వ్యామోహం తో ఒళ్ళు కొవ్వెక్కి బరితెగించి ప్రవర్తిస్తున్న అరాచకీయుల ప్రవర్తన తో సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునేలా చేస్తున్నారు ఈ నీచ రాజకీయాలముసుగులో ఉన్న కొందరు నీచులు.

కామా తురాణం న భయం న లజ్జ" కామ వాంఛతో కళ్లు మూసుకుపోయిన వారికి, నియంత్రణ కోల్పోయిన వారికి భయం, సిగ్గు (లజ్జ) ఉండవని దీని అర్థం. అత్యంత బలమైన కామ కోరికల వల్ల మనిషి మంచిచెడులను, పరిణామాలను విస్మరిస్తాడని ఈ సూక్తి తెలియజేస్తుంది.

ఇక్కడ అదే జరిగిందని చెప్పాలి.ఒక నియోజకవర్గ ప్రజాప్రతినిధి అంటే దాదాపు రెండు లక్షల పై చిలుక ప్రజలకు సేవకుడై వారి జీవన ప్రమాణాలు పెంపొందించేలా ఉండాలి.కానీ ఒక స్త్రీ ఎమ్మెల్యే అయ్యారని శుభాకాంక్షలు చెప్పగానే సొల్లు గార్చుకుని ఇళ్లు వెతుక్కుంటూ పోయి ఆ కుటుంబాన్ని చిన్నా భిన్నం చేసి అల్లరి పాలు చేసి చివరికి ఈ దేశం ,ఈ ప్రపంచంలో తెలుగునాట రాజకీయ సేవ అంటే ఇదేనా వీరేనా రాజకీయ నాయకులు అన్న అపకీర్తి తెచ్చి పెడుతున్న ఈ నీచ దౌర్భాగ్యపు వారిని ఈ సమాజం ఇంకా ఆదరించాలా అన్న ఆలోచన కలుగుతుంతే ప్రజాస్వామ్య వ్యవస్థ కే అసహ్యం పుడుతుందని చెప్పక తప్పడం లేదు.

సృష్టికర్త ఒక బ్రహ్మ ఆ బ్రహ్మను పుట్టించింది ఓ అమ్మ అలాంటి మాతృ మూర్తి కి సమానమైన పరాయి స్త్రీ పట్ల బలుపెక్కి బలాత్కారం చేసారని ఒక స్త్రీ సిగ్గు విడిచి సామాజిక మాధ్యమాలకెక్కిందంటే ఇంతకంటే దారుణమైన ప్రపంచంలో బ్రతుకు తున్నామా అనే అనుమానం కలుగుతోంది.

ప్రజాప్రతినిధి అంటే ప్రజల చేత ఎన్నుకోబడి, వారి తరపున సమస్యలను పరిష్కరించేందుకు, చట్టసభల్లో ప్రజల గొంతుకగా నిలిచే వ్యక్తి. సర్పంచులు, ఎంపీటీసీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు ఈ వర్గంలోకి వస్తారు, వీరు ప్రజల సమస్యలపై నిలదీస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షిస్తారు. అయితే నేడు వీరు అవన్నీ మరిచి ప్రజా సేవంటే పవళింపు సేవ, ప్రజాకాంక్ష అంటే వీరి కామ కాంక్ష అన్న అర్ధాన్ని పరమార్ధన్ని నమ్మి ప్రజల జీవితాలలో తొంగి చూసి వారి మంచి పరిస్థితులు చూడరా అయ్యా అంటే వారి ఇళ్ళల్లోకి దూరి దారి తప్పిన పనులు చేసి మహిళ ల మాన ప్రాణాలను దోచుకుని వారి జీవితాలను నాశనము చేస్తున్న దుర్భర పరిస్థితి తెచ్చి పెట్టి బావి భారత పౌరులకు వీరు ఒక తప్పుడు సంకేతాలు ఇస్తున్న వైనం ఇక్కడ కనిపిస్తుంది.

ఇంతకీ ఏమిటా కామ కథ అంటే ఇప్పుడు సామాజిక, ప్రధాన మీడియాలో ఒకటే హడావుడి శ్రీ అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు జనసేన ఎమ్మెల్యే అరవశ్రీధర్ అస్లీల వీడియోలు, ఆ అస్లీల వీడియో లు విడుదల చేసిన ఒక ప్రభుత్వ ఉద్యోగి వీడియో దృశ్యాలు. దీనికి తోడు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకునే ఇరువర్గాల వఫాబాలు.దీనికి తోడు మీడియా డిబేట్ లు అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం. ఇదే గోల ఇప్పుడు యావత్తు ప్రజానీకం సిగ్గుతో తలదించుకునేలా ఉంది.ఒక వివాహిత తనను బెదిరించి ఏడాదిన్నరగా అనేక మార్లు అత్యాచారం కు పాల్పడి ఐదు సార్లు అబార్షన్ చేయించి పెళ్లి చేసుకుంటానని మోసగించాడని బాధిత మహిళ ఆరోపిస్తుండగ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఆ వీడియోలన్ని అబద్ధమని అవన్నీ కావాలని ఫెక్ చేసి తన రాజకీయ భవిష్యత్ పై దెబ్బతీయాలని చూస్తున్నారని ఆరోపిస్తుండటం గమనార్హం. ఇక ఎమ్మెల్యే మాతృమూర్తి ప్రమీల ఆ బాధిత మహిళ పై మీడియా వేదికగా అసభ్య పదజాలంతో రెచ్చిపోయింది.ఆ వివాహిత తన కుమారుడిని ఎన్నో రాత్రులు ఫోన్ చేసి నిద్ర లేని రాత్రులు ఇబ్బందులకు గురిచేసి నానా చిత్రహింసలకు గురిచేసిందని అవి చూడలేక రైల్వే కోడూరు పోలీసులను ఆశ్రయించి కేసు కూడా నమోదు చేయించి నట్లు మీడియా వేదికగా చెప్పుకురావడం జరుగుతుంది. కాగా ప్రస్తుతం ఈ వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో జనసేన పార్టీని ఇబ్బందులు గురిచేసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. అయితే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఈ వ్యవహారం పై క్రమశిక్షణ కమిటీ ఏర్పాటు చేసి వారం రోజులలో వివరాలు సేకరించి నిజా నిజాలు నిర్ధారించుకొన్న తరువాత తదుపరి చర్యలు ఉంటాయనే సంకేతాలు ఇచ్చారు. కాగా గత ప్రభత్వం లో గంట అరగంట ,నగ్న వీడియోలు సంచలనం అవ్వగా కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక మొన్న తిరుపతి సత్యవేడు ఎమ్మెల్యే వ్యవహారం ,తిరుపతి జనసేన నాయకుడు కిరణ్ రాయల్, సంక్రాంతి సంబరాలలో స్టేజీపై మహిళ డాన్సర్ ల పట్ల ప్రవర్తించిన తీరు మరువక ముందే నేడు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ ఆశ్లీల వీడియో లు బైటికి రావడం కూటమి ప్రభుత్వానికి కొరకరాని కొయ్యగా మారిందని చెప్పాలి.ఈ వ్యవహారాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏ విధంగా స్పందిస్తుందో ఏ మలుపు తిరుగుతుందో చూడాలి మరి.

# అసలు వీరు మనుషులేన..

మొదటి పేజీ తరువాయి

బుధవారం తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో భీమవరం నియోజకవర్గ పరిధిలోని నాయకులు, కార్యకర్తలతో సమావేశం సందర్భంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ" ఆముదాలవలస అమ్మెల్యే కూన రవికుమార్ వేధింపులు భరించ లేక ఒక స్కూల్ ప్రిన్సిపాల్ ఆత్మహత్యా యత్నం చేసింది. అయినా ఏ చర్య లేదు. సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మహిళను బలాత్కారం చేసినా, చివరకు అధికార దుర్వినియోగం కేసును క్లోజ్ చేయించుకున్నాడు. ఎంత దారుణం.

ఇంకా మంత్రి సంధ్యారాణి పీఏపై ఒక ప్రభుత్వ ఉద్యోగి అయిన మహిళ, తనను లైంగికంగా వేధిస్తున్నాడని ఫిర్యాదు చేస్తే.. అతణ్ని అరెస్టు చేయాల్సింది పోయి, ఫిర్యాదు చేసిన బాధిత మహిళను జైలుకు పంపారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ ఫోన్‌లో ఒక మహిళతో మాట్లాడుతూ, అశ్లీలంగా ప్రవర్తించాడు. ఇంక ఒక మంత్రి వాసంశెట్టి సుభాష్ అశ్లీల రికార్డింగ్ డ్యాన్సులు వేశాడు. స్టేజీపై డ్యాన్సర్లతో కలిసి చిందులు వేశాడు. అలా రాష్ట్రం ఆటవిక రాజ్యంలా మారింది. విచ్చలవిడి తనం కనిపిస్తోంది. ఆ స్థాయికి ప్రభుత్వం దిగజారిపోయింది. ఎక్కడైనా ఇలాంటివి జరిగితే, జైల్లో పెట్టాల్సింది పోయి, వారిని ప్రోత్సహిస్తున్నారు. ఎవరంటే సాక్షాత్తూ చంద్రబాబునాయుడు ఆయన కొడుకు, ఆయన ప్రభుత్వం. జంగిల్ రాజ్యం అంటే ఇదే. విచ్చలవిడితనం, దోపిడి.

మరోవైపు రాజకీయ కక్షలకు పాల్పడుతున్నారు. ఏ మనిషి తప్పు చేయకపోయినా తప్పుడు కేసులు పెట్టి, తప్పుడు సాక్ష్యాలు క్రియేట్ చేస్తున్నారు. అసలు తప్పు చేసిన వారిపై చర్య తీసుకోవడం లేదు. పైగా ప్రోత్సహిస్తున్నారు. చంద్రబాబు, ఆయన కుమారుడు ఆ పని చేస్తున్నారు. విచ్చలవిడి దోపిడి. రెడ్ బుక్ రాజ్యాంగం. పోలీసులు ఇష్టానుసారం కేసు పెడుతున్నారు. వ్యవస్థలన్నీ పతనం అయ్యాయి. మరోవైపు సంక్షేమ పథకాలన్నీ ఆగిపోయాయి. మరోవైపు ఎన్నికల హామీలు ఏవీ అమలు కాలేదు. అన్నీ మోసాలు.

పథకాల అమలు లేదు. విద్యాదీవెన 8 త్రైమాసికాలు బాకీ. మన ప్రభుత్వంలో ప్రతి క్వార్టర్?కు పిల్లల తల్లుల ఖాతాలో



జమ చేశాం. 2024 జనవరి–మార్చి త్రైమాసికం మొదలు.. గత డిసెంబరు వరకు 8 త్రైమాసికాలు. రూ.700 కోట్ల చొప్పున రూ.5,600 కోట్లు ఇవ్వాల్సి ఉండగా, ఇచ్చింది కేవలం రూ.700 కోట్లు. రూ.4,900 కోట్లు బాకీ. వసతి దీవెన ఏటా రూ.1100 కోట్లు. మొత్తం రూ.2200 కోట్లు బాకీ. నాడు–నేడు పనులు లేవు. గోరుముద్ద నాణ్యత పడిపోయింది. పిల్లలు చనిపోతున్నారు. టోఫెల్ శిక్షణ, ఇంగ్లిష్ మీడియమ్, ట్యాబ్‌లు ఆగిపోయాయి. మన హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో 43 లక్షల మంది పిల్లలు చదివితే, ఈరోజు ఆ సంఖ్య 33 లక్షలు. అంటే 10 లక్షల మంది పిల్లలు తగ్గారు.

ఆరోగ్యశ్రీకి నెలకు రూ.300 కోట్లు. రూ.6 వేల కోట్లకు రూ.2 వేల కోట్లు కూడా ఇవ్వలేదు. రూ.4 వేల కోట్లు బాకీ. దీంతో ఆస్పత్రులు వైద్యం అందించడం లేదు. వైద్యం పడకేసింది. ఇంకా మెడికల్ కాలేజీల అమ్మకం దారుణం. ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు. చివరకు యూరియా కూడా బ్లాక్‌లో కొనాల్సి వస్తోంది. రైతు భరోసా రూ.40 వేలకు బదులు రూ.10 వేలు మాత్రమే ఇచ్చారు. ఆక్వా విద్యుత్ సబ్సిడీ రూ.3,620 కోట్లు ఇచ్చాం. ఈరోజు పైసా ఇవ్వడం లేదు. యూనిట్ విద్యుత్ రూ.1.50 కే ఇచ్చాం. అలా విద్య, వ్యవసాయం, వైద్య రంగాలు నిర్వీర్యం అయ్యాయి.

**ప్రజల పక్షాన వైయస్సార్‌సీపీ :**

ఇలాంటి దుర్మార్గమైన పాలన మధ్య మన వైయస్సార్ సీపీ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతోంది. మనం ప్రజలకు ఎన్నో చేశాం. మరి ఏమీ చేయని చంద్రబాబును ఈసారి ప్రజలు కచ్చితంగా తగిన బుద్ధి చెబుతారు. మనం ప్రజల పక్షాన ఇలాగే నిలబడాలి. ఇంకా మూడేళ్లు మాత్రమే ఉంది. అందులో మరో ఏడాదిన్నర గడిస్తే.. నా పాదయాత్ర మొదలవుతుంది. దాదాపు 150 నియోజకవర్గాల్లో నేను పర్యటిస్తాను. అలా ఏడాదిన్నర పాటు ప్రజల్లోనే ఉంటాను.్య ఆ యాత్రలో ప్రతి మూడో రోజు బహిరంగ సభ నిర్వహిస్తాం. ప్రజా ఉప్పెనను చూపుతూ, ప్రజా సమస్యలు లేవనెత్తుతూ, చంద్రబాబు తప్పుడు పాలనను ప్రజలకు వివరిస్తాం. వాటిని ఎండగడతాం.

**ఇప్పుడు మీరంతా కలిసికట్టుగా ఉండాలి..పోరాడాలి..**

చంద్రబాబు దారుణ పాలనపై ప్రతి ఇంట్లో జరిగేలా చొరవ చూపాలి. మన పాలన, ఈ పాలన మధ్య తేడాను స్పష్టంగా ప్రజలకు వివరించాలి. వాటిపై ప్రతి ఇంట్లో చర్చ జరగాలి. ఆ దిశలో మీరంతా కలసికట్టుగా ఉండి కృషి చేయాలి. అదే విధంగా పార్టీ అనుబంధ విభాగాలన్నీ స్ట్రీమ్‌లైన్ చేయాలి. అన్నీ వ్యవస్థీకృతం కావాలి. చంద్రబాబు అన్యాయ పాలనను ప్రజల్లో బలంగా ఎండగట్టాలి. ఆ దిశలో మీరు చొరవ చూపాలి. అందరూ కలిసి పని చేయాలి.

జగన్ 2.0 లో కార్యకర్తలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తాం. అదీ నా హామీ. క్రితంసారి, కోవిడ్ వల్ల పాలనపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సి వచ్చింది. జగన్ 2.0 లో కార్యకర్తలు టాప్ ప్రయారిటీ. వారి ద్వారానే మన పాలన, చంద్రబాబు పాలన మధ్య తేడా కూడా చూపించడం జరుగుతుంది. ఇప్పుడు కూడా మీ ద్వారానే చంద్రబాబు అన్యాయ, దారుణ పాలన ప్రజల్లో ఎండగడతాం. ప్రజలకు మంచి చేయాలన్న తపనతో ఎలా పని చేస్తారు చిత్తశుద్ధితో కూడిన మంచి పాలన అంటే ఎలా ఉంటుంది అనేది మనం చూపిస్తే.. మోసం చేయడం, అబద్ధాలు చెప్పడం ఎలా అన్నదానికి చంద్రబాబు పాలన ఉదాహరణ అని " వైయస్ జగన్ వివరించారు.భీమవరం నియోజకవర్గం పార్టీ ఇంఛార్జ్ చినమిల్లి వెంకటరాయుడుతో పాటు, పలువురు నాయకులు, కార్యకర్తలు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# విమానం క్రాష్ ల్యాండింగ్



ఈ క్రమంలో అజిత్ పవార్ బుధవారం ఉదయం ముంబై నుంచి ప్రత్యేక విమానంలో బారామతికి బయలుదేరారు. అయితే, విమానం ఎయిర్‌పోర్ట్ రన్‌వేపై ల్యాండ్ అవుతుండగా, అకస్మాత్తుగా సాంకేతిక లోపం ఏర్పడింది. దీని కారణంగా, పైలట్ నియంత్రణ కోల్పోయి విమానం కూలిపోయింది. ప్రమాదం చాలా దారుణంగా జరిగినట్లు సమాచారం. విమానం కూలిపోయిన తర్వాత పెద్ద ఎత్తున పొగ వ్యాపించింది. విమానం తీవ్రంగా దెబ్బతింది. అజిత్ పవార్ మరణవార్త తెలియగానే, బారామతితో సహా జిల్లా అంతటా ఆందోళన వాతావరణం వ్యాపించింది. సమావేశ స్థలాల్లో ఉన్న కార్యకర్తలు విమానాశ్రయం, ఆసుపత్రికి చేరుకుంటున్నారు. విమాన ప్రమాదానికి కచ్చితమైన కారణం ఇంకా స్పష్టంగా తెలియలేదు. ఇది సాంకేతిక లోపమా లేదా మరేదైనా కారణమా అని దర్యాప్తు చేయడానికి డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఉన్నత స్థాయి విచారణ నిర్వహించే అవకాశం ఉంది.

# తిరుమల తరహాలో 'దుర్గమ్మ' ప్రసాదాల తయారీ

తిరుమల ప్రధాన పోటు (లడ్డూ తయారీ కేంద్రం)ను సందర్శించి, అక్కడ ప్రసాదం తయారీకి ఉపయోగిస్తున్న అత్యాధునిక యంత్రాలు, ముడిపదార్థాల నాణ్యత, తయారీ విధానాలను క్షుణ్ణంగా పరిశీలించారు.అన్నప్రసాద వితరణ: భక్తుల రద్దీకి అనుగుణంగా అన్నప్రసాదం తయారీ, భోజనశాల విస్తీర్ణం, ఒక్కో బంతికి ఎంతమంది కూర్చుంటున్నారు, వడ్డన మరియు భక్తులు భోజనం ముగించే సమయం వంటి సాంకేతిక అంశాలను అడిగి తెలుసుకున్నారు. తిరుమల ఇంజనీరింగ్ అధికారులు అన్నప్రసాద భవన నిర్మాణం, యంత్రాల పనితీరుపై సమగ్ర సమాచారాన్ని విజయవాడ బృందానికి వివరించారు. త్వరలోనే తిరుమల తరహాలో అధునాతన సాంకేతికతతో ఇంద్రకీలాద్రిపై భక్తులకు రుచికరమైన, నాణ్యమైన ప్రసాదాలు అందించేలా చర్యలు తీసుకోనున్నట్లు శీనా నాయక్ వెల్లడించారు. ఈ పర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కె.వి.ఎస్.ఆర్. కోటేశ్వరరావు, బి. రాంబాబు, ఏఈఓలు పి. చంద్రశేఖర్, ఎన్. రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి నివేదికపై

# ఎపి కేబినెట్‌లో చర్చ



**ప్రజాభూమి ప్రతినిధి,**అమరావతి : రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముగిసింది. సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో 35 అజెండా అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. టిటిడి లడ్డూ తయారీలో ఉపయోగించే నెయ్యిలో కల్తీపై సిట్ ఇచ్చిన నివేదికపై కూడా మంత్రివర్గ భేటీలో చర్చ జరిగింది. సిట్ నివేదిక తెప్పించాలని కేబినెట్ కోరింది. ఇప్పటికే సిబిఐ ఆధ్వర్యంలోని సిట్ ఛార్జిషీట్ వేసిన విషయాన్ని అధికారులు చెప్పారు. సిట్ నివేదిక అధికారికంగా వచ్చిన తర్వాత.. దానిపై స్పందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులకు సూచించారు.

కేబినెట్ భేటీలో కీలకాంశాలు ....

పిడుగురాళ్ల వైద్యకళాశాలను పీపీపీ పద్ధతిలో అభివృద్ధి చేసే ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్

ఎస్వీ వర్సిటీ పరిధిలోని 33 ఎకరాల భూమిని వ్యవసాయ మార్కెట్ కమిటీకి బదిలీపై చర్చ

పలమనేరులో లైవ్ స్టాక్ రీసెర్చ్ స్టేషన్ ఏర్పాటుకు భూ బదిలీ ప్రతిపాదనకు ఆమోదం

అర్జున అవార్డు గ్రహీత జ్యోతికి విశాఖలో 500 చదరపు గజాల స్థలం ఇచ్చేందుకు ఆమోదం. తర్వాత గ్రూప్ 1 ఉద్యోగం ఇచ్చే ప్రతిపాదనకు ఆమోదం

ఎపి టిడ్కోకు హడ్కో నుంచి రూ.4,451 కోట్ల ప్రభుత్వ రుణ గ్యారెంటీకి ఆమోదం

అమరావతి పరిధిలోని వీధిపోటు భూములు పొందిన రైతులకు ప్రత్యామ్నాయ ప్లాట్లకు ఆమోదం

అమరావతి పరిధిలో భూములు లేని పేదలకు, అనాథ పిల్లలకు పింఛన్ల మంజూరుకు ఆమోదం

తితిదే పరిధిలో పలు పోస్టుల అప్ గ్రేడ్ కు, పలు సంస్థలకు భూకేటాయింపులకు ఆమోదం

అల్లూరి జిల్లా నందకోటలో పర్యాటక శాఖ ఫైవ్ స్టార్ రిసార్ట్, కన్వెన్షన్ సెంటర్, థీమ్ పార్కు ఏర్పాటుకు భూకేటాయింపులకు ఆమోదం పలు జలవనరుల ప్రాజెక్టులకు ఆర్థిక అనుమతులకు ఆమోదం ఇంధనశాఖలో పలు పరిపాలన అనుమతులకు ఆమోదం తిరుపతి, విశాఖపట్నం శిల్పారామం ప్రాజెక్టుల కోసం మిసెస్ గార్డెన్ సిటీ రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్ కు జారీ చేసిన ఎల్ఓఐ లను రద్దు చేసి, కొత్తగా ఈఓఐ లను ఆహ్వానించాలని మంత్రివర్గ నిర్ణయం

పీపీపీ విధానంలో గుంటూరు శిల్పారామంలో సాంస్కృతిక కేంద్రం, వినోద జోన్ అభివృద్ధికి ఆమోదం

## జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై

# తక్షణం కేసు పెట్టాలి

**ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి :** వైయస్ జగన్ గారి పుట్టిన రోజు వేడుకలు నిర్వహిస్తేనే కేసులు పెట్టి రోడ్డు మీద బేడీలు వేసి నడిపించిన పోలీసులు.. మహిళా ఉద్యోగిపై ఏడాదిన్నర పైగా అత్యాచారం చేస్తూ వేధిస్తున్న జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వ్యవహారం వెలుగుచూసి 24 గంటలు గడిచినా కనీసం కేసు కూడా ఎందుకు నమోదు చేయలేదని వైయస్సార్సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఫైర్ అయ్యారు. తాడేపల్లి లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే తప్పు చేసినట్టు ఆధారాలతో సహా దొరికిపోయినా ఆయన్ను అరెస్ట్ చేయడానికి పోలీసులు ఎందుకు ఆలోచిస్తున్నారని మండిపడ్డారు. ఈ ఘటనపై పార్టీ నాయకులతో కమిటీ వేసిన పవన్ కళ్యాణ్కి.. రాష్ట్రంలో చట్టాలు, న్యాయస్థానాలపై నమ్మకం లేదా అని ప్రశ్నించారు. బాధితురాలినే నిందితురాలిగా చేసే కుట్రలో భాగంగానే జనసేన నాయకులతో కమిటీ వేశారని ఆమె ఆరోపించారు. ఇటీవలే మంత్రి గుమ్మడి సంధ్యారాణి పిఏ వేధింపులపై ఒక మహిళ ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకోకుండా.. ఫిర్యాదు చేసిన మహిళపైనే కేసు పెట్టి వేధిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. తప్పు చేసిన వారిని పోలీసులు అలా వదిలేస్తుండటంతోనే వాళ్లు మళ్లీ మళ్లీ తప్పులు చేస్తున్నారని, పేకాట ఆడుతూ దొరికిపోయిన మంత్రి సంధ్యారాణి కొడుకుపైనా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కూటమి పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు, నాయకులు, వారి కుటుంబ సభ్యులు ఎన్ని తప్పులు చేసినా వారిపై చర్యలు తీసుకోరా? వారికి చట్టాలు వర్తించవా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే వ్యవహారంపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, హోంమంత్రి అనితతోపాటు స్పీకర్, మహిళా కమిషన్ స్పందించాలని వరుదు కళ్యాణి డిమాండ్ చేశారు.

# సాగు ఖర్చులకు అనుగుణంగా పంట రుణాలు మంజూరు చేయండి

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను రైతులకు చేరువ చేయండి..

### జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
జిల్లాలో వివిధ పంటలు సాగు చేస్తున్న రైతులకు ఖర్చులకు అనుగుణంగా పంట రుణాల మంజూరుకు మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనల్లో రైతులు కీలక భాగస్వామ్యం అవసరమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్(కెడిసిసి) ఎన్టీఆర్ జిల్లాస్థాయి సాంకేతిక కమిటీ సమావేశం బుధవారం కలెక్టరేట్ లోని ఎవిఎస్రెడ్డి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, ప్రగతిశీల రైతులు, బ్యాంకర్లు తదితరులు హాజరయ్యారు. ఈ ఏడాది ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వివిధ పంటలకు ఎకరా విస్తీర్ణానికి రుణ పరిమితి (స్కేల్ ఆఫ్ ఫైనాన్స్)పై ప్రతిపాదనల రూపకల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. ఎకరానికి మిరప పంటకు 1లక్ష 20 వేలు పత్తి పంటకు 60 వేలు, వరి పంటకు 46 వేలు, మొక్కజొన్నకు 45 వేల చొప్పున రుణాలను మంజూరు చేయాలని అనంతవరంకు చెందిన ప్రగతిశీల రైతులు కె.నరసింహారావు కలెక్టర్ను కోరారు. గత ఏడాది ఖరీఫ్, రబీ సీజన్లలో వివిధ పంటల సాగు వ్యయం, పంట దిగుబడి విలువ, రుణ పరిమితి వివరాలను పరిశీలించి.. ఈ ఏడాది ఆర్థిక సంవత్సరంలో సాగు ఖర్చు, దిగుబడి విలువ అంచనాల ఆధారంగా నిర్ణయించాల్సిన రుణ పరిమితిపై వ్యవసాయం, ఉద్యాన, మత్స్య, తదితర శాఖల అధికారులు తమ అభిప్రాయాలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. రైతులకు వివిధ పంటల సాగుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల కొనుగోలు, పంట కోతల వరకు అయ్యే ఖర్చుల వివరాలను తెలియజేశారు.దీనిపై కలెక్టర్ లక్ష్మీశ స్పందిస్తూ పైన పేర్కొన్న అంశాలను పరిగణనలోకి తీసుకొని జిల్లాస్థాయి సాంకేతిక కమిటీ ద్వారా 2026-27కు గాను రైతులకు వరి, ఎడిమిర్చి, పచ్చిమిర్చి, మామిడి, అయిల్పామ్, వేరుశనగ, పత్తి, వంటి పంటలతో పాటు పట్టు పురుగుల చేపలు రొయ్యలు పెంపకం దారులు మత్సకారులకు వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలకుగాను రుణపరిమితిని ప్రతిపాదించడం జరిగిందన్నారు. రైతుల ప్రయోజనాలను సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని గతేడాది కంటే రుణపరిమితిని పెంచడం జరిగిందన్నారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ (రుణ పరిమితి కి అదనంగా 30 శాతం వరకు బ్యాంకులు రుణాలు మంజూరు చేసే అవకాశముందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ, అనుబంధ రంగాల రైతుల సంక్షేమానికి అమలుచేస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాంకుల ద్వారా అందించే రుణాలపై రైతులలో అవగాహన కల్పించి సాధ్యమైనంత మేరకు రైతులు ఋణాలను పొందేలా కృషి చేయాలని ప్రగతిశీల రైతులకు జిల్లా కలక్టర్ డా. జి. లక్ష్మీశ సూచించారు.సమావేశంలో కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ సిఈఓ ఎ. శ్యామ్ మనోహర్, జిఎం ఎ. రంగబాబు, ఎల్డీఎం ఎం ప్రియాంక, జిల్లా వ్యవసాయ అధికారి డిఎంఎఫ్. విజయకుమారి, జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, మత్స్య శాఖ అధికారి డిడి చక్రాణి, జిల్లా పశువర్ధక శాఖ అదికారి ఎం హనుమంతరావు, ప్రగతిశీల రైతులు కె.నరసింహారావు, పి.నాగేశ్వరరావు, ఎ.అజయ్ కుమార్, తదితర బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 8న కృష్ణానదిలో 'కృష్ణాతీరం- కవితాహారం' కవి సమ్మేళనం

## నేటి సాహిత్యాన్ని ముందు తరాలకు భద్రపరచాల్సిన అవసరం వుంది

### ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ
తెలుగు సాహిత్యాన్ని మరింతగా ప్రోత్సహించేందుకు, ముఖ్యంగా సరికొత్తగా రూపాంతరం చెందిన, చెందుతున్న నేటి నైరూప్య కవిత్వాన్ని (యాబ్ స్ట్రాక్ పొయిట్రీని) భద్రపరిచి, ముందుతరాలకు అందించేందుకు రికార్డు చేయాల్సిన అవసరం వుందని, లేకుంటే అది కాలగర్భంలో కలిసే ప్రమాదముందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం సంయుక్తంగా ఫిబ్రవరి 8న ఆదివారం కృష్ణానదిలో బోధిసిరి పడవపై నిర్వహిస్తున్న 'కృష్ణాతీరం-కవితాహారం' కవి సమ్మేళనం వినూత్న కార్యక్రమ గోడపత్రికను బుధవారం కలెక్టర్ డా.జి.లక్ష్మీశ ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం డా. లక్ష్మీశ మాట్లాడుతూ - ప్రవహించే కృష్ణానదీ తరంగాలపై ఉరకలెత్తే కవితా ప్రవాహంగా, అమరావతి ఒడిలో ప్రవహించే కృష్ణమ్మకు ఈతరం కవులు సమర్పించే కవితాహారతిగా నిర్వాహకులు ఈ కవి సమ్మేళనాన్ని రూపొందిస్తున్నారని ఆయన అన్నారు. మల్లెతీగ సాహిత్యసేవాసంస్థ అధ్యక్షుడు కలిమిశ్రీ మాట్లాడుతూ- కవిత్వాన్ని శ్వాసగా పీలుస్తూ, సమాజం కోసం కవిత్వమై జీవిస్తున్న లబ్ద ప్రతిష్ఠులైన నాటితరం కవులతోపాటు నేటితరం కవుల నుండి ఎంపిక చేసుకున్న 50 మంది కవులతో ఈ వినూత్న కవి సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఇందులో కవులు చదివే కవిత్వాన్ని వీడియో డాక్యుమెంటేషన్ చేసి ముందుతరాలకు భద్రపరిచేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమం ఉదయం 10 గంటలకు మొదలై సాయంత్రం 4 గంటలకు ముగుస్తుందని కలిమిశ్రీ అన్నారు. కార్యక్రమంలో మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ గౌరవ సలహాదారులు యేమినేని వెంకటరమణ, సభ్యులు వై.డి. ఆనంద్, విద్యావేత్త డా. వి. శ్యామ్, టెన్నిస్ కోచ్ సింగంశెట్టి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చోళ సముద్రంలో పశు వైద్య శిబిరం

## 3140 గొర్రెలు మేకలకు నట్టల మందు పంపిణీ

### పశుసంవర్ధక శాఖ ఏడి మోహన్ రావు



ప్రజాభూమి, లేపాక్షి :
మండల పరిధిలోని చోళ సముద్రం గ్రామ పంచాయతీ కేంద్రంలో లేపాక్షి మండల పశు సంవర్ధక శాఖ ఏ డి ఏ మోహన్ రావు ఆధ్వర్యంలో పశు వైద్యులు జయశ్రీ పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పంచాయితీ పరిధిలోని పశువులకు, గొర్రెలు, మేకలకు నట్టల మందును సంబంధిత రైతులకు అందజేశారు. 14 ఆవులకు గర్భకోశ సమస్యల పరీక్షలను నిర్వహించారు. ఈ పశువైద్యశిబిరాన్ని రాష్ట్ర నోడల్ అధికారి భూపాల్ రెడ్డి, జిల్లా పశు సంవర్ధక అధికారి శుభదాస్, డివిజనల్ అధికారి పెంచలయ్యలు పశు వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా పశు ఆరోగ్య సిబిరాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా ప్రతి పంచాయతీ కేంద్రంలోనూ పశు వైద్య శిబిరాలు నిర్వహించి ప్రతి పసుపుకు వైద్య పరీక్షలు అందించాలన్నదే ముఖ్యమంత్రి ధ్యేయమన్నారు. పాడి రైతులు, గొర్రెల కాపరులు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# పెనుగంచిప్రోలు తిరుపతమ్మ అమ్మవారి దర్శనానికి భారీగా తరలివచ్చిన భక్త జన సందోహం

## కిటకిటలాడిన జగ్గయ్య పేట రహదారులు



జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి
పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మి తిరుపతమ్మ అమ్మవారు గోపయ్య సమేత సహదేవతలతో పెనుగంచిప్రోలుకు పైన మైన సందర్భంగా ఆమెను దర్శించుకుందేందుకు భక్తజనం వేలాదిగా తరలివచ్చారు. బుధవారం ఉదయం ప్రత్యేక పూజల అనంతరం పల్లకిలలో పెనుగంచిప్రోలు తరలి వెళుతున్న తిరుపతమ్మ అమ్మవారితో సహా సహదేవతలను దర్శించుకునేందుకు పట్టణవాసులు, జగ్గయ్యపేట పరిసర గ్రామాల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తజనంతో జగ్గయ్యపేట వీధులు భక్తజన సందోహంతో నిండిపోయాయి. మరలా రెండు సంవత్సరాల తర్వాత అమ్మవారు జగ్గయ్యపేటకు తరలివస్తారు.పల్లకీలలో తరలి వెళ్తున్న అమ్మవారిని సహదేవతలను దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకునేందుకు భక్తులు రోడ్డుకి ఇరువైపులా బారులు తిరిగారు. అమ్మవారి పల్లకీల ముందు మహిళలు నీరువారు పోసి, పసుపు కుంకుమలను సమర్పించి కొబ్బరికాయలను కొట్టి,జంతు బలులను సమర్పించారు. ఉదయం 6 గంటల ప్రాంతంలో రంగుల మండపం నుంచి బయలుదేరిన తిరుపతమ్మ







అమ్మవారు జగ్గయ్యపేట పట్టణ పరిసరాలను దాటి వెళ్లేందుకు బుధవారం సాయంత్రం వరకు సమయం పట్టింది. అమ్మవారి తరలివస్తున్న సందర్భంగా ఆమెను దర్శించేందుకు గంటలు తరబడి భక్తజనం అమ్మవారి కోసం రహదారుల వెంట వేచి ఉన్నారు. విజయవాడ రూరల్ డిసిపి లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో, నందిగామ ఏసిపి తిలక్ ఆధ్వర్యంలో, జగ్గయ్యపేట సర్కిల్ ఇనిస్పెక్టర్ పి వెంకటేశ్వర్లు, జగ్గయ్యపేట చిల్లకల్లు వత్సవాయి పెనుగంచిప్రోలు ఎస్సైలు వారి సిబ్బంది భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు.అమ్మవారి ఊరేగింపు సందర్భంగా వివిధ కళాకృతులతో అమ్మవారి వేషాలలో కళాకారులు, మహిళలు ప్రదర్శించిన ప్రదర్శనలు పట్టణవాసులను విశేషంగా ఆకర్షించాయి.

# స్పెషల్ డ్రైవ్

## పోలీస్ కమిషనర్ ఆదేశాలు మేరకు వన్ టౌన్ లో అక్రమంగా పార్క్ చేసిన వాహనాలపై స్పెషల్ డ్రైవ్





ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ
నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు ట్రాఫిక్ డి.సి.పి. షీరిన్ బేగం ఐ.పి.ఎస్. సూచనలతోవన్ ట్రాఫిక్ ఏ.సి.పి రామచంద్ర రావు ఆధ్వర్యంలోవన్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఏ. ఉమమహేశ్వర రావు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ గుణారామ్ వారి సిబ్బందితో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది కేఆర్ మార్కెట్ భావనారాయణ వీధి వరకు తనిఖీలను చేసి అక్రమంగా పార్క్ చేసిన వాహనాలను, రోడ్డు ఆక్రమించి ఉంచిన వస్తువుల తొలగింపురోడ్డును ఆక్రమించరాదని, ఇష్టానుసారం రోడ్డుపై వాహనాలు పార్కింగ్ చేయరాదని, రోడ్లపై ఎటువంటి వస్తువులను పెట్టరాధని, వాహనదారులను, ప్రజలను ఇబ్బందులకు గురి చేయకూడదని, ఈ విధంగా అంతరాయం కలిగిస్తూ ఉంటే మీపై ట్రాఫిక్ పరమైన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.







# ఘనంగా ముగిసిన బైబిల్ మిషన్ మహోత్సవాలు

ప్రజాభూమి ప్రతినిధి పెదకాకాని:
గుంటూరు జిల్లాలోని ఏఎన్నూ ఎదుట జరిగిన 88వ బైబిల్ మిషన్ మహోత్స వాలు మంగళవారంతో ముగిశాయి. చివరి రోజు మహోత్సవాల్లో బైబిల్ మిషన్ అధ్యక్షుడు, మహో త్సవాల కన్వీనర్ రెవరెండ్ జె. శామ్యేల్ కిరణ్ వాక్యోపదేశం చేస్తూ.. దేవుని సన్నిధి ద్వారా ప్రతి కుటుంబానికి ఆశీర్వాదం లభిస్తుందని, ఆ దీవెనలు వారి మహోత్సవాల రూపంలో ప్రతి ఇంటికి చేరాలని ఆకాం క్షించారు. దేవుని కృపతో గృహాలలో భద్రత, శాంతి చేకూరతాయన్నారు.





# తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన సామినేని ఉదయభాను




జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి
రంగుల మహోత్సవాన్ని పూర్తి చేసుకొని పెనుగంచిప్రోలు పైన మైన గోపయ్య సమేత శ్రీ లక్ష్మి తిరుపతమ్మ అమ్మవారు సహదేవతలను ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను దర్శించుకుని ప్రత్యేక పూజలను చేశారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అనంతరం అమ్మవారి పల్లకిని సామినేని ఉదయభాను కొద్దిసేపు భుజాలపై ఎత్తుకొని మోసాలు.అమ్మవారి ఊరేగింపు సందర్భంగా కళా ప్రదర్శనలు నిర్వహిస్తున్న కళాకారుల ప్రదర్శనలను తిలకించి వారిని అభినందించారు.



# అట్టహాసంగా పెనుగంచిప్రోలు కు తిరుగు పైనమైన గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారు

## కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

జగ్గయ్యపేట,ప్రజాభూమి ప్రతినిధి
శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మి తిరుపతమ్మ అమ్మవారు, జగ్గయ్యపేట పట్టణంలోని రంగుల మండపం వద్ద 25 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా నిర్వహించిన రంగుల మహోత్సవాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని, బుధవారం ఉదయం పెనుగంచిప్రోలు గ్రామానికి తిరుగు పయన మైనసందర్భంగా గోపయ్య సమేత శ్రీ లక్ష్మి తిరుపతమ్మ అమ్మవారు సహా దేవతామూర్తుల విగ్రహాలకు జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ,యువ నాయకులు శ్రీరాం చిన్నబాబు కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవాన్ని లాంచనంగా ప్రారంభించారు. అనంతరం అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, సమృద్ధిగా ఉండాలని ఎమ్మెల్యే రాజగోపాల్ ప్రార్థించారు.వేకువ జామున ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలను, నిర్వహించవలసిన కృతువులను నిర్వహించారు . ఎమ్మెల్యే రాజగోపాల్ ప్రత్యేక పూజల అనంతరం అమ్మవారి సహదేవతల విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలలోకి తరలించారు. భక్తుల అమ్మవారి నామస్మరణల మధ్య అమ్మ వారి పల్లకీలు పెనుగంచిప్రోలుకు తిరుగు పైన మయ్యాయి. డిసిపి లక్ష్మీనారాయణ, నందిగామ ఏసిపి తిలక్, జగ్గయ్య పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వర్లు, పర్యవేక్షణలోజగ్గయ్యపేట ఎస్సైలు జి రాజు, శంకర్, చిలకల్లు ఎస్ఐ సూర్య శ్రీనివాస్ , సర్కిల్లోని ఎస్సైలు సిబ్బంది ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లను చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా, తెలుగు నాడు, అంగన్వాడి డ్వాక్రా సాధికార సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత, ఉత్సవ కమిటీ చైర్మన్ చుంచు రమే ష్, తుమ్మెపల్లి చిన్న, ఆచంట సతీష్, కాకుల పాటి కృష్ణమో హన్ మరియు ఉత్సవ కమిటీ మెంబర్స్ తదిత రులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి



గురువారం 29, జనవరి 2026

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం అమలుచేయని

# ఆసుపత్రులు, స్కానింగ్ కేంద్రాలపై కేసులు నమోదు

- స్కానింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా పెట్టాలి
- ఫిర్యాదులను 18004256131 ఫోన్ చేయాలి
- పిసి అండ్ పి.ఎన్.డి.టి. యాక్ట్ అమలుపై అంతరాష్ట్ర సరిహద్దు జిల్లాల సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి






ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

గర్భస్థ పిండ లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ కేంద్రాలపై చట్టపరమైన కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని గౌతమీ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన పిసి అండ్ పి.ఎన్.డి.టి. యాక్ట్ అమలుపై అంతరాష్ట్ర సరిహద్దు జిల్లాల సమన్వయ కమిటీ సమావేశంలో అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని, వాటిని నిరోధించేందుకు మరింత నిఘా పెంచడంతో పాటు, పెద్ద ఎత్తున డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నిర్వహించే తనిఖీలు అర్థవంతంగా ఉండాలన్నారు. తప్పు చేసిన వారికి శిక్ష పడేలా ఉండాలన్నారు. దీనితోపాటు ఇందుకు సంబంధించిన చట్టంపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. మహిళ శిశు సంక్షేమ శాఖ నుంచి మదర్ అండ్ చైల్డ్ ట్రాకింగ్ వివరాలను కూడా పొందాలన్నారు. తల్లి, బిడ్డల ఆరోగ్య పరిరక్షణపై ఐసి డిఎస్ అధికారులతో సమన్వయం చేసుకొని వైద్య ఆరోగ్య విద్య బోధకులతో అంగన్వాడీ కేంద్రాల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు గర్భిణీ మొదటి నుండి ఆరోగ్యం వివరాలతో రక్తహీనత, పౌష్టికాహార లోపం వంటివి కలగకుండా ఐసిడిఎస్, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఆసుపత్రులు స్కానింగ్ కేంద్రాల్లో స్కానింగ్ చేయించుకున్న వారి వివరాలను రిజిస్టర్ చేస్తున్నదీ లేనిదీ పరిశీలించడంతో పాటు ఆయా దశల్లో వారు తిరిగి పరీక్షలకు హాజరు అవుతున్నది లేనిది గమనించాలన్నారు. ఈ విషయంలో ఏఎన్ ఎం లు వెళ్లి వాకబు చేయవలసి ఉంటుందన్నారు. అంతరాష్ట్ర సరిహద్దు మండలాల అధికారులతో సబ్ కమిటీ ఏర్పాటుచేసి, ఏ ప్రాంతం నుండి అబార్షన్‌కు సంబంధించి కేసులు నమోదవుతున్నాయో పరిశీలించి ఆయా స్కానింగ్ కేంద్రం వారి వివరాలు సేకరించాలని అన్నారు .ఎక్కడైనా ఆయా కేసుల పై అనుమానం వ్యక్తమైతే అందుకు సంబంధించిన సమాచారం రికార్డు చేసుకోవాలని, 18004256131 టోల్ ఫ్రీ ఫోన్ చేసి ప్రజలు ఫిర్యాదు చేసేలా ప్రజలలో అవగాహన కలిగించాలన్నారు.డెకాయ్ ఆపరేషన్స్ నిర్వహించి ఎవరైనా లింగనిర్ధారణ పరీక్షలకు పాల్పడినట్లు గుర్తించినట్లయితే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు .తనిఖీలు నిర్వహించే బృందానికి తమ పూర్తి సహకారం ఉంటుందన్నారు. వాటిల్లో నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు రుజువైతే వెంటనే సదరు స్కానింగ్ కేంద్రాల నిర్వహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, డాక్టర్ల లైసెన్స్ రద్దుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇద్దరు ఆడపిల్లలను కలిగి ఇంకా మూడవ కాన్పు కోసం ఎదురు చూసే వారి పై దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పి . జె. అమృతం, డెమో శ్రీనివాసరావు, ఐసిడిఎస్ పీడీ శారద, భద్రాచలం ఐటిడిపి ప్రాజెక్ట్ అధికారి చైతన్య, అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతాల ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యాధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో

## అర్జీలు స్వీకరించిన శాసనసభ్యులు బాలరాజు



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం, మంగళగిరిలో బుధవారం నిర్వహించిన జనవాణి కార్యక్రమం రెండవ రోజు సందర్భంగా పలువురు ప్రజలు తమ సమస్యలను నేరుగా తెలియజేశారు. ఈ సందర్భంగా పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే జనసేన పార్టీ లక్ష్యమని, ప్రజలకు అండగా నిలబడే పాలన అందించడంలో జనవాణి కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి అర్జీని సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బోడపాటి శివదత్, తిరుపతి అనూష, జనసేన పార్టీ లీగల్ సెల్ ప్రతినిధి శ్రీ కొప్పెర నాగేంద్ర పాల్గొన్నారు.

## నియోజవర్గ అభివృద్ధికి సహకరించండి

-ఎమ్మెల్యే రోషన్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట





చింతలపూడి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని మ్మెల్యే రోషన్ కుమార్ జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ను కోరారు.బుధవారం ఉదయం ఏలూరులో కలెక్టర్ తో సమావేశమైన శాసన సభ్యులు రోషన్ కుమార్ చింతలపూడి పట్టణాన్ని సుందరీకరించడానికి మౌలిక సదుపాయాల కల్పనకు సహకరించాలని కోరారు. పట్టాయిగూడెంలోని ఎం ఎస్ ఎం ఈ పార్క్ లో త్వరితగతిన మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో దళిత వెనుకబడిన తరగతుల వారికి స్మశాన వాటికలో అభివృద్ధికి తగిన నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ ను కోరారు.చింతలపూడి ప్రాంతం లో పారిశ్రామిక అభివృద్ధికి, ఉపాధి కల్పనకు చేస్తున్న కృషిని కలెక్టర్కు వివరిస్తూ అందుకు సహకరించాలని రోషన్ కుమార్ కోరారు.

## శాకంబరిగా అచ్చమ్మ పేరంటాలు తల్లి దర్శనం

ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు



దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామంలో శ్రీ అచ్చమ్మ పేరంటాలు తల్లి మంగళవారం శాకంబరి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అచ్చమ్మ పేరంటాలు తల్లి 69వ వార్షిక మహోత్సవం సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా శాకంబరిగా అలంకరించారు.ఈ అలంకరణ కార్యక్రమాన్ని గ్రామానికి చెందిన పెద్దిశెట్టి బసవయ్య కుటుంబ సభ్యుల సహకారంతో ఘనంగా నిర్వహించారు. పుష్పాలు, కూరగాయలతో ఆకర్షణీయంగా రూపొందించిన శాకంబరి అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.అమ్మవారి దర్శనార్థం పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల నినాదాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.

# ఐక్యతతోనే జర్నలిస్టుల అభివృద్ధి సాధ్యం

ఏపీయూడబ్ల్యూజేఎఫ్ జీలుగుమిల్లి

ప్రజాభూమి ప్రతినిధి-జీలుగుమిల్లి



జీలుగుమిల్లి మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీయూడబ్ల్యూజేఎఫ్) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జర్నలిస్టులంతా ఐక్యంగా ముందుకు సాగాలని, వృత్తిలో ఎదుర్కొంటున్న సమస్యలపై పరస్పరం అండగా నిలవాలని పిలుపునిచ్చారు.ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టులు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారని, వాటిని సమిష్టిగా ఎదుర్కొనడమే ఏకైక మార్గమని నాయకులు పేర్కొన్నారు. వచ్చే నెలలో నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించనున్న ఏపీయూడబ్ల్యూజేఎఫ్ సమావేశాన్ని జయప్రదం చేసే దిశగా అందరూ సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా నిర్ణయం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టులు నెలటూరి అప్పారావు, కొప్పుల సాయి, నక్కా శ్రీనివాస్, చాపల లక్ష్మణ్, మర్రి జాన్ మోసెస్, ఓబిలిశెట్టి రవి, కూరాకుల సత్యనారాయణ, మేకల మంగరాజు, కడిమి సాయి, జాలా వంశీ, మారుముడి జయంత్, బట్టు సందీప్, కూరాకుల రామాంజనేయులు, వారిగేటి బెంజ్, బల్లె రవికుమార్, మరీదు మంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామికి 85 రోజులకు రూ.12,44,579/- ఆదాయం.



ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు

ఏలూరు జిల్లా పెదపాడు మండలం అప్పనవీడు గ్రామంలో వేంచేసి యున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో బుధవారం హుండీలు లెక్కించగా రూ ,12, 44,579/-లు ఆదాయం లభించింది. వచ్చిన ఆదాయం 85 రోజులదని దేవస్థానం పాలకమండలి చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏలూరు తనిఖీదారు వి.సురేష్ పర్యావేక్షణలో దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు మూల్పూరి గోపీచంద్, పాబోలు లక్ష్మీ ప్రియ, అక్కప్రోలు సునీత, కొక్కిరపాటి రామచంద్రయ్య, అర్చకులు సిబ్బంది సేవకులు పాల్గొన్నారు.

# చింతలపూడిలో జరిగిన దొంగతనం కేసు ఛేదించిన పోలీసులు

## 4:300 కిలోల బంగారం ఆభరణాలు స్వాధీనం



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

ఏలూరు జిల్లా చింతలపూడిలో గోల్డ్ ఫైనాన్స్ షాపుల్లో తనిఖీలు నిర్వహిస్తున్న నెపంతో అక్కడ ఉన్న బంగారంతో తనిఖీలు నిర్వహిస్తున్న వ్యక్తి వడయించడంతో అప్పట్లో రాష్ట్రంలో ఈ కేసు తీవ్ర సంచలనమైంది. కేసు నమోదు చేసిన పోలీసులు కేసును చేయించడంలో తీవ్రంగా శ్రమించి దొంగను పట్టుకుని భారీ స్థాయిలో బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. అతనిపై చేశారు. వివరాలు ప్రకారం ఏలూరు జిల్లా పోలీసులు భారీ బంగారం రికవరీకి చేశారు.నాలుగున్నర కేజీల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. చింతలపూడి పట్టణంలో కనకదుర్గ ఫైనాన్స్ క్రాంతి అన్న కనకదుర్గ ఫైనాన్స్ లిమిటెడ్ కంపెనీలో సెప్టెంబర్ 9 2025 సం" భారీ దొంగతనం జరిగింది. అప్పటిలో దీనిపై చింతలపూడి పోలీసులు కేసు నమోదు చేశారు.అయితే నిందితుడు అదే ఫైనాన్స్ కంపెనీలో ఆడిటర్ గా పనిచేస్తున్న వడ్లమూడి ఉమా మహేష్ ను అరెస్ట్ చేశారు. అతని వద్ద నుండి నాలుగున్నర కేజీల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశాలు ఆయన మాట్లాడుతూ నిందితుడు ఉమా మహేష్ ఫైనాన్స్ కంపెనీ యజమాని పై ఉన్న విభేదాలు వల్లే ఈ దొంగతనానికి పాల్పడ్డాడని విచారణలో తేలిందని తెలిపారు. అతను సెల్ఫోన్ ముందుగానే విసిరేసి వెళ్లిపోవడంతో అతని ట్రాక్ చేయడం కొంత ఆలస్యమైందని తెలిపారు. సోషల్ మీడియా అకౌంట్లు క్రిప్టో కరెన్సీ ఎకౌంట్లను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ చివరిగా అతను ఉన్న ప్రదేశాన్ని కనుక్కున్నామని తెలిపారు.పోయిన నాలుగున్నర కిలోల బంగారం 6 గ్రాములు తక్కువగా మొత్తం రికవరీ చేశామని తెలిపారు.ఈ కేసులో అత్యంత ప్రతిభ కనబరిచిన జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్ పోలీసులను అభినందించారు. వారికి ప్రశంస పత్రాలను అందించారు.

## జనవరి 31వ తేదీన ఆడమిల్లి డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

చింతలపూడి శాసనసభ్యులు రోషన్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ ఆధ్వర్యంలో మోడల్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, అడమిల్లి, కామవరపుకోట మండలం నందు జనవరి 31న జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు మండల టీడీపీ నాయకులు తెలియజేశారు.ఈ జాబ్ ఫెయిర్ నందు 17 కి పైగా కంపెనీ ల ప్రతినిధులు పాల్గొంటరని అలాగే సుమారు 1125 లకు పైగా మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశలు కల్పించడం జరుగుతుందని. ఈ జాబ్ మేళా కు పదవ తరగతి, ఇంటర్, ఐ.టి.ఐ, డిగ్రీ, పి.జి వంటి విద్యార్హతలు ఉండి 18-35 సం. వయసు గల వారు అర్హులని తెలియజేశారు. ఈ జాబ్ మేళాకు హాజరు అయ్యే అభ్యర్థులు తమ బయడేటా మరియు సర్టిఫికెట్స్ జీరాక్స్‌లతో హాజరు కావాలని తెలియజేసారు.

# ఆక్స్‌ఫర్డ్ స్కూల్లో సైన్స్ అండ్ టెక్నాలజీ ఎక్స్‌పో 2025-26 కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు



జ్ఞానసముపార్జనే లక్ష్యంగా విద్యార్థులు పఠనా సక్తిని మరింత పెంపొందించుకోవాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి సూచించారు. అప్పుడే తాము నిర్దేశించుకున్న ఉన్నతలక్ష్యాలను సునాయాసంగా చేరుకునేందుకు మార్గం సుగమమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఏలూరు శాంతినగర్ 7వ రోడ్డులోని ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో బుధవారం సైన్స్ అండ్ టెక్నాలజీ ఎక్స్ పో 2025-26 పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని స్ఫూర్తివంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టిడిపి జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటికి తొలుత ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన, విద్యార్థులు రూపొందించీ, అక్కడ ఏర్పాటు చేసిన వివిధ సైన్స్ నమూనాలను పరిశీలించి, వాటి వివరాలను విద్యార్థులనడిగి తెలుసుకున్నారు.అలాగే విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ విద్యార్థులను సాంకేతిక మార్గంవైపు ప్రోత్సహించేందుకు ఆక్స్‌ఫర్డ్ స్కూల్ యాజమాన్యం చేస్తోన్న ప్రయత్నాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఇదేసమయంలో విద్యార్థులకు కూడా ఆయన పలు సూచనలు చేశారు. జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని ఛేదించాలంటే ప్రతి విద్యార్థీ నిత్యమూ ఏదొక కొత్త విషయాన్ని నేర్చుకోవాలన్నారు.

అప్పుడే విద్యార్థులు ఎంచుకున్న రంగాలను సునాయాసంగా చేరుకోగలుగుతారని సూచించారు. దాంతోపాటూ సాంకేతిక పరమైన అంశాలపై కూడా పూర్తిస్థాయిలో పట్టుసాధించాల్సిన అవసరం ప్రస్తుత తరుణంలో ఖచ్చితంగా ఉందని అభిప్రాయపడ్డారు.ఆ దిశగా మరింత పరిశ్రమించాలని విద్యార్థులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్,కార్పొరేటర్లు కలవకొల్లు సాంబ, అన్నపనేని రవికుమార్, డివిజన్ ఇంచార్జ్ రెడ్డి రామకృష్ణ,స్కూల్ ప్రిన్సిపల్స్ ఐవి సుధాకర్, ఎమ్. శారద తదితరులు పాల్గొన్నా రు. కాగా, ఈ ప్రదర్శనలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఏలూరు గంగానమ్మ జాతర మేడల నమూనా విశేషంగా ఆకట్టుకుంది. మేడల వద్ద అమ్మవార్లతో పాటూ పోతురాజు బాబుల వేషధారణలతో విద్యార్థులు ఆశీనులు కాగా,మేడల నమూనాను తిలకించిన ఎమ్మెల్యే చంటి, ప్రత్యేక పూజలు నిర్వహించి, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## వీధి కుక్కలపై అవగాహన కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు




పాలకొల్లు పట్టణ పరిధిలో గల జీవీఎస్వీఆర్ మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ నందు వార్డు శానిటేషన్ మరియు పర్యావరణ కార్యదర్శి దొరబాబు. చిరంజీవి . విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాలల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు గతంలో మాదిరిగా ఒకసారి మాత్ర మే పరిమితం కాకుండా నిర్ణీత వ్యవధిలో నిర్వహించాలని అధికారులు తెలిపియున్నారు. బడి బయట పిల్లలతో వ్యవహరించే పద్ధతులు . తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలలో విస్తృతంగా అవగాహన కల్పించాలని. ముఖ్యంగా కార్మిక ప్రాంతాలను సించే పిల్లలు . ప్రజలకు తీసుకో వలసిన జాగ్రత్తలు గురించి చెప్పినారు. కుక్కల విషయంలో చేయవలసినవి. చేయకూడనివి విద్యార్థులు వివరించారు. అవసరమైతే ఇందుకోసం ప్రజల సహకారం తీసుకుంటామని చెప్పా రు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవానీ ప్రసాద్. సామాజిక వేత్త చిలుకూరి భీమన్న . విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పరివర్తన్ బధిరుల విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు



ఏలూరు నగరం పవర్ పేటలోని శ్రీ మద్దుల వారి సత్రం, దేవదాయ ధర్మదాయ శాఖ సేవా కార్యక్రమంలో బాగంగా బుదవారం ఇ.ఓ ఎస్.నెహ్రూ , మద్దుల వెంకట సుబ్బారావు చైర్మాన్, మద్దుల రవీంద్ర , మద్దుల కేశవ, మద్దుల ప్రసాద్ మరియు పూళ్ళ గ్రూప్ ఇ.ఓ కే.సోమశేఖర్ ఆధ్వర్యంలో పరివర్తన్ బధిరుల విద్యార్థుల కోసం ప్రత్యేక సేవా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల కు అవసరమైన బెడ్ షీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సత్రం చైర్మన్ మద్దుల వెంకట సుబ్బారావు మాట్లాడుతూ, సమాజంలో వెనుక బడిన, ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థు లకు అండగా నిలవడం తమ బాధ్యతని పేర్కొన్నారు. దేవదాయ శాఖ మరియు మద్దుల వారి కుటుంబం సంయుక్తంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బధిర విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి సాయం అందించడం అభినందనీయమన్నారు. శ్రీ మద్దుల వారి సత్రం, దేవదాయ శాఖ చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు.ఈ సందర్భంగా విద్యార్థులకు బెడ్ షీట్లు అందజేయగా, పాఠశాల నిర్వాహకులు, విద్యార్థులు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమశీలో పూళ్ళ గ్రూప్ స్టాఫ్, పరివర్తన్ స్టాఫ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ దుగ్గిరాల బాల రావమ్మ అమ్మవారి మాఘ పౌర్ణమి తిరునాళ్లు ప్రారంభం



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ దుగ్గిరాల బాల రావమ్మ అమ్మవారి మాఘ పౌర్ణమి తిరునాళ్ల మహోత్సవాలు బుధవారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముందుగా స్టేట్ బ్యాంకు సమీపంలో ఉన్న మహాలక్ష్మమ్మ మ్రాను లకు (వేప-మర్రి) పసుపు, కుంకుమ, నిమ్మకాయలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం పోతురాజు మరియు గంగానమ్మ తల్లికి పూజా కార్యక్రమాలు చేపట్టారు. తదుపరి బాల రావమ్మ ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కలిసి చీర సారెలతో మేళతాళాల నడుమ అంగరంగ వైభవంగా ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకొని అమ్మవారికి సారీ సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి తిరునాళ్లను ప్రారంభించారు. ఈ తిరునాళ్లు బుధవారం నుండి ఫిబ్రవరి 1వ తేదీ వరకు కొనసాగనున్నట్లు తెలిపారు. బుధవారం శోభనాపురం, గురువారం వడ్లమాను మరియు చొప్పరి మెట్ల తాడేపల్లి, శుక్రవారం సింగన్నగూడెం మరియు నూగొండపల్లి, శనివారం ఆగిరిపల్లి గ్రామాల్లో అమ్మవారు గ్రామోత్సవం నిర్వహించనున్నారు. శని, ఆదివారాల్లో అమ్మవారి సన్నిధికి వివిధ గ్రామాల నుంచి కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి పాలు, పొంగళ్ళ సమర్పించి మొక్కులు తీర్చుకొని, ఆదివారం నిర్వహించే అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని తమ గ్రామాలకు తిరిగి వెళ్తారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అదేవిధంగా మండల పరిధిలోని కనసానపల్లి గ్రామంలో వెంచేసిన దుగ్గిరాల బాలరావమ్మ అమ్మవారి తిరునాళ్లు కూడా శుక్రవారం నుండి ఆదివారం వరకు జరుగును ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# రామచంద్రపురం నియోజవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

## కోటి 78 లక్షలతో పలు రహదారి అభివృద్ధి పనులకు శ్రీకారం.





**ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం**

రామచంద్రపురం నియోజవర్గంలో పలు అభివృద్ధి పనులకు కూటమి నాయకులు, మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం , అధికారులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. కాజులూరు మండలంలో కోటి 32 లక్షల రూపాయలతో 9 అభివృద్ధి పనులు, అదేవిధంగా రామచంద్రపురం మండలం భీమక్రోసు పాలెం, నెలపర్తి పాడు గ్రామాల్లో 46 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. కాజులూరు మండలంలోని శలపాకలో విలేజ్ హెల్త్ క్లినిక్ నిమిత్తం 36 లక్షలు, తర్లంపూడి గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం కోసం 24 లక్షలు, టి. మామిడాడ గ్రామంలో రోడ్డు 4 లక్షలు, చేదువాడ గ్రామంలో రెండు సిసి రోడ్లు 21 లక్షలు, శీల గ్రామంలో సిమెంట్ రోడ్డుకు 35.50 లక్షలు, ఒంటితాడిలో సీసీ రోడ్డుకు 11.50 లక్షలు, అలాగే రామచంద్రపురం మండలంలో భీమక్రోసుపాలెం రోడ్లకు 30 లక్షలు, నేలపర్తిపాడు రోడ్లకు 16 లక్షలు మంజూరు చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. మౌలిక సదుపాయాల కల్పన, రోడ్లు, ప్రజలకు అవసరమైన సౌకర్యాల విషయంలో ఎలాంటి రాజీ లేకుండా పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి పనులు అమలు చేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో కూడా నియోజవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు మంత్రి సుభాష్, కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో కాజులూరు ఎంపీడీవో జె .రాంబాబు, ఏఈ భవాని శంకర్, టిడిపి సీనియర్ నేత చంద్రు వీర్రాజు చౌదరి,చవ్వాకుల నారాయణమూర్తి,కొత్తపల్లి శ్రీనుబాబు, టేకుమూడి సత్యనారాయణ, వల్లూరి వీర వెంకట సూర్యనారాయణ చౌదరి, చిట్టూరి జానకిరామయ్య కృష్ణ, మంగయ్య చౌదరి, రాయుడు వీర్రాజు, తాతపూడి కుమార్ బాబు, పలువురు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

### ముసలి దుర్గారావు కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎంపీ చింతా అనురాధ



**ప్రజాభూమి ప్రతినిధి–ఉప్పలగుప్తం**

ఉప్పలగుప్తం మండలం సన్నవిల్లి గ్రామానికి చెందిన మొసలి దుర్గారావు తల్లి మీరమ్మ ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ అనురాధ వెంట అంబికా శ్రీను మల్లాడి ధర్మారాజు, నక్కా చిన్న, దోనిపాటి లోవరాజు ఎనుముల అక్క బాబు , మొసలి గంగాధర్, పోతుల నాని, మొసలి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

### అన్నదేవరపేట హైస్కూల్ కు 40 డస్కులు పంపిణీ



**ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి**

మండలంలోని అన్నదేవరపేట జిల్లా పరిషత్ హైస్కూల్‌కు విద్యార్థులు కూర్చునేందుకు అనువైన 40 డస్కులు ప్రభుత్వం ఏర్పాటు చేసింది. హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు చేసిన విన్నపం మేరకు గ్రామ ప్రముఖులైన పైడిమెట్ట ఎత్తిపోతల పథకం అధ్యక్షులు ముళ్ళపూడి శ్రీరామచంద్రమూర్తి, టిడిపి యువ నాయకులు కూచిపూడి గణపతి కృష్ణ ఇటీవల ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, కలెక్టర్ కీర్తి చేకూరి దృష్టికి తీసుకువెళ్లారు. కలెక్టర్ డిప్యూటీ డిఇఓకి ఆదేశాలు ఇవ్వడంతో స్కూల్ కి డ్రస్కులు పంపిణీ చేసినట్లు రామచంద్రమూర్తి తెలిపారు.

## కిమ్స్ ఆసుపత్రి ఎదురుగా వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకోవాలి



**ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం**

అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కిమ్స్ హాస్పిటల్ ఎదురుగా వాహనాలు నిలపడంతో తరచు ప్రమాదాలు జరుగుతు రాకపోకలకు అంతరాయం కలుగుతు గంటల కొలది ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుందని ప్రయాణీకులు వాపోతున్నారు. ఆసుపత్రికి వచ్చే పేషెంట్లు రోడ్ దాటేందుకు ఇబ్బందికి గురవుతున్నారని మడుపు లో వాహానాలు నిలిపి వేయడం వల్ల రద్దీ పెరిగి రాకపోకలకు అంతరాయం ఏర్పడుతున్నా ట్రాఫిక్ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ప్రయాణీకులు ఆరోపిస్తున్నారు. అమలాపురం నుండి కాకినాడ విశాఖపట్నం వెళ్లే ఆర్ టిసి బస్సులు ఇదేమార్గం గుండా వెళుతున్నందున సింగిల్ రోడ్ కావడంతో పాటు ఇక్కడే పెద్ద మడుపు వున్నందున ట్రాఫిక్‌కి అంతరాయం లేకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని వాహనాలు మడుపులో నిలపకుండా చర్యలుతీసుకోవాలని ఆసుపత్రికి వచ్చే ప్రయాణీకులు కోరుతున్నారు.

## గొల్లగూడెం దివ్యంగుల పిల్లల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.

### టీడీపీ మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్



**ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం**

రేఖపల్లి పంచాయతీ పరిధిలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన దివ్యాంగుల పిల్లల సమస్యలను తెలుసున్నానని, వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని బుధవారం ఒక ప్రకటనలో టీడీపీ మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్ అన్నారు. దివ్యంగుల పిల్లల సమస్యలపై రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొర్రా నరేష్, మండల నాయకులతో కలిసి దివ్యాంగులైన మోడెం మహేష్ పిల్లలు స్పందన, మోడెం సంతోష్‌లను వారి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా బొర్రా నరేష్ మాట్లాడుతూ, దివ్యాంగుల సమస్యలను తక్షణమే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తామని, ఇది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని అన్నారు. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి ప్రతి కుటుంబానికి న్యాయం చేయడమే లక్ష్యంగా ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు ముత్యాల రామారావు, మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి పాయం రామారావు, నాయకులు మామిడి రాజు, బింగి విష్ణు, వీర్ల శ్రీను, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోలి సత్తిబాబు, అప్పన్న బాబు, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమావేశంలో మాజీ ఎంపీ చింతా అనురాధ



**ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం**

తాడేపల్లిగూడెంలో నియోజకవర్గ సమన్వయ కర్త వడ్డే రఘురాం ఆధ్వర్యంలో నిర్వహించిన తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో పాల్గొని, సభను ఉద్దేశించి మాట్లాడిన అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు, వైయస్ఆర్సీపీ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చింతా అనురాధ.

ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, తానేటి వనిత, రంగనాథరాజు ఎమ్మెల్సీ వంక రవీందర్ , రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు జున్నూరి బాబీ మాజీ ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, వైయస్ ఆర్సీపీ నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు,

## శంకుస్థాపన చేసిన శృంగరాయునిపాలెం కృష్ణవరం బ్రిడ్జి ప్రారంభమెప్పుడు?

### ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి పాటంశెట్టి సూర్యచంద్ర



**ప్రజా భూమి ప్రతినిధి–కిర్లంపూడి**

గెలుపే లక్ష్యంగా ఓట్ల కోసం ఎన్నికల ముందు హామీల మీద హామీలిస్తాం శంకుస్థాపనలు చేసేస్తాం గెలిచి గద్దెనెక్కాక హామీలు గాల్లో కలిపేస్తామంటి చూస్తూ ఊరుకోమని మాటిచ్చి మరిచిన హామీలన్నీ నెరవేర్చేదాక ప్రజల పక్షాన ప్రజా గళం వినిపిస్తూనే ఉంటామని ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి పాటంశెట్టి సూర్యచంద్ర స్పష్టం చేశారు. కిర్లంపూడి మండలం శృంగరాయునిపాలెం కృష్ణవరం బ్రిడ్జి నిర్మించి ఎస్ తిమ్మాపురం, శృంగరాయునిపాలెం, భూపాలపట్నం గ్రామాల ప్రజల చిరకాల కోరిక తీరుస్తానని 2014 ఎన్నికల ముందు ప్రజలని నమ్మించి గెలిచిన తర్వాత ఐదు సంవత్సరాల కాలయాపన అనంతరం మళ్లీ ఓట్లు కోసం 2019 జనవరి 26వ తేదీన బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం మరల 2024 ఎన్నికల ముందు గెలిచిన వెంటనే బ్రిడ్జి నిర్మిస్తానని ప్రజలకు వాగ్దానం చేయడం ద్వారా జ్యోతుల నెహ్రూ గారు గెలిచి గద్దెనెక్కి రెండు సంవత్సరాలు అయినా నేటికీ కూడా బ్రిడ్జి నిర్మాణం ప్రక్రియ మొదలుపెట్టి నిధులు మంజూరుకి కృషి చేయకపోవడం చాలా బాధాకరమని బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి వెంటనే పనులు మొదలుపెట్టి ఎన్నికల హామీని నెరవేర్చి ప్రజలకు శాశ్వత రవాణా సదుపాయం కల్పించాలని పాటంశెట్టి సూర్యచంద్ర డిమాండ్ చేశారు. ఈ మూడు గ్రామాల ప్రజలు ఉపాధి లేకపోవడం వల్ల ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని బ్రిడ్జి నిర్మాణం వల్ల శృంగరాయునిపాలెం, ఎస్ తిమ్మాపురం, భూపాలపట్నం గ్రామాలతో పాటు మండల కేంద్రానికి శివారు గ్రామాలైన బూరుగుపూడి,కృష్ణవరం, సోమవరం గ్రామాల ప్రజలకు రవాణా సదుపాయం ఏర్పడటం వల్ల చాలా మేలు జరుగుతుందని ఎన్నికల హామీని నెరవేర్చాలని పాటంశెట్టి సూర్యచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## డిప్యుటేషన్‌పై ఏపీ టూరిజం రీజినల్ డైరెక్టర్ ఏపీటీడీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పోస్టులకు ఎన్.వి.వి.ఎస్. మూర్తి నియామకం



**ప్రజాభూమి ప్రతినిధి–రాజమహేంద్రవరం**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యువజనాభివృద్ధి, పర్యాటక మరియు సంస్కృతి (పర్యాటక) శాఖ జారీ చేసిన ప్రస్తుతం తూర్పు గోదావరి జిల్లా డి ఆర్ డి ఏ , సెర్ప్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎన్.వి.వి.ఎస్. మూర్తిని, అన్య శాఖల (ఫోరీగానే సర్వీసెస్) నిబంధనలు మరియు షరతుల ప్రకారం ఒక సంవత్సరం పాటు డిప్యుటేషన్ ప్రాతిపదికన, రీజినల్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ టూరిజం శాఖ, రాజమహేంద్రవరం రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీటీడీసీ) రాజమహేంద్రవరంగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నేపథ్యంలో ఎన్.వి.వి.ఎస్. మూర్తిని డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ పోస్టు నుండి రిలీవ్ చేస్తూ, ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై. మేఘా స్వరూప్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఎన్.వి.వి.ఎస్.మూర్తి, రాజమహేంద్రవరం కేంద్రంగా ఏపీ టూరిజం శాఖ రీజినల్ డైరెక్టర్‌గా మరియు ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా రెండు పోస్టుల బాధ్యతలను త్వరలో చేపట్టనున్నట్లు తెలిపారు.

### సీఐఎస్ఎఫ్‌లో కానిస్టేబుల్‌గా ఎంపికైన విద్యార్థి



**ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం**

రామచంద్రపురంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గణితం, భౌతిక శాస్త్రం, కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన 2020–2023 బ్యాచ్ విద్యార్థి ఐ. కిరణ్, కేంద్ర ప్రభుత్వ హోంశాఖ ఆధ్వర్యంలో కేంద్ర పారిశ్రామిక భద్రతా దళంలో కానిస్టేబుల్(జీడి)గా ఎస్ ఎస్ సి కానిస్టేబుల్ రిక్రూట్మెంట్ – 2025 ద్వారా ఎంపికై, కళాశాలకు గర్వకారణంగా నిలిచారు.ఈ విజయం ఆయన కృషి, క్రమశిక్షణ, శారీరక సామర్థ్యం , దేశ సేవ పట్ల ఉన్న అంకితభావానికి ప్రతీకగా నిలుస్తోందని పలువురు పేర్కొంన్నారు.ఇది గణిత విభాగం, జేకే అండ్ బి ప్లేస్‌మెంట్ సెల్ ,కళాశాల మొత్తానికి గౌరవాన్ని తీసుకొచ్చిందని పేర్కొన్నారు.ఈమేరకు బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ చాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. సిహెచ్. రామకృష్ణ , విద్యార్థిని సత్కరించి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. గణిత విభాగాధిపతి వై. పద్మజ, ఉపన్యాసకులు టి. శ్రీనివాస రెడ్డి ,విద్యార్థి విజయాన్ని ప్రశంసించి, ఇతర విద్యార్థులు కూడా ఇలాంటి విజయాలు సాధించాలని ప్రోత్సహించారు.దేశ సేవలో అంకితభావంతో, నిబద్ధతతో ముందుకు సాగుతూ సీఐఎస్ఎఫ్‌లో ఐ. కిరణ్ ఉత్తమమైన, గౌరవప్రదమైన సేవా జీవితాన్ని గడపాలని కళాశాల అధ్యాపకులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

### శ్రీ భీమేశ్వర స్వామి నిత్య అన్నదాన ట్రస్ట్‌కు వీలునామా

**ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం**



ఏలూరు జిల్లా నూజివీడు మండలం నూజివీడు పట్టణ నివాసి సారధి భార్య వైజయంతి నూజివీడు పట్టణంలో 104 చదరపు గజాల విస్తీర్ణంలో గల పెంకుటిల్లు తదనంతరం ద్రాక్షా రామం శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానము నిత్య అన్నదానానికి నిమిత్తం వీలు నామ వ్రాసి అందజేశారు.ఈమేరకు బుధవారం వైజయంతి ఆలయ కార్యనిర్వహణాధికారిణి అల్లు దుర్గా భవాని కి తాను వ్రాయించి తీసుకొచ్చిన వీలునామా పత్రం అందజేశారు.ఈసందర్భంగా వైజయంతికి ఆలయ ఈవో దుర్గా భవాని శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి వారి చిత్ర పటాన్ని బహూకరించారు.

### దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ అవయవాలు పంపిణీ




**ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి**

దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచితముగ కుత్రిమ అవయవాలు అందించుట కొరకు ఫిబ్రవరి నెలలో తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం చిడిపి గ్రామంలో కొలతల శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుంది. జైపూర్ లెగ్స్, వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, క్యాలిపర్స్,వాకర్స్, స్టిక్స్, కుష్టు రోగులకు చెప్పులు, ఈ క్యాంపులో ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారికి అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమం దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ సంస్థకు విశిష్ట ధాత అయిన డాక్టర్ మూర్తి , అనపర్తి రాజు, తొర్లపాటి రాజీవ్, సన్నీ, రాంతేజ, ప్రత్తిపాటి నాగరాజు, గోపాలపురం ఏ.ఎస్.ఓ జోడాల వెంకట్ మాట్లాడుతూ దేవోక్తి సేవలను అభినందనలు తెలియజేస్తూ కృత్రిమ అవయవాలు కావల్సిన వారు దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ వారిని 9391089381 సంప్రదించాలని కోరారు.

### జిల్లా ఉత్తమ సేవా పురస్కార గహిత గుబ్బలను అభినందించిన గ్రామస్తులు

**ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, జిఎంసి బాలయోగి స్టేడియంలో సోమవారం నాడు జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, వన్నె చింతలపూడి/ సమనస ప్రధానోపాధ్యాయులు గుబ్బల నాగ సత్యనారాయణ,ఉత్తమ సేవలు అందించినందుకు గాను జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ఎలిపే ముత్యాలబాబు అధ్యక్షతన గ్రామపెద్దలు, పాఠశాల యాజమాన్య కమిటీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి అభినందన సభ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా వన్నె చింతలపూడి గ్రామ సర్పంచ్ నక్కా రాజారత్న నాగవాణి కృష్ణ, సమనస గ్రామ సర్పంచ్ పరమట శ్యామ్ కుమార్, వన్నె చింతలపూడి ఎంపీటీసీ సభ్యులు పరమట నాగమణి విష్ణుప్రసాద్, సమనస ఎంపీటీసీ సభ్యులు ఉడుము రామకృష్ణ, దాతలు పాలాటి బాలయోగి, జలదాని కాశీ విశ్వేశ్వ రరావు, సొసైటీ ప్రెసిడెంట్ సత్తి రామచంద్రరావు, వన్నె చింతలపూడి ఉపసర్పంచ్ యర్రంశెట్టి వీరభద్రరావు, మాజీ సర్పంచ్ పరమట మోహన్ కుమార్ తదితరులు ఉన్నారు.

### ఎస్సీ కమిషన్ చైర్మన్ కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి**



ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్ జవహర్‌ను తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కార్యాల యంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం అనంతరం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించిన తూర్పుగోదావరి జిల్లా ఎమ్మార్పీఎస్ బృందం. జిల్లా అధ్యక్షులు గడ్డం వినోద్ మాదిగ, అధికార ప్రతినిధి యార్లగడ్డ సతీష్ మాదిగ, కొవ్వూరు నియోజకవర్గం ఇంచార్జ్ ముప్పిడి డానియల్ మాదిగ, అనపర్తి నియోజకవర్గం ఇంచార్జ్ దాసరి రవికుమార్ మాదిగ, యువసేన పెదపూడి ఎల్లారావు మాదిగ తదితరులు ఉన్నారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## - వీడియో కాన్ఫరెన్స్‌లో ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రెవెన్యూ, సివిల్ సప్లయిస్, రీసర్వే, తదితర అంశాలపై ఆర్డీఓలు, తహసీల్దార్లు, రీసర్వే ఎడి, డిఎస్ఓ, సివిల్ సప్లయిస్ డిఎం, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇంచార్జి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ అంశాలకు సంబంధించి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కారం చేయాలని ఆదేశించారు. మ్యుటేషన్ దరఖాస్తులను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలన్నారు. మండల వారిగా పట్టాదారు పాసుపుస్తకాల ఈకేవైసీని బాగా చేయడం జరిగిందని,



ఇందుకు అందరికి అభినందనలు తెలిపారు. రెవెన్యూ శాఖ ఈసర్వీసులకు సంబంధించి బియాండ్ ఎస్ఎల్ఏలో ఉన్న సమగ్ర కుల ధృవపత్రాలను తగిన విచారణ చేసి మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ డాటెడ్ ల్యాండ్ క్లయిమ్స్ పరిష్కారానికి దృష్టి సారించాలన్నారు. హౌస్ సైట్ దరఖాస్తులకు, పొజిషన్ సర్టిఫికెట్ లకు సంబంధించి గడువు తీరిన, గడువు తీరక ముందు పెండింగ్ ఉన్న వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. ఆర్ఓఆర్ యాక్ట్, అసైన్ ల్యాండ్స్ సంబంధించిన ప్రొహిబిషన్ ఆఫ్ ట్రాన్స్ఫర్, ల్యాండ్ ఎన్క్రోచ్మెంట్ యాక్ట్ కు సంబంధించిన వివరాలను తహసీల్దార్, ఆర్డీఓ లాగిన్ లలో అప్డేట్ చేయించాలన్నారు. రీసర్వేకు సంబంధించి ఫేజ్-1లో 31 గ్రామాల్లో రీసర్వే చేపట్టగా, క్లిరికల్ మాడ్యూల్ పెండింగ్ 7 గ్రామాల్లో చేపట్టాల్సి ఉందని, సెక్షన్ 22-ఏ ఆన్లైన్ మాడ్యూల్ పెండింగ్ 3 గ్రామాల్లో పెండింగ్ ఉందని, కలెక్టరేట్?లో ధృవీకరణ పూర్తయిన గ్రామాల సంఖ్య మరియు సంతకం చేసిన 5 సెట్ల కాపీలు సమర్పించడంలో 11 గ్రామాల్లో పెండింగ్ ఉండగా, త్వరితగతిన పెండింగ్ ను పూర్తి చేయాలని ఆదేశించారు. ఫేజ్-2లో 24 గ్రామాల్లో రీసర్వే చేపట్టగా, తుది ఆర్ఓఆర్, డిఎల్ఆర్ ధ్రువీకరణ 14 గ్రామాల్లో పూర్తి కాగా, మిగిలిన గ్రామాల్లో పూర్తి చేయాలన్నారు. ఫేజ్-3లో 24 గ్రామాల్లో రీసర్వే చేపట్టగా, డేటా ఎంట్రీ విఆర్వో, విలేజ్ సర్వేయర్ లాగిన్లలో పెండింగ్ వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఫేజ్-4లో 90 గ్రామాల్లో రీసర్వే చేపట్టగా, క్షేత్రస్థాయి సర్వే పూర్తి చేయాలని సూచించారు. సర్వే శాఖ ఐవిఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ లో ఎఫ్-లైన్ దరఖాస్తులకు సంబంధించి పనితీరు మరింత మెరుగు పరచాలని, ఇందులో అలసత్వం ఉండరాదన్నారు. సివిల్ సప్లయిస్ కు సంబంధించి రైస్ కార్డుల సర్వీసెస్ అన్నీ కూడా తహసిల్దార్లు వెంటనే పూర్తి చేయాలని, 65 ఏళ్ల పైబడిన వారికి ఇంటి వద్దే రేషన్ పంపిణీ ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలన్నారు. ఎఫ్.పి షాపు డీలర్లకు పంపించే సరుకులు నెలాఖరులోపు సరఫరా చేయాలని, లేకపోతే పంపిణీకి సమస్య వస్తుందని, త్వరితగతిన సరఫరా పూర్తి చేయాలని, ఎల్పిజిలకు సంబంధించి ఐవిఆర్ఎస్ ఫీడ్బ్యాక్ ను మరింత మెరుగుపడేలా తహసిల్దార్లు వారి పరిధిలో గ్యాస్ ఏజెన్సీలను తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ ఏ.మలోల, సర్వే ఎడి రూప్ల నాయక్, సివిల్ సప్లయిస్ డిఎం రమేష్ రెడ్డి, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సూపరింటెండెంట్ యుగేశ్వరిదేవి, ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, పిజిఆర్ఎస్ డిటి జయశ్రీ, ఈ-డిస్ట్రిక్ మేనేజర్ రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి వివాదంలో న్యాయం జరగలేదని వ్యక్తి ఆత్మహత్యాయత్నం-సకాలంలో కాపాడిన స్థానికులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



అన్నదమ్ముల నడుమ నెలకొన్న ఆస్తి వివాదాన్ని అటు కుటుంబ సభ్యులు ఇటు అధికారులు పరిష్కరించలేదని కలత చెందిన ఒక వ్యక్తి బుధవారం స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన సంఘటన చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి బాధితుడు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. హిందూపురం మండలం కగ్గల్లు గ్రామానికి చెందిన జమృద్దీన్ అనే వ్యక్తికి అన్నదమ్ములతో గత కొన్నేళ్లుగా ఆస్తి తగాదా ఉంది. ఈ విషయంపై జమృద్దీన్ పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు సమర్పించి తనకు న్యాయం చేయాలని విన్నవించారు. కగ్గల్లు గ్రామానికి చెందిన హుస్సేన్ సాబ్?కు ఆరుగురు కుమారులు, ఒక కుమార్తె ఉండగా అందులో జమృద్దీన్ ఆఖరి కుమారుడు. అయితే ఆయన హుస్సేన్ సాబ్ కుమారుడే కాదని అన్నదమ్ములు చెబుతూ, ఒక ఎకరా తొమ్మిది సెంట్ల ఆస్తిని నకిలీ కుటుంబ ధ్రువీకరణ పత్రంతో ఇతరులకు రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపించారు. ఈ విషయంలో గత నాలుగు సంవత్సరాలుగా రెవెన్యూ అధికారులు, ఇతర సంబంధిత కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా న్యాయం జరగడం లేదని, తన గోడును ఎవ్వరూ పట్టించుకోవడం లేదని, దీంతో మనస్థాపానికి గురైన ఆయన ఇక తనకు న్యాయం జరగదని భావించి రెవెన్యూ కార్యాలయం ఎదుట ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే జోక్యం జమృద్దీన్?ను అడ్డుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని చేరుకుని అతన్ని బైండోవర్ చేసి అధికారులు ఎదుట హాజరు పరిచారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ మైనుద్దీన్ బాధితుడిని విచారించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

# నూతన రహదారి నిర్మాణానికి భూమిపూజ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మున్సిపల్ పరిధిలోని నింకంపల్లి రహదారి నుండి పైప్ లైన్ రహదారికి అనుసంధానం చేస్తూ ఒక కిలోమీటర్ వరకు నూతన రహదారి నిర్మాణానికి బుధవారం భూమిపూజ చేశారు. మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు శ్రీనివాస్ రావు, వీరయ్య, బాలాజీ లు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హిందూపురం పట్టణ అభివృద్ధి కోసం ఇటీవల విడుదలైన రూ.92.50 కోట్ల పనులలో భాగంగా నింకంపల్లి రోడ్డు నుండి పైప్ లైన్ రోడ్డుకు ఒక కిలోమీటర్ వరకు అనుసంధానం చేస్తూ నూతన రహదారి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ రహదారి నిర్మాణం వల్ల ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పట్టణ ప్రజలకు నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో మంజూరైన రూ.92.50 కోట్లతో పట్టణంలోని అన్ని వార్డులను రాజకీయ పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా నిలబెట్టేందుకు కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే ఆశయాలకు అనుగుణంగా చేపడుతున్న అభివృద్ధి పనులకు పట్టణ ప్రజలు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, టీడీపీ పట్టణ సమైక్య అధ్యక్షురాలు విజయలక్ష్మి, టీడీపీ నాయకులు డైమండ్ బాబా, అమరనాథ్, అంజి, గోపి, వర ప్రసాద్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# భద్రావతి, భావనా ఋషీంద్రుల కళ్యాణ మహోత్సవంలో పరిటాల శ్రీరామ్

### స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీరామ్

### పుర ప్రజలపై స్వామి వారి ఆశీస్సులుండాలని ఆకాంక్ష

ప్రజా భూమి, ధర్మవరం



ధర్మవరం పట్టణంలోని బ్రాహ్మణవీధిలో ఉన్న శ్రీ భక్త మార్కేండయస్వామి ఆలయంలో భద్రావతి, భావనా బుషీంద్రుల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ప్రతి ఏటా స్వామి



వారికి మాఘ శుద్ధ దశమి రోజున స్వామి వారికి కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈసారి జరిగిన 60వ కళ్యాణ మహోత్సవ వేడుకలో ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్



పాల్గొన్నారు. నిర్వాహకులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీరామ్ కళ్యాణమహోత్సవాన్ని తిలకరించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు తీర్థప్రసాదాలు, ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ధర్మవరం ప్రజలపై భావనా ఋషీంద్రుల ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఎంతో విశిష్టత కలిగిన భక్త మార్కేండేయస్వామి ఆలయ నిర్వాహకులు ప్రతి ఏటా స్వామి వారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు.

# గోనుగుంట్ల అనంతరెడ్డికి పరిటాల శ్రీరామ్ ఘన నివాళి

### మాజీ ఎమ్మెల్యే అనంతరెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న శ్రీరామ్

ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల అనంతరెడ్డి చేసిన సేవలు ఈప్రాంత ప్రజలు ఎప్పటికీ మరువలేరని.. ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. బత్తలపల్లి మండలం మాల్యవంతం గ్రామంలో జరిగిన గోనుగుంట్ల అనంత రెడ్డి 40వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరెడ్డి సమాధి వద్ద పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గోనుగుంట్ల కుటుంబసభ్యులతో కాసేపు గడిపారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ గోనుగుంట్ల అనంతరెడ్డితో పాటు ఆయన కుటుంబం ఈ ప్రాంతానికి ఎంతో సేవ చేశారన్నారు. నిస్వార్థ రాజకీయాలకు, మంచితనానికి మారుపేరుగా అనంత రెడ్డి నిలిచారని శ్రీరామ్ అన్నారు...





# ధర్మవరం మార్కెట్ యార్డ్‌లో ఆకస్మిక తనిఖీ చేసిన హరీష్ బాబు

- రైతులతో నేరుగా మాట్లాడి కందుల కొనుగోలు ప్రక్రియపై వివరాలు తెలుసుకున్న హరీష్ బాబు
- పారదర్శక కొనుగోళ్లకు ప్రభుత్వం కట్టుబడి ఉంది -- హరీష్ బాబు

ప్రజా భూమి, ధర్మవరం





ధర్మవరం మార్కెట్ యార్డ్ లో కందుల సేకరణ మంత్రి కార్యాలయం ఇంచార్జ్ హరీష్ బాబు ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్‌లో ఉన్న రైతులతో నేరుగా మాట్లాడిన హరీష్ బాబు, కందుల కొనుగోలు ప్రక్రియ, మద్దతు ధర అమలు, తూకం విధానం, రవాణా తదితర అంశాలపై సమగ్రంగా వివరాలు తెలుసుకున్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను శ్రద్ధగా విన్నారు. రైతులకు ఎలాంటి అవకతవకలు లేకుండా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తిగా పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ జరగాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రైతులు తమ పంటను విక్రయించడంలో ఎలాంటి ఇబ్బందులు పడకుండా, తూకంలో న్యాయం జరిగేలా చూడాలని, అలాగే మద్దతు ధర పూర్తిస్థాయిలో అమలవ్వాలని హరీష్ బాబు అధికారులను హెచ్చరించారు. అవసరమైతే వెంటనే సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతుల కష్టాన్ని అర్థం చేసుకొని, వారి పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు. రైతుల శ్రమకు తగిన ఫలితం అందేలా ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షణ చేస్తోందని తెలిపారు. గతంలో జరిగిన నిర్లక్ష్యానికి ఇకపై తావులేదని, రైతుల పక్షాన ప్రభుత్వం గట్టిగా నిలబడుతుందని పేర్కొన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో రైతుల హితమే ధ్యేయంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు.

# బాల మేధావి -11 నెలల చిన్నారి అద్భుత ప్రతిభ

## -ఏడు జాతీయ అవార్డులు - ప్రశంసించిన కలెక్టర్, ప్రముఖులు





ప్రజాభూమి, హిందూపురం టౌన్

బుడిబుడి నడకతో సరిగ్గా నోరు కూడా తిరగని చిన్నారి ఏకంగా ఏడు జాతీయ అవార్డులను కైవసం చేసుకుంది. విద్యార్థులు కూడా చెప్పలేని జాతీయ నాయకుల పేర్లు, పక్షులు, ప్రపంచ చిత్రపటంలోని వివిధ దేశాల గుర్తింపు చేస్తూ అందరిని అబ్బురపరుస్తూ ప్రముఖుల ప్రశంసలు పొందుతున్నాడు హిందూపురంకు చెందిన 11 నెలల చిన్నారి. హిందూపురం పట్టణానికి చెందిన భరతనాట్యం గురువు చంద్రభాను, చతుర్వేది చంద్రమోహన్ 11 నెలల కుమారుడు ఆవిర్భావ్ అద్వై త్. 11 నెలల చిరుప్రాయంలోనే వివిధ దేశాల పేర్లు, వివిధ జంతువులు, వివిధ రంగులు, వివిధ వస్తువులు, ప్రపంచ పటంలో వివిధ దేశాలను గుర్తించి అద్భుత ప్రతిభ కనబర్చుతున్నాడు. ఇప్పటికే ఆవిర్భావ్ అద్వైత్ ప్రతిభను గుర్తించిన వివిధ జాతీయ, అంతర్జాతీయ సంస్థలు అవార్డులు ప్రకటించాయి. ప్రధానంగా ద గ్లోబల్ ఇంటర్నేషనల్ అచీవ్ మెంట్ అవార్డ్, ఇంటర్నేషనల్ ఐకాన్ అవార్డు, ఇంటర్నేషనల్ అచీవ్ మెంట్ అవార్డు, భారత్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, భారత్ గౌరవ అవార్డు, సుభాష్ చంద్రబోస్ నేషనల్ అవార్డ్, డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ రత్న వంటి ఏడు జాతీయ అవార్డులను కైవసం చేసుకున్నాడు. తాజాగా ఇటీవల పుట్టపర్తిలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆ చిన్నారి తన అసాధారణ ప్రతిభ కనబరిచి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతల నుండి ప్రశంసలు అందుకున్నారు. చిరుప్రాయంలోనే ప్రపంచ విషయాలను చెబుతూ అందరి దృష్టి ఆకర్షిస్తున్న ఈ బాల మేధావి మేధస్సును ప్రశంసిస్తూ అభినందనలు తెలియజేస్తున్నారు.

# కుష్టు వ్యాధిపై సంపూర్ణంగా అవగాహన కల్పించాలి

## -ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



కుష్టు వ్యాధిపై సంపూర్ణంగా అవగాహన కల్పించాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా (జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా) జనవరి 30 తేదీనుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు కుష్టు వ్యాధిపై ప్రజలకు సంపూర్ణ అవగాహన కలిగించడం కోసం "స్పర్శ" కార్యక్రమం నిర్వహించడంలో భాగంగా రూపొందించిన కుష్టు వ్యాధికి సంబంధించిన కరపత్రాలను, ఫ్లెక్సీలను ఇంచార్జి జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య సిబ్బందితోపాటు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో జిల్లాలోని పాఠశాలల్లో, మహిళా సంఘాలలో, గ్రామ, వార్డు సచివాలయంలలో స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్య సమన్వయం చేసుకొని ప్రజలందరికీ కుష్టి వ్యాధిపై సంపూర్ణంగా అవగాహన కల్పించాలన్నారు. తద్వారా కుష్టు వ్యాధిని సమూలంగా నిర్మూలించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కుష్టు, హెచ్ఐవి ఎయిడ్స్ మరియు టీవీ అధికారి డా.జయలక్ష్మి మాట్లాడుతూ మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం జనవరి 30 తేదీ నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు 15 రోజులు పాటు కుష్టి వ్యాధి నిర్మూలనే ధ్యేయంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతోందని, ఇందులో భాగంగానే ప్రజల అవగాహన కోసం కరపత్రాలను ఫ్లెక్సీలను ముద్రించి విడుదల చేయడం జరిగిందని తెలిపారు. 15 రోజులు పాటు జిల్లా వ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ముందుండి అన్ని అనుబంధ శాఖల సిబ్బందితో సమన్వయం చేసుకొని ప్రజలందరికీ కుష్టు వ్యాధిపై అవగాహన పెంచడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం కుష్టు వ్యాధి కేసులు తగ్గుముఖం పట్టాయని, కుష్టు వ్యాధికి పూర్తి ఉచితంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్ధారణ చికిత్స చేయడం జరుగుతుందని, కుష్టు వ్యాధి ఏ దశలోనైనా నయమవుతుందని, భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఇది ఒక సాధారణ వ్యాధి అని, సంవత్సర కాలం పాటు మల్టీ డ్రగ్ తెరిపి మందులు తీసుకున్నచో పూర్తిగా నయమవుతుందని తెలిపారు. స్పర్శ లేని మచ్చలు, శరీరంపై ఉన్నచో ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స తీసుకున్నట్లయితే ఎలాంటి అంగవైకల్యం సంభవించదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి, జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డా.పాల్ సెల్వరాజ్, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున్ రెడ్డి, పారామెడికల్ అధికారి నాగన్న, స్టాటిస్టికల్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, డిటిసి వీరరాజు, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పలు దేవాలయాన్ని దర్శించుకున్న చిలకం మధుసూదన్ రెడ్డి



ప్రజా భూమి, ధర్మవరం





ధర్మవరం పట్టణంలోని మార్కెట్ వీధిలో ఉన్న మార్కండేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీ భద్రావతి శ్రీ భావనా భూషి బుషింద్రుల స్వామివారి 60వ కళ్యాణ మహోత్సవంలో, కేశవ్ నగర్ నందు విజయ చౌడేశ్వరి దేవాలయంలో నిర్వహించిన పుష్కర కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆలయంలోని స్వామివారిని చిలకం మధుసూదన్ రెడ్డి దర్శించుకుని, ప్రత్యేక పూజలు పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు చిలకం మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యుల పేరు మీద పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు చిలకం మధుసూదన్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమయ్య 7

గురువారం 29 జనవరి 2025


# ఉద్యాన ఉత్పత్తుల రవాణాకు రైల్ కనెక్టివిటీ

- ఏపీ పోర్టులతో పొరుగు రాష్ట్రాల హింటర్ ల్యాండ్ లింక్
- 2027 నాటి కల్లా 73 అమృత్ రైల్వే స్టేషన్ల అభివృద్ధి
- పుష్కరాల నాటికి రాజమండ్రి, విజయవాడ స్టేషన్ల ఆధునీకరణ పూర్తి
- రైల్వే ప్రాజెక్టుల విషయంలో ఏపీ బెంచ్ మార్క్ కావాలి
- రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులపై సమీక్షలో సీఎం చంద్రబాబు



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి,

ఏపీలో లాజిస్టిక్స్ వ్యవస్థను ప్రపంచ స్థాయికి చేర్చడమే లక్ష్యంగా పని చేస్తున్నామని... రైల్వే ప్రాజెక్టుల విషయంలో ఏపీ బెంచ్ మార్క్‌గా నిలిపేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైల్వే శాఖ అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న 225 లక్షల మెట్రిక్ టన్నుల ఉద్యాన ఉత్పత్తులను దేశంలోని వివిధ మార్కెట్లకు రవాణా చేసేలా ఏపీలో రైల్వే కనెక్టివిటీ పెరగాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దీనికి అనుగుణంగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. సచివాలయంలో బుధవారం రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. పొరుగు రా(ష్ట్రాల్లోని హింటర్ ల్యాండ్ ను ఏపీ పోర్టులు అన్నింటితో అనుసంధానించేలా ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేశారు. తెలంగాణా, ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్ తదితర రా(ష్ట్రాల నుంచి ఏపీ పోర్టులకు రైల్ రవాణాకు నెలకొన్న అవకాశాలనూ చర్చించారు. రాష్ట్రంలో ప్రతీ 50 కిలోమీటర్లకు ఒక పోర్టు, ఫిషింగ్ హార్బర్లు వస్తున్నాయని... మూలపేట, విశాఖ, కాకినాడ, మచిలీపట్నం, రామాయపట్నం, కృష్ణపట్నం పోర్టులతో ప్రధాన లైన్లను త్వరితగతిన కనెక్టు చేయాలని సీఎం అన్నారు. తిరుపతి-రేణిగుంట ప్రాంతం కూడా పారిశ్రామిక హబ్‌గా తయారవుతోందని, దీనిని కూడా ప్రధాన రైల్వే మార్గాలతో అనుసంధానిస్తే పారిశ్రామిక ఉత్పత్తులను వేగంగా, తక్కువ వ్యయానికే రవాణా చేసేందుకు వీలుంటుందని చెప్పారు. ఇచ్ఛాపురం-తడ మధ్య 4 వరుసల రైల్వే లైన్లు నిర్మించేందుకు కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. వచ్చే 3 ఏళ్లలో ఇది కార్యరూపం దాల్చేలా డీపీఆర్ తయారు చేయాలని రైల్వే శాఖ అధికారులను ఆదేశించారు. ఈ మార్గంలో ఎక్కడ 2 లైన్లు, ఎక్కడ 3 లైన్లు ఉన్నాయనే దానిపై అధ్యయనం చేసి 4 వరుసల లైన్ నిర్మాణానికి యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు. ఇందుకు అవసరమైన భూమిని కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రైల్వే ప్రాజెక్టుల పర్యవేక్షణ, భూసేకరణ... తదితర ప్రక్రియలకు రాష్ట్రంలోని 25 పార్లమెంటు నియోజకవర్గాల వారీగా డిప్యూటీ తహసిల్దార్లను నియమించాలని రాష్ట్ర ఉన్నతాధికారులను సీఎం ఆదేశించారు. దేశంలో జాతీయ రహదారుల నిర్మాణం ఎంత వేగంగా సాగుతుందో, అంతే వేగం రైల్వే లైన్లు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణం జరగాల్సి ఉందన్నారు. ఏపీని యూనిట్‌గా తీసుకుని రైల్వే ప్రాజెక్టుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అమృత్ పథకం కింద ఎంపికైన రాష్ట్రంలోని 73 రైల్వే స్టేషన్లను 2027 కల్లా అభివృద్ధి చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**రాయలసీమ-కోస్తాంధ్ర మధ్య కనెక్టివిటీ పెంచండి**

రాయలసీమ - కోస్తాంధ్ర మధ్య కనెక్టివిటీ పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. విశాఖ, విజయవాడ, గుంతకల్, గుంటూరు, రేణిగుంట తదితర రైల్వే జంక్షన్లలో రద్దీ తగ్గించే అంశంపైనా పరిష్కారాన్ని చూపాలని అధికారులకు సీఎం నిర్దేశించారు. రాజధాని అమరావతిని కలుపుతూ ఎర్రుపాలెం-నంబూర్ కొత్త రైల్వే లైన్ నిర్మాణ ప్రతిపాదనను త్వరగా పట్టాలెక్కించాలని రైల్వే అధికారులకు సూచించారు. బెంగళూరు, హైదరాబాద్, చెన్నయ్ సహా అన్ని ప్రధాన నగరాలను అమరావతి కోర్ కేపిటల్‌తో కలిపేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ప్రతిపాదించారు. కడప-బెంగుళూరు కొత్త బ్రాడ్ గేజ్ లైన్ పైనా వేగంగా చర్యలు చేపట్టాలన్నారు. విజయవాడ, గుంటూరులలో ప్రస్తుతం ఉన్న టెర్మినళ్లను విస్తరించాలని, అమరావతి, గన్నవరం టెర్మినళ్లను నూతనంగా నిర్మించే ప్రతిపాదనల్ని త్వరితగతిన కార్యరూపంలోకి తేవాలని సీఎం దిశానిర్దేశం చేశారు. గోదావరి పుష్కరాల నాటికి రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌ను పూర్తిగా ఆధునీకరించాలని అధికారులకు సీఎం సూచించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా రైల్వే శాఖ ఇప్పటి నుంచే సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. రద్దీని దృష్టిలో పెట్టుకుని అదనంగా 1,012 ప్రత్యేక రైల్ సర్వీసులను నడిపేందుకు, 2,370 రైల్వే కోచ్‌లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్టు రైల్వే అధికారులు వివరించారు. విజయవాడ రైల్వే స్టేషన్‌ను పీపీపీ విధానంలో చేపడుతున్నామని రైల్వేశాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. 2028లో జరిగే కృష్ణా పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ఈ పనులను పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం 808 వరకూ ఉన్న రైల్వే క్రాసింగ్స్‌కు పరిష్కారం చూపేలా... రైల్వే లెవల్ క్రాసింగ్స్ ఇబ్బందులు లేకుండా ఆర్వోబీ, ఆర్‌యూబీల నిర్మాణం చేపట్టాలని సీఎం చెప్పారు. నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్ 2029 మార్చి కల్లా పూర్తి చేయాలన్నారు.

**నిర్మాణ దశలో రూ.34,310 కోట్ల విలువైన ప్రాజెక్టులు**

రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల నుంచి వివిధ ప్రాంతాలకు రైల్ కనెక్టివిటీ పెంచడంపైనా, విజయవాడ బైపాస్, భద్రాచలం రోడ్-కొవ్వూరు సహా రాష్ట్రంలో వివిధ కొత్త రైల్వే మార్గాలపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. హైదరాబాద్-చెన్నయ్, చెన్నయ్-బెంగళూర్, హైదరాబాద్-బెంగళూరు లైన్లను హై స్పీడ్ రైల్వే కారిడార్లుగా అభివృద్ధి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. బెంగళూరు నుంచి చిత్తూరు, తిరుపతి మీదుగా అమరావతికి హైస్పీడ్ రైల్ ప్రాజెక్టు వచ్చేలా చూడాలన్నారు. హైస్పీడ్ రైల్ కారిడార్ కోసం సర్వేలు చేపట్టామని... 864 కిలోమీటర్ల పొడవున చేపట్టే ఈ కారిడార్ కోసం రూ.1,90,907 కోట్ల మేర వ్యయం అవుతుందని ముఖ్యమంత్రికి అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం ఏపీలో 2,318 కిలోమీటర్ల పొడవున రూ.34,310 కోట్ల విలువైన మొత్తం 39 కొత్త రైల్వే లైన్ల ప్రాజెక్టులు చేపట్టామని ముఖ్యమంత్రికి రైల్వే అధికారులు వివరించారు. ఈ ఏడాది 201 కిలోమీటర్ల రైల్వే లైన్ నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. రైల్వే రూట్ డెన్సిటీ పరంగా రాష్ట్రంలో ప్రతీ వెయ్యి చదరపు కిలోమీటర్ల విస్తీర్ణానికి ఏపీలో 24.82 కిలోమీటర్ల మేర మాత్రమే రైల్వే లైన్లు ఉన్నాయని, తమిళనాడుతో పోల్చుకుంటే చాలా తక్కువగా ఉందని సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. రాయలసీమను కోస్తా జిల్లాలతో అనుసంధానించేలా ప్రణాళికలు చేయాలని సూచించారు. ఈ సమీక్షకు దక్షిణ మధ్య రైల్వే, తూర్పు కోస్తా రైల్వే, దక్షిణ కోస్తా రైల్వే డివిజన్ల జనరల్ మేనేజర్లు, రాష్ట్ర రవాణా, ఆర్థిక, రెవెన్యూ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## తల్లి చెల్లిని గెంటేసిన జగన్ మహిళల గురించి మాట్లాడటం హాస్యాస్పదంని నిమాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి



ప్రజాభూమి ప్రతినిధి,మంగళగిరి:

రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, జంగిల్ రాజ్యం నడుస్తోందని మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ ఎమ్మెల్యే, ఏపీ మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్ ఉండవల్లి శ్రీదేవి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మహిళల రక్షణ గురించి జగన్ మాట్లాడటం ఃఃదుర్యోధన, దుశ్శాసనులు ధర్మం గురించి మాట్లాడినట్లుఃః హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ అశ్లీల వీడియో వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించినా.. జగన్ రెడ్డి గానీ, అప్పటి మహిళా నేతలు రోజా, వరుదు కళ్యాణిలు గానీ ఎందుకు నోరు మెదపలేదని శ్రీదేవి ప్రశ్నించారు. తప్పు చేసిన వారిని సస్పెండ్ చేయాల్సింది పోయి, వారిని వెనకేసుకొచ్చిన సంస్కృతి వైసీపీదని మండిపడ్డారు. నిండు అసెంబ్లీలో నారా భువనేశ్వరి గారిని, లోకేష్ గారిని అవమానిస్తుంటే జగన్ రాక్షసానందం పొందారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేసే ముందు మీ చరిత్ర చూసుకోండని జగన్ కు హితవు పలికారు. సొంత చిన్నాన్నను నరికి నరికి చంపిన వారిని శిక్షించాల్సింది పోయి, వారిని కాపాడేందుకు జగన్ ప్రభుత్వం శతవిధాలా ప్రయత్నించిందని మండిపడ్డారు. ఃఃచిన్నాన్నను చంపిన హంతకులను పక్క రా(ష్ట్రాలకు పంపి రక్షించింది మీరు కాదా?ఃః అని ప్రశ్నించారు. రాజకీయ ప్రయోజనాల కోసం సొంత తల్లిని, చెల్లిని రోడ్డు మీదకు తెచ్చి, ఆ తర్వాత వారిని ఏ విధంగా విస్మరించారో అందరికీ తెలుసని విమర్శించారు. అధికారం ఉన్నప్పుడు ప్యాలెస్‌కే పరిమితమై, సొంత రక్తసంబంధీకులకే అన్యాయం చేశారని మండిపడ్డారు. న్యాయం కోసం పోరాడుతున్న తన సొంత చెల్లిపై వైసీపీ సోషల్ మీడియా ముఠాతో అసభ్యకరమైన పోస్టింగ్‌లు పెట్టించారని, ఆమె కట్టుకున్న చీర గురించి కూడా హీనంగా మాట్లాడించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెల్లి అని కూడా చూడకుండా హింసించిన మీరు, మహిళా రక్షణ గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందిఃః అని నిలదీశారు. సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం లేదా కోడుమూరు ఎమ్మెల్యేపై ఆరోపణలు వచ్చిన వెంటనే కూటమి ప్రభుత్వం, జనసేన పార్టీ వారిని సస్పెండ్ చేసి, బాధ్యతాయుతంగా వ్యవహరించాయని తెలిపారు. తప్పు ఎవరు చేసినా ఉపేక్షించని పాలన ప్రస్తుత కూటమి ప్రభుత్వానిదని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో ఒక మహిళగా తాను, మెడిసిన్ చదువుతున్న తన కుమార్తెలు ఏ విధంగా సోషల్ మీడియా వేధింపులకు గురయ్యారో ఆవేదన వ్యక్తం చేశారు. తన పిల్లలను కూడా చూడకుండా అసభ్యకర పోస్టులతో చిత్రవధ చేయించారని, ఆ పాపమే జగన్ ను నేడు 11 సీట్లకు పరిమితం చేసిందని అన్నారు. నివేదికల ప్రకారం వైసీపీ హయాంలో లక్షలాది కేసులు నమోదయ్యాయని, దాదాపు 30 వేల మంది మహిళలు, చిన్నారులు మిస్సింగ్ అయ్యారని గుర్తు చేశారు. డాక్టర్ అనిత ఆత్మహత్య, రమ్య హత్య, పులివెందుల దళిత మహిళపై అమానుషం వంటి ఘటనలపై జగన్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. రాజమండ్రిలో 10వ తరగతి చదువుతున్న 16 ఏళ్ల బాలికపై జరిగిన మానభంగం, ఆమె మరణం అప్పట్లో అందరినీ కలిచివేసింది. మీ సొంత నియోజకవర్గం పులివెందులలో దళిత మహిళ అత్యాచారం జరిగితే పట్టించుకోలేదు. ఈ ఘటనపై పరామర్శించడానికి వెళ్లిన ప్రస్తుత హోంమంత్రి అనిత గారు, ఎమ్మెల్యే రాజు గారిపైనే అట్రాసిటీ కేసులు పెట్టిన ఘనత మీ ప్రభుత్వానిది. 2021 ఆగస్టు 15న దేశమంతా స్వాతంత్ర్య వేడుకలు జరుపుకుంటుంటే, గుంటూరులో పట్టపగలే రమ్యను అత్యంత దారుణంగా హత్య చేశారు. గణపవరంలో మహిళా క్రికెట్ ప్లేయర్‌పై వైసీపీ నాయకుల అత్యాచారం, పలమనేరులో మిస్బా అనే తెలివైన విద్యార్థినిని హింసించి చనిపోయేలా చేయడం మర్చిపోగలమా? అయేషా కేసులో సత్యం బాబును అక్రమంగా అరెస్ట్ చేసి, 8 ఏళ్ల పాటు జైలు శిక్ష అనుభవించేలా చేసిన పాపం మీదే. వైసీపీ హయాంలో మహిళల రక్షణ కరువైతే, నేడు కూటమి ప్రభుత్వం వారు ఆర్థికంగా ఎదిగేందుకు, ఆత్మగౌరవంతో బతికేందుకు కృషి చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 80 లక్షల మంది డ్వాక్రా సభ్యులతో పాటు 24 లక్షల మంది మెప్మా సభ్యులు నేడు రూ. 26,000 కోట్ల పొదుపు నిధులను సేకరించగలిగారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 1.13 కోట్ల మంది మహిళలు బ్యాంకుల నుంచి రూ. 46,590 కోట్ల రుణాలు తీసుకున్నారు. ఇది దేశంలోనే అత్యధికం. మహిళల భారం తగ్గించేందుకు సున్నా వడ్డీ రుణ పరిమితిని రూ. 3 లక్షల నుండి రూ. 5 లక్షలకు పెంచాము. త్వరలోనే దీనిని రూ. 10 లక్షలకు పెంచేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. తునిలో బాలికపై అత్యాచారం చేసిన వ్యక్తి, ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన చర్యలకు భయపడి ఆత్మహత్య చేసుకోవడమే దీనికి నిదర్శనం. అధికారంలో ఉన్నప్పుడు ప్యాలెస్‌లకే పరిమితమై, బటన్లు నొక్కితే చాలు అనుకున్న జగన్ మోహన్ రెడ్డికి, ఇప్పుడు అధికారం పోయాక రోడ్ల మీదకు వచ్చి పాదయాత్రలు చేసే నైతిక అర్హత లేదు. మీ పాలనలో మీరు చేసిన నాశనం, ప్రజలు పెట్టిన శాపం వల్లనే నేడు 11 సీట్లకు పరిమితమయ్యారు. అభివృద్ధిలో దూసుకు పోతున్న కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం మీ అజ్ఞానమే అని హితవు పలికారు.

## సామలూరు సామేలు నేత్రదానం-ఇద్దరు అంధుల కు చూపు



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని క్రిస్టియన్ లైన్ కి చెందిన సామలూరు సామేలు (75 సంవత్సరాలు) మరణిం చడం తో ఆయన భార్య కమలమ్మ,తమ్ముడు యేసయ్య,అక్క జయమ్మ, చెల్లెలు అన్నమ్మ, మనవడు అఖిల్ రాజ్ లు నేత్రదానానికి అంగీక రిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ ప్రశాంత్ కుమార్ తో కలిసి మృతుని నివాసం వద్ద పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి కడపఎల్‌వి ప్రసాద్ నేత్రాలయానికి పంపినట్లు రాజు తెలిపారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ ప్రతి కుటుంబం నేత్రదానం పై అవగాహన కలిగి కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు ఎవరు మరణించిన 9966500364 కి సమాచారం ఇచ్చి ఒక మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేయడం ద్వారా అంధత్వం తో బాధ పడుతున్న ఇద్దరు అంధుల కు చూపు ఇచ్చి మరణించిన తరువాత కూడా ఈ ప్రపంచాన్ని చూపే బృహత్కార్యం నేత్రదానం ఒక్కటే కావున నేత్రదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు బంధువు లు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

## గ్రూప్ 2 ఉద్యోగానికి అర్హత సాధించిన ఎద్దుల మురళీధర్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

గ్రూప్ - 2 ఫలితాలలో వేముల మండలం గొల్లలగూడూరు గ్రామానికి చెందిన ఎద్దుల జగన్ మోహన్ రెడ్డి, లక్ష్మీదేవి దంపతుల కుమారుడు ఎద్దుల మురళీధర్ రెడ్డి గ్రూప్ - 2 ఉద్యోగానికి సెలెక్ట్ అయ్యాడు. విజయ వాడ లోని సెక్రటేరియట్ లో 'అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా' ఉద్యోగ బాధ్యత లు స్వీకరిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులు హర్షం వ్యక్తం జేశారు.

## బంగ్లాదేశ్‌లో అరెస్టైన విజయనగరం జిల్లా 9 మంది మత్స్యకారుల విడుదలకు తక్షణ చర్యలు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: విజయనగరం జిల్లాకు చెందిన 9 మంది మత్స్యకారులను బంగ్లాదేశ్ నౌకాదళం అరెస్టు చేసిన ఘటనను రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లగా, దీనిపై ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి కేంద్ర హోంమంత్రి అమిత్ షాకి లేఖ రాసి మత్స్యకారుల విడుదలకు అవసరమైన దౌత్య చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు విజయవాడలోని క్యాంప్ కార్యాలయం నుండి మాట్లాడుతూ, విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్‌కు చెందిన మెకానైజ్డ్ ఫిషింగ్ బోట్ అక్టోబర్ 13, 2025న ఉదయం 4 గంటలకు లోతు సముద్ర చేపల వేటకు బయలుదేరిన సమయంలో, అందులో ఉన్న 9 మంది మత్స్యకారులు వాతావరణ పరిస్థితులు, సముద్ర ప్రవాహాల కారణంగా అనుకోకుండా అంతర్జాతీయ సరిహద్దులు దాటారని తెలిపారు. ఈ క్రమంలో బంగ్లాదేశ్ నౌకాదళం వారిని అరెస్టు చేసినట్లు వివరించారు. అక్టోబర్ 22, 2025న సమీప ప్రాంతంలో వేట చేస్తున్న మరో పడవ సిబ్బంది ద్వారా ఈ విషయం వెలుగులోకి వచ్చిందని, అప్పట్లో పడవ డ్రైవర్ బంగ్లాదేశ్ నౌకాదళం తమను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపినట్లు మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ అంశాన్ని సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లగానే, మత్స్యకారుల కుటుంబాల పరిస్థితిని పరిగణలోకి తీసుకుని ముఖ్యమంత్రి వెంటనే స్పందించారని, కేంద్ర విదేశాంగ, హోంశాఖల ద్వారా బంగ్లాదేశ్ ప్రభుత్వంతో దౌత్య పరమైన చర్చలు జరిపి మత్స్యకారులు మరియు వారి పడవను సురక్షితంగా విడుదల చేయాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ని కోరుతూ లేఖ రాసినట్లు తెలిపారు.

## భాకరాపేటలో టిడిపి నాయకులతో భేటీ అయిన బత్యాల



ప్రజాభూమి, సిద్దవటం

భాకరాపేటలోని రాజంపేట పార్లమెంటు మాజీ టిడిపి ఉపాధ్యక్షుడు, సీనియర్ నాయకుడు పుత్తా రామచంద్రయ్య నివాసంలో బుధవారం నాడు మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగల్ రాయుడు టిడిపి నాయకులు, కార్యకర్తలతో భేటీ అయ్యారు. రామచంద్రయ్య ఏర్పాటు చేసిన అల్పాహార విందులో పాల్గొని వారి అతిథ్యాన్ని స్వీకరించారు. అనంతరం బత్యాల చంగల్ రాయుడు స్దానిక నాయకులతో మాట్లాడుతూ మండలంలోని పలు రాజకీయ అంశాలపై వారితో చర్చించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి అధికార ప్రతినిధి కడితం రామ్మోహన్, పార్లమెంటు వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి చలపాటి చంద్ర, పార్లమెంటు మాజీ ఉపాధ్యక్షుడు భగవాన్ సహాయ రెడ్డి, ఒంటిమిట్ట మండల సీనియర్ టిడిపి నేత ఉన్నం కిరణ్ కుమార్, పుత్తా బాలయ్య, ఎల్లయ్య , గణపతి, నియోజకవర్గ టిడిపి ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటేష్, అవ్వారు రవిశంకర్, మండల తెలుగు యువత పుత్తా సుధీర్, ముమ్మడిగుంటపల్లి టిడిపి నేత లక్ష్మి నారాయణ, మైనారిటీ సత్తార్ బాషా,చాంద్ బాషా ,రావుల సుబ్బారెడ్డి ,మండల ఎస్సి సెల్ అధ్యక్షులు బానల హరి,ఐటిడిపి ఉపాధ్యక్షులు నాగమునయ్య , ఈశ్వరయ్య ,సామల చెంగయ్య, యువనాయకుడు ఉప్పల రామకృష్ణ,యూనిట్ ఇంచార్జిలు పుత్తా శివానంద, గూండ్ల నాగేంద్ర, పి.ఎ లక్ష్మి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అతికారి వెంకటయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన రాజకీయ ప్రముఖులు



ప్రజాభూమి, సిద్దవటం

సీనియర్ జనసేన పార్టీ నాయకుడు, ప్రముఖ పారిశ్రామిక వేత్త అతికారి వెంకటయ్య దశదిన కర్మ సందర్భంగా సిద్దవటం ఆకుల వీధిలోని అతికారి నివాసంలో బుధవారం పలువురు రాజకీయ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని వెంకటయ్య చిత్రపటానికి పూలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులు రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ సమన్వయ కర్త అతికారి క్రిష్ణ, వెంకటసుబ్బయ్య, దినేష్ లను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ముందుగా మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు, ఆంధ్రప్రదేశ్ రోడ్డు డెవలప్మెంట్ డైరెక్టర్ గరికపాటి శివశంకర్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు నివాళులు అర్పించి అతికారి వెంకటయ్యతో వారి కున్న బంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఎక్కడున్నా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుత్తా రామచంద్రయ్య, భగవాన్ రెడ్డి, ఉన్నం కిరణ్ కుమార్, చలపాటి చంద్ర, అవ్వారు రవిశంకర్, దేరంగుల శ్రీకాంత్, పుత్తా శివానంద, అబ్బిగారి గోపాల్, పిచ్చయ్య, సిద్దవటం మండల బిజెపి అధ్యక్షుడు మంగేరి సుబ్రమణ్యం, కాకర్ల బాస్కర్ రెడ్డి, రాజంపేట మున్సిపల్ కౌన్సిలర్ రాఘవేంద్ర వర్మ, శివమణిరెడ్డి, ఒంటిమిట్ట చెరువు చైర్మన్ పాటూరు గంగిరెడ్డి, పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధిలో యువత పాత్ర విశేషం

**- వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ కార్యక్రమంలో పాల్గొన్న ట్రిపుల్ ఐటీ విద్యార్థులు - వీరి పట్ల డైరెక్టర్ అభినందనలు**



ప్రజాభూమి, వేంపల్లె

దేశాభివృద్ధిలో యువత పాత్ర విశేషమైందని, అందుకు అనుగుణంగా వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ వేదికపై పాల్గొనడం అభినందనీయం అని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా వెల్లడించారు. బుధవారం ఇటీవల జరిగిన వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ విద్యార్థుల పట్ల డైరెక్టర్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ వేదికల్లో ట్రిపుల్ ఐటీ నుంచి దాదాపు 10 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే దేశ అభివృద్ధికి సంబంధించి విభిన్న అంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. విధ్యార్థులు సంకీర్తన రెడ్డి, సత్య మహేంద్ర, దస్తగిరి బాషా, ధనుంజయ, మానస, లోహిత్ ఈశ్వర్ రెడ్డి, కాంబ గిరి స్వామి, నాగజ్యోతి, సైనాథ్ రెడ్డి, ఇర్ఫాన్ లు వివిధ అంశాలపై ప్రస్తావించారు. ఈ కార్యక్రమాల ద్వారా పాల్గొన్న విధ్యార్థులకు నాయకత్వ నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం, దేశ నిర్మాణంలో యువత పాత్రపై స్పష్టమైన అవగాహన లభిస్తుందన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు నైతికత కలిగివుండాలి

ప్రజాభూమి బ్యూరో లక్కిరెడ్డిపల్లి

విద్యార్థులు చదువుతో పాటు నైతిక విలువలపై అవగాహన కలిగి ఉండాలని మానవత చైర్మన్ ఏ.ఎస్.బాలసుబ్రమణ్యం పేర్కొన్నారు.బుధవారం లక్కిరెడ్డిపల్లి బాలికల ఉన్నత పాఠశాలలో మానవత ఆధ్వర్యంలో విద్యార్థులకు నైతిక విలువలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పక్కీరయ్య మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులు మంచి ఆశయంతో,ఉన్నత మైన ఆలోచనలతో ముందుకు సాగాలన్నారు.తల్లిదండ్రులు పడే కష్టాన్ని గుర్తుంచుకొని ముందుకు వెళ్లాలన్నారు.అనంతరం పదవ తరగతిలో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ శివయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు,పాల్గొన్నారు.



ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

గురువారం 29 జనవరి 2025

## తాసిల్దార్ జె జె రావును ఘనంగా సన్మానించిన ఆర్.వి ఫౌండేషన్



ప్రజాభూమి ప్రతినిధి – కోట

నెల్లూరు జిల్లా కోట మండల తాసిల్దార్ జె.జె రావును ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ ఏంబేటి వెంకటకృష్ణయ్య బుధవారం ఘనంగా సన్మానించారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కోట మండల తాసిల్దార్ జె.జె రావుకు జిల్లా స్థాయి ఉత్తమ సేవా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ వి ఫౌండేషన్ అధ్యక్షుడు ఎంబేటీ వెంకట కృష్ణయ్య మాట్లాడుతూ.. తాసిల్దార్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా ప్రశంస పత్రాన్ని నెల్లూరు జిల్లా కలెక్టర్ శుభంశు శుక్ల చేతుల మీదుగా అందుకోవడం జరిగింది అన్నారు. ఆర్ వి ఫౌండేషన్ తరపున బుధవారం తాసిల్దార్ ను ఘనంగా సత్కరించడం జరిగింది అన్నారు. గత సంవత్సరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా రాష్ట్ర స్థాయి పురస్కారాన్ని కూడా అందుకోవడం విధి నిర్వహణలో ఆయన సేవా దృక్పథానికి నిదర్శనం అన్నారు. మండల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మండలంలోని భూ సమస్యల పరిష్కరించడంలో తనదైన శైల్ని ప్రదర్శిశిస్తూ తాసిల్దార్ మండల ప్రజల అభిమానాన్ని చురకొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ వి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు...

## చంద్రగిరి మార్కెట్ డైరక్టర్ లుగా ప్రమాణస్వీకారం

**కుంభానాగరాజు, యర్రావారిపాలెం మాజీ నర్పంచ్ రెడ్డప్ప, నతీమణి శాంతమ్మ**



ప్రజాభూమి ప్రతినిధి – యర్రావారిపాలెం

తిరుపతి జిల్లా యర్రావారిపాలెం మండలం నుంచి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆశీస్సులతో బుధవారం చంద్రగిరి మార్కెట్ కమిటీ డైరక్ట్ ర్ లుగా కుంభానాగరాజు, పసుపులేటి శాంతమ్మ చంద్రగిరి మార్కెట్ ఆవరణంలో ప్రమాణస్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల పార్టి నాయకులు హాజరు కావడం జరిగింది. మార్కెట్ డైరెక్టర్ లు తమకు పదవులు రావడానికి కారణం అయినా ఎమ్మెల్యే పులివర్తి నానికి తమకు సహకారం అందించిన మండల నాయకులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు...

## మల్లయ్యపల్లి, మండపం పల్లి గ్రామాల్లో జాతర మహోత్సవం

**గంగమ్మ జాతరలో పాల్గొన్న తుడా మాజీ చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి

తిరుపతి జిల్లా తిరుపతి మల్లయ్యపల్లి, మండపం పల్లి రెండు గ్రామాల్లో నడి వీధి గంగమ్మలకు సారె సమర్పణ చేసిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి. సాదరంగా స్వాగతం పలికి అమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేయించిన గ్రామ పెద్దలు. మల్లయ్యపల్లి, మండపం పల్లి గ్రామాల్లో నేతలు ఇళ్లకు వెళ్లి ఆత్మీయ విందులో పాల్గొన్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి. గంగమ్మ జాతరలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి జేజేలు పలికిన యువత. మల్లయ్యపల్లిలో జగన్ నినాదంతో హోరెత్తించిన యువకులు...

## మన పూర్వీకుల చరిత్రను తీపి గురుతులను కాపాడుకుందాం

**భావితరాలకు తెలియజేద్దాం – చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి.నాని**

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి

తిరుపతి జిల్లా చంద్రగిరి పట్టణంలోని పురాతన కట్టడాలను సంరక్షించే దిశగా చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే. ఏళ్ల తరబడి నిర్లక్ష్యానికి





గురైన కోనేరును పునరుద్ధరించి పట్టణ ప్రజలకు, భక్తులకు అందుబాటులోకి తేవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే. పురాతన కట్టడాలను కాపాడుకోవడం కోసం కార్మికులతో కలిసి పని చేసిన ఎమ్మెల్యే. ఎమ్మెల్యే ఆదేశాలతో శిథిలావస్థకు చేరిన బ్రహ్మంగారి ఆలయ కోనేరును శుభ్రపరిచి, మరమ్మత్తులు ప్రారంభం. కోనేరు వద్ద జరుగుతున్న పనులను అధికారులు, కూటమి నాయకులతో కలసి దగ్గరుండి పర్యవేక్షించిన ఎమ్మెల్యే నాని...

## వైసిపి నుంచి తెలుగుదేశం పార్టీలో చేరిన ఎంపీటీసీ కొట్టే.చంద్రశేఖర్

**వైసీపీ పార్టీలో కార్యకర్తకి నాయకుడికి విలువ లేదు:ఎంపీటీసీ కొట్టే.చంద్రశేఖర్**



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన పదవులు చెప్పుకోవడానికోసమే ఏ పని చేయాలన్నా గత వైసిపి మాజీ ఎమ్మెల్యే అనుమతి తప్పనిసరి. తెలుగుదేశం పార్టీలో చంద్రబాబు, ఎమ్మెల్యే పులివర్తి.నాని సామాన్య కార్యకర్త నుండి నాయకుడు వరకు ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు విలువలు ఇస్తున్నారు అని ఎంపీటీసీ కొట్టి చంద్రశేఖర్ అన్నారు. ఆ విలువలు నచ్చి ఎమ్మెల్యే పులివర్తి.నాని చేస్తున్న కంటికి కనిపించే అభివృద్ధి పనులను చూసి నేను తెలుగుదేశం పార్టీలో చేరుతున్నాను అని ఎంపీటీసీ కొట్టే.చంద్రశేఖర్ తెలిపారు. పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని. కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...



## చంద్రగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన చైర్మన్‌గా గౌస్ బాషా, కమిటీ సభ్యులకు అధికారికంగా పదవీ బాధ్యతలు..!

- **నూతనంగా ఏర్పాటు చేసిన చైర్మన్,కార్యదర్శికార్యాలయాలను ప్రారంభించిన ఎమ్మెల్యే**
- **కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించిన ఎమ్మెల్యే పులివర్తి నాని ..**

ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి;

నియోజకవర్గ కేంద్రమైన చంద్రగిరిలోవ్యవసాయ మార్కెట్ యార్డ్ కునూతన చైర్మన్,కమిటీ సభ్యులుప్రమాణ స్వీకారం ను బుధవారంస్థానిక శాసనసభ్యులు పులివర్తినాని సమక్షంలోఅత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా పులివర్తి నాని వ్యవసాయమార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఎస్. గౌస్ భాష, కమిటీ సభ్యులు జరిపిటి వినోద్ కుమార్, భీమవరం కామేశ్వరి, చిక్కటపల్లి సిద్ధారెడ్డి, దేశి రెడ్డి రమణారెడ్డి, దోమ్మలపాటి శాంతి, జూటూరు అనంతలక్ష్మి, గుంతటి మురళి, కే. నాగరాజా, కే. రాణి, మోడుపల్లి మురుగేషన్, పి. మునిగీత, పసుపులేటి శాంతమ్మ, రమ్మిశెట్టి నాగేశ్వరి, తోట వెంకట రాయల్ చేత ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం వారుఎమ్మెల్యే పులివర్తి నానిని ఘనంగా శాలువా కప్పి, గజమాలతో సత్కరించి స్వాగతం పలికారు.అనంతరంఎమ్మెల్యే చేతుల మీదుగా నూతనంగా ఏర్పాటు చేసిన చైర్మన్, కార్యదర్శి కార్యాలయాలను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.ఎమ్మెల్యే సమక్షంలో చైర్మన్ గౌస్ బాషా మరియు కమిటీ సభ్యులు అధికారిక రిజిస్టర్?లో సంతకాలు చేశారు.బాధ్యతలు



చేపట్టిన నూతన చైర్మన్?ను, కమిటీ సభ్యులను ఎమ్మెల్యే శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన కమిటీకి పలు సూచనలు చేశారు.విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి, చైర్మన్ పదవికి వన్నె తేవాలని చైర్మన్ గౌస్ బాషా కు సూచించారు. చైర్మన్ మరియు సభ్యులు ఏకతాటిపై నడిచి, మార్కెట్ కమిటీకి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ ప్రమాణ స్వీకార వేడుకలలో నాయకులు రమేష్ రెడ్డి,గిరిధర్ రెడ్డి,సురేష్ రెడ్డి, ఎ జీ పల్లి బాల, కొందూరు ప్రవీణ్ రాయల్, సక్కురు ధనుంజయ రెడ్డి,రాజులు వినోద్ రెడ్డి, ఉగ్రాణంగురునాథం రెడ్డి,డిష్ గోపి,కే.శంకర్,కే.కే. మూర్తి, కె. వెంకట ముని,తపసి మురళి రెడ్డి,బడి సుధా యాదవ్, సతీష్,సునీల్,డాక్టర్ వాసు, తోపాటు అధికారులు, అనధికారులు,టీడీపీ,బీజేపీ, జనసేన, కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానికులు విశేషంగా పాల్గొన్నారు.

## మల్లయ్యపల్లి, మండపంపల్లి గ్రామాలలో అంగరంగ వైభవంగా నడివీధి గంగమ్మ జాతర..!

**-- అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించుకున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని..**



ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:

మన సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ పండుగలు జరుపుకోవాలని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. చంద్రగిరి మండలం, మల్లయ్యపల్లి, మండపంపల్లి గ్రామాలలో నడివీధి గంగమ్మ తల్లి జాతరను బుధవారం గ్రామస్తులందరూ ఏకమై భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ వేడుకలకు చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని జాతర నిర్వహిస్తున్న గ్రామాలకు చేరుకుని సంప్రదాయబద్ధంగా మేల తాళాలు, డప్పు వాయిద్యాలు మధ్య అమ్మవారికి పవిత్ర 'సారె'ను సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రామ పెద్దలు ఎమ్మెల్యేకి అమ్మవారి తీర్థప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలతో గ్రామ ప్రజలు ఆనందంగా ఉండాలని గ్రామ దేవతనువేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గంగమ్మ తల్లి జాతర కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో మహిళలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## మన సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవిస్తూ పండుగలను జరుపుకుందాం : చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి

తిరుపతి జిల్లా మల్లయ్యపల్లి, మండపంపల్లి గ్రామాలలో అంగరంగ వైభవంగా నడివీధి గంగమ్మ జాతర. ముందుగా గ్రామాలకు విచ్చేసిన ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన గ్రామ పెద్దలు, గ్రామస్థులు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి దర్శించుకున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి.నాని. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి.నాని మాట్లాడుతూ..పాడి పంటలతో గ్రామ ప్రజలు ఆనందంగా ఉండాలని గ్రామ దేవతను వేడుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మన సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ పండుగలు జరుపుకోవాలని తెలిపారు. చంద్రగిరి మండలం, మల్లయ్యపల్లి, మండపంపల్లి గ్రామాలలో నడివీధి గంగమ్మ తల్లి జాతర శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. గ్రామస్తులందరూ ఏకమై భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఈ వేడుకలకు చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి.నాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే నాని కి గ్రామస్థులు, కూటమి నాయకులు మరియు యువత ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళ హారతులతో ఎదురేగి స్వాగతించారు. అనంతరం సంప్రదాయబద్ధంగా ఎమ్మెల్యేకి తలపాగా చుట్టి మేల తాళాలు, డప్పు వాయిద్యాలు మధ్య టపాకాయలు కాలుస్తూ.. అమ్మవారికి పవిత్ర 'సారె'ను సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రామ పెద్దలు ఎమ్మెల్యేకి అమ్మవారి బండారును తీర్థ ప్రసాదాలను అందించారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా ఆయన మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గంగమ్మ తల్లి జాతర కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో మహిళలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు...



## స్విమ్స్ కార్మికులకు న్యాయం జరిగేది ఎప్పుడు?



**-హామీలు ఇచ్చారు... పరిష్కరించడం మరిచారు!**

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి

స్విమ్స్ కార్మికులు లక్ష్మీ శ్రీనివాస మాన్ పవర్ కార్పొరేషన్ ద్వారా స్విమ్స్ ఆసుపత్రిలో రిలీవర్లుగా..రాస్ విధానంలో పనిచేస్తున్న వారు గత నాలుగు సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని పదేపదే టిటిడి యాజమాన్యానికి, స్విమ్స్ యాజమాన్యానికి విన్నవించినా.. కార్మికుల పట్ల వివక్షత చూపుతూనే సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో నేడు స్విమ్స్ పద్మావతి ఆసుపత్రి నుంచి కార్మికులు ప్రదర్శనగా బయలుదేరి నినాదాలు చేస్తూ.."మా సమస్యలు పరిష్కరించాలి" అంటూ ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకుని దాదాపు గంటపాటు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించిన సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.సుబ్రమణ్యం, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎస్. జయచంద్ర, సీఐటీయూ నేతలు జి.బాలసుబ్రమణ్యం, ఆర్.లక్ష్మి, పి.బుజ్జి, ఎం. మాధవ కృష్ణ, పి. ముని రాజా, స్విమ్స్ కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. వేణుగోపాల్ తదితరులు ప్రసంగించారు. వీరు మాట్లాడుతూ..గత ఏడాది సుదీర్ఘ పోరాటం అనంతరం టిటిడి యాజమాన్యం, స్విమ్స్ యాజమాన్యం సంయుక్తంగా జోక్యం చేసుకొని ఆర్డీవో, ఏఎస్పీ సమక్షంలో కార్మికులతో చర్చలు జరిపారని తెలిపారు. ఆ సందర్భంగా మూడు నెలల వ్యవధిలో సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చి కార్మికులను నమ్మబలికి సమ్మెను విరమింప చేశారని గుర్తు చేశారు. మూడు నెలలు గడవాల్సిన చోట ఏడు నెలల సమయం దాటినా సమస్య పరిష్కారం కాకుండా కాలయాపన చేస్తున్నారని కార్మికులను విభజించి పాలించే కుట్రలు చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. ఈ కుట్రలను సీఐటీయూ సహించదని వాటిని తిప్పికొడతామని హెచ్చరించారు. స్విమ్స్ ఆసుపత్రి అత్యవసర విభాగం కావడంతో ప్రతి రోజూ వందలాది మంది రోగులు ఆసుపత్రికి వస్తున్న నేపథ్యంలో కార్మికులు ఓపిక పట్టుతున్నారని తెలిపారు. ఈ ఓపికను బలహీనతగా భావిస్తే రాబోయే రోజుల్లో జరిగే ఉద్యమాలకు టిటిడి స్విమ్స్ యాజమాన్యాలే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. సమ్మె సమయంలో పెట్టిన అన్ని డిమాండ్లు, సమ్మె కాలంలో కార్మికులు పెట్టిన అన్ని డిమాండ్లను యాజమాన్యం అప్పట్లో బేషరతుగా అంగీకరించిందని లేబర్ అధికారుల సమక్షంలోనూ అదే హామీ ఇచ్చిందని తెలిపారు. అందువల్ల ఆ డిమాండ్లన్నింటినీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి జి.రవి, అధ్యక్షులు వి.సూరి, కోశాధికారి మారి ముత్తు, నాయకులు గోపి, వెంకటేష్, కోటయ్య, జయమ్మ, కుమారి, మునికృష్ణ, మునేంద్ర, తదితరులు పాల్గొన్నారు...



## శ్రీరామకృష్ణ తీర్థ ముక్కోటి ఏర్పాట్లపై టీటీడీ అదనపు ఈవో సమీక్ష

ప్రజాభూమిప్రతినిధి – తిరుమల

తిరుమలలో ఫిబ్రవరి 1వ తేదిన జరగనున్న శ్రీరామకృష్ణ తీర్థ ముక్కోటి ఏర్పాట్లపై టిటిడి అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి బుధవారం తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ, తిరుమలలో జరిగే అతి ముఖ్యమైన తీర్థ ఉత్సవాలలో ఒకటైన రామకృష్ణతీర్థ ముక్కోటికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తుల కోసం షామియానా, రేడియో బ్రాడ్ కాస్టింగ్ ద్వారా ప్రకటనలు, డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. టీటీడీ భద్రతాసిబ్బంది, పోలీసులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం భద్రత, అన్నప్రసాదం, తాగునీరు, వైద్యం, ఆరోగ్యం, అటవీ విభాగాల ఏర్పాట్లపై సమీక్షించారు. పాపవినాశనం వద్ద భక్తులకు అన్నప్రసాదం పంపిణీకి అవసరమైన శ్రీవారి సేవకులను నియమించాలని కోరారు.అధిక బరువు, ఆస్తమా, గుండె సంబంధిత సమస్యలు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న యాత్రికులను, చిన్న పిల్లలను అనుమతించబోమని తెలియజేశారు. పాపవినాశనం వద్ద భక్తులను మెడికల్ స్క్రీనింగ్ చేసిన తర్వాతే తీర్థానికి అనుమతించాలని చెప్పారు. భక్తులకు అత్యవసర పరిస్థితిలో చికిత్స అందించేందుకు రెండు అంబులెన్సులు, 4 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రైవేట్ వాహనాలు, ద్విచక్ర వాహనాలను ఫిబ్రవరి 1వ తేదిన పాపవినాశనానికి అనుమతించని కారణంగా గోగర్భం డ్యామ్ పాయింట్ నుండి పాపవినాశనం వరకు యాత్రికులను తరలించేందుకు ఏపీఎస్ఆర్టీసీ నుండి బస్సులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిబ్రవరి 1వ తేదీ ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే యాత్రికులను ఈ తీర్థానికి అనుమతించనున్నట్లు తెలిపారు.





# ఫిబ్రవరి 2న ఉపాధి హామీ కూలీల సమస్యల పై జరిగే ధర్నాను జయప్రదం చేయండి - సిపిఐ

ప్రజాభూమి ప్రతినిధి - తొట్టంబేడు



తిరుపతి జిల్లా తొట్టంబేడు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కొనసాగించాలని రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా మండల కేంద్రంలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని తొట్టంబేడు పంచాయితీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జే.తులసి రాజన్ జిల్లా సహాయ కార్యదర్శి మించల శివకుమార్ లు కరపత్రాలు పంపిణీ చేసి ఉపాధి కూలీల కోసం జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునివ్వడం



జరిగింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2004లో ఎర్రజెండాల పోరాట ఫలితంగా ఉపాధి హామీ చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. ఆ పథకాన్ని పేరు మార్చడం దుర్మార్గ చర్య అని మండిపడ్డారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయటానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి వ్యవసాయ కూలీలు చెన్నా కారు రైతులు యువకులు వలస పోకుండా చేసినటువంటి పథకాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పై ఉందని సూచించడం జరిగింది. పని జరుగుతున్న ప్రదేశాలలో ఎటువంటి సదుపాయాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కూలీల సమస్యల పై జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రుద్రపాకు శ్రీనివాసులు, వ్యవసాయ కార్మికుల సంఘం నాయకులు మాసరుపు నరసింహారావు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కన్నయ్య, కూలీలు పార్వతి, సుహాసిని, పద్మావతి, ధనలక్ష్మి, చెన్నయ్య, ఈరాగవులు, కృష్ణమూర్తి, శాంతి, బుజ్జమ్మ, మునెమ్మ, తదితరులు పాల్గొన్నారు...

# శిక్షణలో ఉన్న పిల్లల పురోగతిపై ఛార్ట్ లు రూపొందించండి

### -టిటిడి జేఈవో (వైద్యం మరియు విద్య) డా. ఎ. శరత్

ప్రజాభూమిప్రతినిధి - తిరుపతి

టిటిడి ఆధ్వర్యంలోని శ్రీవేంకటేశ్వర శ్రవణం సంస్థలో శిక్షణ పొందుతున్న చిన్నారుల పురోగతి దశలపై ఛార్ట్ లు రూపొందించాలని టిటిడి జేఈవో (హెల్త్ అండ్ ఎడ్యుకేషన్) డా. ఎ. శరత్ అధికారులకు సూచించారు. శ్రవణం ప్రాంగణాన్ని బుధవారం అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, వినికిడి లోపం గల పిల్లలు శ్రవణంలో చేరగానే వీడియో రికార్డ్ చేసి, తదుపరి శిక్షణ, శిక్షణ అనంతరం వెలుపలికి వెళ్లే అంశాలను వీడియో తీసి పిల్లల సంరక్షకులకు ఇస్తే వారిలో మరింత ఆనందం కన్పిస్తుందని ఆయన అధికారులకు సూచించారు. 0 -- 5 వయసు పిల్లలకు శిక్షణలో వివిధ దశల పురోగతి కనిపించేలా శ్రవణం ప్రాంగణంలో బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.





శ్రీవారి దీవెనలతో శ్రవణం సంస్థ నడుస్తోందని వారికి ఆధునిక పద్ధతుల ద్వారా మరింత ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు, టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ సూచనలతో మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ముందుగా శ్రవణంలో పిల్లలకు శిక్షణ, ఏర్పాట్లు, సదుపాయాలను ఆయన పరిశీలించారు. శిక్షణలో ఉన్న పిల్లలతో ముచ్చటించారు. పిల్లలకు బోధిస్తున్న బోధనా పద్ధతులను దగ్గరుండి పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. మరింత సరళమైన పద్దతుల ద్వారా శిక్షణ ఇవ్వాలన్నారు. అనంతరం పిల్లల తల్లులతో సమావేశం నిర్వహించారు. శ్రవణంలో చేరాక పిల్లల మాటల ఉచ్ఛరణ, మాటలను అర్థం చేసుకునే సామర్థ్యంలో పురోగతి ఉందా అని తెలుసుకున్నారు. పిల్లలకు శిక్షణ చాలా బావుందని వారి తల్లులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులలో ఆధునిక వసతులు ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. డే స్కాలర్ పిల్లలకు మధ్యాహ్న భోజనం సదుపాయం, శిక్షణ పూర్తి అయ్యాక ఆధునిక వినికిడి పరికరాలు అందించే అంశం, మెరుగైన బోధనాంశాలు, బోధనా పద్ధతులు, స్టేషనరీ, స్టడీ మెటీరియల్, పాఠ్యాంశాలు తదితర అంశాలపై డిఈవో టి. వెంకట సునీల్ టిటిడి జేఈవోకు నివేదించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈలు వెంకటేశ్వర్లు, మనోహరం, అడిషనల్ హెల్త్ ఆఫీసర్ డా. సునీల్, శ్రవణం ప్రాజెక్ట్ ఏఈవో అమ్ములు, డిఈ సరస్వతి, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అటహాసంగా ప్రారంభమైన పుత్తూరు సిద్ధార్థలో సిల్వర్ జూబ్లీ వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి నారాయణవనం



పుత్తూరు సిద్ధార్థ ఇంజనీరింగ్ విద్యా సంస్థలు స్థాపించి (2001 ప్రారంభం) 25 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ తరుణంలో సిల్వర్ జూబ్లీ వేడుకలను బుధవారం కళాశాల చైర్మన్ అశోక రాజు ప్రారంభించారు. మొదటిరోజు జనవరి 28వ తేదీ బుధవారం ఫిబ్రవరి8వతేదీ వరకు 12 రోజులు సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంజనీరింగ్ ఇన్నోవేషన్ తదితర అంశాలతో సెలబ్రేషన్ ఉంటుందని అశోక్ రాజు తెలిపారు. మొదటిరోజు వేద పండితులచే సరస్వతి హోమం, గణపతి పూజ, సుదర్శన హోమాలు నిర్వహించి సిల్వర్ జూబ్లీ వేడుకలను ప్రారంభించారు. రెండవ రోజు వ్యర్థ వస్తువులు చే తయారు చేసిన శిల్పాలు, మోడల్స్ రోబో, హెలికాప్టర్ వంటి 65 రకాల మోడల్స్ ను ఆవిష్కరించి ఎగ్జిబిషన్ ద్వారా చూపించడం జరుగుతుందన్నారు. మూడవరోజు వివిధ డిపార్ట్మెంట్స్ వర్క్ షాప్స్, సెమినార్స్ నిర్వహిస్తారు. నాలుగో రోజు ప్రాజెక్ట్ ఎక్స్ పో ద్వారా అధునాతన సాంకేతిక విలువలతో కూడిన ప్రాజెక్టును షోకేస్ చేస్తారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రాజెక్టులకు బహుమతులు ప్రధానం చేస్తారు. ఐదో రోజు హ్యాక్ తాన్ 24 గంటల పాటు వివిధ సమస్యలకు పరిష్కారం కనుగొనడానికి 1750 నుండి ఎక్స్ పర్ట్స్ ఐదు రాష్ట్రాల నుండి విచ్చేస్తున్నారు.



ఆరవ రోజు డిపార్ట్మెంట్స్ అసోసియేషన్ నిర్వహించి వివిధ పోటీలలో గెలుపొందిన వారికి సర్టిఫికెట్స్ లు సీల్డ్ లు బహుకరిస్తారు. ఏడవ రోజు "సిద్ధార్థ క్యేస్ట్ 2026" నిర్వహించడంతోపాటు ఫైనల్ ఇయర్ విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహిస్తారు. ఎనిమిదవ రోజు ట్రెడిషనల్ డే సాంప్రదాయాల వస్త్రాలతో పాటు భారతీయ సాంప్రదాయాలకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. తొమ్మిదో రోజు పేరెంట్స్ డే జరుగుతామని పేరెంట్స్ కు వివిధ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేసి సాయంత్రం జొన్నవిత్తుల వెంకట్రామశాస్త్రి ద్వారా ప్రవచనాలు కార్యక్రమం ఏర్పాటు చేస్తారు. పదోవ రోజు స్పోర్ట్స్ డే నిర్వహించి గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రముఖ కథానాయక మీనాక్షి చౌదరి ద్వారా బహుమతులు ప్రధానం చేస్తారు. 11వ రోజు అలు మిని డే నిర్వహించి కళాశాలలో చదువుకున్న పాత విద్యార్థుల కలయిక మరియు వారి అనుభవాన్ని ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు సెమినార్ నిర్వహిస్తారు. దీనికి ప్రముఖ హీరోయిన్ నిధి అగర్వాల్ విచ్చేసి బహుమతి ప్రధాన కార్యక్రమం నిర్వహిస్తారు. 12వ రోజు మెయిన్ సెలబ్రేషన్ కు అతిథిగా ప్రముఖ కథానాయక శ్రీ లీల మరియు ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ మ్యూజికల్ కాన్ సెట్ మరియు హీరో తేజ సజ్జా విచ్చేసి విద్యార్థులను వివిధ కార్యక్రమాల ద్వారా అలరిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ అశోక రాజు మాట్లాడుతూ విద్యార్థులు సిల్వర్ జూబ్లీ వేడుకలను ఆస్వాదిస్తూ సంతోషంతోపాటు సాంకేతిక నైపుణ్యాన్ని అవలంబించుకుంటారని ఆశిస్తూ సిల్వర్ జూబ్లీ లేషన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అశోక రాజు, వైస్ చైర్మన్ శ్రీమతి ఇందిరావేణి వారి కుమార్తె చాందిని, ప్రిన్సిపాల్స్ మధు, జనార్దన్ రాజు, హెచ్ ఓడిలు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ఎమ్మెల్యేల రాసలీలలపై మండిపడ్డ వైఎస్సార్‌సీపీ

- జాతీయ రహదారిపై ధర్నా, రాస్తారోకో
- ప్రజా కూటమి కాదు. కామ కూటమి - మాజీ మంత్రి ఆర్కేరోజా
- కీచక ఎమ్మెల్యేను శిక్షించి.. బాధిత ఎమ్మెల్యేకు న్యాయం చెయ్యాలి - భూమన



ప్రజాభూమిప్రతినిధి - నగరి



కూటమి ఎమ్మెల్యేల అశ్లీల, అనైతిక చర్యలకు నిరసనగా నగరిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం జాతీయ రహదారిపై బైటాయించి ధర్నా, రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఆర్కే రోజా మాట్లాడుతూ, మహిళలపై నేరాలు చేస్తున్న కీచక ఎమ్మెల్యేలను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రజల ఓటుతో గెలిచిన ఎమ్మెల్యేలే మహిళల మాన ప్రాణాలతో ఆటలాడుతుంటే ప్రభుత్వం ఏంచేస్తుందని ప్రశ్నించారు. మహిళలకు రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వమే నేరస్తులను కాపాడే విధంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేకుండా పోయిందని, అన్యాయం జరిగితే న్యాయం చేయలేని దుస్థితికి రాష్ట్ర ప్రభుత్వం చేరుకుందని విమర్శించారు. ప్రస్తుతం పాలనలో ఉన్నది ప్రజాకూటమి కాదని కామకూటమి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జనసేన కామసేగా కామాంధుల సేనగా మారిందన్నారు. క్యారెక్టర్ లేనివారిని పెట్టుకొని ఆయన రాజకీయాలు చేస్తున్నాడన్నారు. మహిళ హోంమంత్రిగా ఉండి.. మహిళలకు సంక్షేమం, భద్రేతలేదన్నారు. దళిత మహిళకు అన్యాయం జరుగుతుంటే ఆయన ఏం చేస్తున్నారన్నారు. బాధ్యత వహించి రాష్ట్ర హోం మంత్రి, ఉప ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రి తమ పదవులకు రాజీనామా చేయాలన్నారు. రైల్వే కోడూరు ఎమ్మెల్యేని సస్పెండ్ చేయాలని, బాధితురాలికి న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు. ఇలాంటి కీచక ఎమ్మెల్యేలను కొనసాగించడం రాష్ట్రానికి అవమానమని, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. కార్యకర్తలు బలం లేని పార్టీ జనసేన, ప్యాకేజీ ఇస్తే సైబరాబాద్‌లో కూర్చున్నాడన్నారు, ప్రజలకు ఏమి చేయడం లేదన్నారు. నైతిక బాధ్యత వహించి పవన్‌కళ్యాణ్ రాజీనామా చెయ్యాలన్నారు. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ జగనన్న పాలనలో మహారాణుల్లా ఉన్న మహిళలు నేడు కామాంధుల భారిన పడుతున్నారన్నారు. వారికి రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వానికి చెందిన ఎమ్మెల్యేలే కీచకులుగా ప్రవర్తిస్తున్నారన్నారు. రెండేళ్ల పాలనలోనే మహిళలు అభద్రతా భావానికి లోనౌతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ రెడ్డెప్పరెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు రాహుల్ రెడ్డి, నగరి, పుత్తూరు మున్సిపల్ చైర్మన్‌లు, వైస్‌చైర్మన్లు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, రాష్ట్ర, జిల్లా, నియోజక, మండల కమిటీ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# విద్యాశక్తి కార్యక్రమం పరిశీలించిన ఎంఈఓ మునిసుబ్రహ్మణ్యం

ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న విద్యాశక్తి కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి ఏ.ముని సుబ్రహ్మణ్యం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన తరగతుల్లో జరుగుతున్న బోధనా విధానాలు, విద్యాశక్తి కార్యక్రమం అమలు తీరు, విద్యార్థుల అభ్యాస స్థాయిని పరిశీలించారు. ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యాశక్తి కార్యక్రమం ద్వారా విద్యార్థుల నేర్పు మరింత మెరుగుపడేలా కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు పాఠ్యాంశాలపై స్పష్టమైన అవగాహన కలిగేలా బోధన జరగాలని ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యాశక్తి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు...

# రైతే రాజు అన్నమాటను నిజం చేస్తూ.. కూటమి ప్రభుత్వం పరిపాలన

**మన ప్రభుత్వం రైతాంగానికి అన్ని రకాలుగా చేయూతను అందిస్తుంది.**
**ఎమ్మెల్యే పులివర్తి.నాని**

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి



తిరుపతి జిల్లా చంద్రగిరి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం, కార్యాలయం ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని. ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికిన జిల్లా, మండల స్థాయి అధికారులు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్, కమిటీ సభ్యులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు. అనంతరం నూతన కార్యాలయంను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి కమిటీ సభ్యులు చేత ప్రమాణ స్వీకారం చేయించిన ఎమ్మెల్యే పులివర్తి నాని. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# టీటీడీకి రూ.10 లక్షలు విరాళం

ప్రజాభూమిప్రతినిధి - తిరుమల



గుంటూరుకు చెందిన ఏఎస్ఆర్ కన్వెన్షన్ సంస్థ బుధవారం ఉదయం టీటీడీ శ్రీబాలాజీ ఆరోగ్య వరప్రసాదిని పథకానికి రూ.10 లక్షలు విరాళంగా అందించింది. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులు తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు.

# ఏళ్ల తరబడి సాగులో ఉన్న దళితులకు వెంటనే పట్టాలు ఇవ్వాలి

- రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ధనంజయలు
- సాగు భూములను పరిశీలించిన తహసిల్దార్
- డి.లక్ష్మీనారాయణ

ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలం నెలవాయి గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూముల్లో దళితులు గత కొన్ని సంవత్సరాలకు పైగా సాగు చేస్తున్న భూములను మండల తహసిల్దార్ పరిశీలించారు. ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో సాగులో ఉన్న రైతులు ఇచ్చిన అర్జీల మేరకు తహసిల్దార్ డి.లక్ష్మీనారాయణ, ఈ పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ధనంజయలు మాట్లాడుతూ.. నెలవాయి గ్రామానికి చెందిన దళితులు తరతరాలుగా ప్రభుత్వ భూముల్లో సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి దళిత రైతుకు వెంటనే పట్టాలు మంజూరు చేయాలని తహసిల్దార్‌ను విజ్ఞప్తి చేశారు. భూములను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన తహసిల్దార్, లక్ష్మీనారాయణ. ఈ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి దళిత రైతులకు పట్టాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ధనంజయలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన దళిత రైతులు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు...

# ముప్పాల కుప్పయ్య పార్దేహానికి పార్టీ జెండా కప్పి పూలమాల వేసి నివాళులర్పించిన:ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి :తొట్టంబేడు



మండల కేంద్రంలోని గుర్రప్పనాయుడు కండ్రిగ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు, నాన్న స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణ రెడ్డి కి ,బాబాయ్ హరినాథ్ రెడ్డి కి అత్యంత సన్నిహితులు, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడిన బలమైన నిబద్ధత గల నాయకులు ముప్పాల కుప్పయ్య ఇటీవల స్వర్గస్థులవ్వడం మనందరికీ తీరని లోటు. వెంటనే బొజ్జల సుధీర్ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి, కుప్పయ్య భౌతిక కాయంపై పార్టీ జెండాను కప్పి, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఇలాంటి విలువలు కలిగిన ముఖ్య నాయకులను కోల్పోవడం నిజంగా బాధాకరమైన విషయం. ఈ కష్టకాలంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మా కుటుంబం ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చాడు ఈ కార్యక్రమంలో తొట్టంబేడుమండల అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజు నాయుడు టిడిపి సీనియర్ నాయకుడు లెక్కల మురళి నాయడు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అనుపల్లెలో వైభవంగా ఓం శక్తి అమ్మవారి గ్రామోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

మండలంలోని అనుపల్లి గ్రామంలో శక్తి స్వరూపిణి ఓం శక్తి అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం వైభవంగా జరిగింది. గురువారం తెల్లవారుజామున ఓం శక్తి మాలధరణ భక్తులు



గ్రామ దేవత అయిన సత్తెమ్మ ఆలయం వద్ద అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పీఠంపై అదృష్టంపజేసి పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలు, వివిధ పుష్పాలతో విశేషంగా అలంకరించారు. అనంతరం ఓం శక్తి మాల ధారణ భక్తులు అమ్మవారికి ధూప దీప నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, ఓం శక్తి నామస్మరణల నడుమ గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవంలో భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవారికి కర్పూర హారతులు ఇచ్చి మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

గురువారం 29 జనవరి 2025

# ఆలయ చరిత్రలో మహారధం ఏర్పాటు మరువరానిది

## -కన్నుల పండుగగా మహారధ ప్రతిష్ట కుంబాభిషేకం





ప్రజాభూమి ప్రతినిధి, నాగలాపురం

తిరుపతి జిల్లా సత్యవేడు సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లిలో ప్రదోష క్షేత్రంగా భాసిల్లుతున్న శ్రీ సర్వమంగళ సమేత శ్రీపల్లికొండేశ్వర స్వామిఆలయంలో నూతన మహారథ ఏర్పాటు, ప్రతిష్ట, మహా కుంభాభిషేకం మరపురాని ఘట్టం. మహారదం ఏర్పాటుతో సురుటుపల్లి ఆలయానికి మాడ వీధులు ఏర్పడ్డాయి. ఇది ఆలయ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది. శ్రీ పల్లి కొండేశ్వరాలయ ప్రాంగణంలో బుధవారం మహారద ప్రతిష్ట( కుంభాభిషేకం) కన్నుల పండుగగా జరిగింది. ఆలయ ధర్మకర్తల మండల చైర్మన్ పద్మనాభరాజు ఆధ్వర్యంలో కార్యనిర్వణాధికారి లత పర్యవేక్షణలో నూతనంగా తయారుచేసిన మహారథానికి ప్రతిష్టతో పాటు కుంభాభిషేకం వైభవోపేతంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాడవీధుల సిమెంటు రోడ్డు నిర్మాణానికి విరాళం అందించిన దాతలు టిడిపి నియోజకవర్గ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి దంపతులు, పిచ్చాటూరుకు చెందిన వ్యాపారవేత్త మునిశేఖర్ నాయుడు, అలాగే మహారథ తయారీకి, షెడ్డు నిర్మాణానికి భారీ వాస్తవ్యులు బింగిమల్లసుగుణ, బింగిమళ్ళ సురేష్ దంపతులు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో అర్చకులు కార్తికేసన్ ఆధ్వర్యంలో పదిమంది రుత్వికులు రెండు కాల యాగశాల పూజలను





రథ అర్చన, విశేషద్రవ్యాహుతి, ఆలయ గంటలకు మహా పూర్ణాహుతి, కలశాలు విరాళం అందించిన శ్రీకాళహస్తి బుధవారం ఉదయం ఆలయ ప్రధాన నిర్వహించిన తర్వాత మండప ఆరాధన, ప్రదక్షిణ కార్యక్రమాలు జరిగాయి. 9 ఆలయ ప్రదక్షిణ అనంతరం వేలాది మంది భక్తుల ఓం నమశ్శివాయ శివ పంచాక్షరి మార్మోగుతుండగా మంగళ వాయిద్యాలు మధ్య మహారథ కలశానికి రుత్వికులు వివిధ పరిమళ పుష్పాలతో విశేష పూజలు జరిపి కుంభాభిషేకం నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ పద్మనాభ రాజు ఆధ్వర్యంలో దాతలు కూరపాటి శంకర్ రెడ్డి,ముని శేఖర్ నాయుడు,మహారథ దాత బింగిమల్ల సుగుణ,బింగిమల్ల సురేష్ దంపతులకు ఆలయ మర్యాదలతో కండువా కప్పి అర్చకులు ఆశీర్వచనాలు పలికారు. చైర్మన్ పద్మనాభరాజు మాట్లాడుతూ ఆలయ చరిత్రలో మహారథ ప్రతిష్ట చరిత్రలో నిలిచిపోతుంది అన్నారు. ఇది తన హయాంలో జరగడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను అన్నారు. శ్రీమరగధాంబిక వాల్మీకేశ్వరస్వామి ఆశీస్సులతో ఇంకా ఆలయాన్ని అభివృద్ధి చేయాలన్నదే తన తపన అన్నారు. అనంతరం కలశాలతో ఆలయం అంతర్భాగాన ప్రదక్షణ చేసి ధ్వజ స్తంభానికి పూజలు చేశారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత మహారథంలో శ్రీమరగదాంబిక సమేత వాల్మీకేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను ఉంచి వివిధ పుష్పాలతో అలంకరించి దీప ఆరాధన చేశారు. తదనంతరం సత్యవేడు మండలం వెంకట రాజుల కండ్రిగ చెందిన 30 మంది కళాకారుల కోలాట ప్రదర్శన ముందుకు సాగగా ముఖ్య అతిథులు, వేలాదిమంది భక్తులు ఓం నమశ్శివాయ,ఓం నమశ్శివాయ అంటూ మాడ వీధుల గుండా మహా రథాన్ని లాగడంతో గ్రామ భక్తులు స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు. మహారథ కుంభాభిషేకాన్ని పురస్కరించుకొని భక్తులందరికీ తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. నిత్య అన్నదాన భవనంలో భక్తులందరికీ అన్న ప్రసాదం వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు హంస,శ్రీనివాసులు, జయంతి,దేవి,కవిత ,నెల్సన్ మండేల,హేమంత్ కుమార్,నాగభూషణమ్మ,మాజీ ఆలయ చైర్మన్లు ఏవీఎం బాలాజీ రెడ్డి,అపరంజి రాజు,టిడిపి నాయకులు లోకయ్య రెడ్డి,మోహన్ రెడ్డి, టి. జె ప్రణీత్ రెడ్డి, శ్రీనివాసులు యాదవ్,ఎండి కుమార్,శ్యాము వేలు,రుద్రయ్య,మునుస్వామి యాదవ్, జయ చంద్ర నాయుడు, చిన్నా, ప్రకాష్ నాయుడు,దొరబాబు పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**పటిష్ట బందోబస్తు మధ్య మహారద కుంబాభిషేకం :** సురుటుపల్లి ఆలయంలో బుధవారం జరిగిన మహారాధ కుంభాభిషేకం పటిష్ట బందోబస్తు మధ్య కొనసాగింది. సత్యవేడు సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి ఆధ్వర్యంలో సత్యవేడు, వరదయ్యపాలెం, నాగలాపురం ఎస్ఐలు సాయినాథ్ చౌదరి, మల్లికార్జున, సునీల్ తదితరుల పోలీస్ బృందం బందోబస్తు పర్యవేక్షించారు. ఆలయ ప్రాంగణంలోనూ, మెయిన్ రోడ్డు వద్ద పోలీసులు ఎప్పటికప్పుడు ట్రాఫిక్ ను నియంత్రించారు. అలాగే మహారథ కుంభాభిషేక ప్రాంతంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవడంతో ప్రశాంతంగా కుంభాభిషేకం ముగిసింది.

# ప్రస్తుత ప్రభుత్వం అబద్దాలతో కట్టిన మేడ ఎక్కువ కాలం నిలబడదు

- బేదాభిప్రాయాలు పక్కన పెట్టండి కలిసిగట్టుగా పనిచేయండి
- నగరిలో ఆర్కే రోజానే పోటీ చేస్తుంది
- జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డి



ప్రజాభూమిప్రతినిధి - నగరి

బేదాభిప్రాయాలు పక్కన పెట్టి కలసికట్టుగా పనిచేయాలని జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఏజేఎస్ కళ్యాణ మండపంలో నిర్వహించిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరిలో ఆర్కే రోజానే వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తుందని పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డితో కలిసి చర్చించడం జరిగిందన్నారు. ఇందులో ఎవరికీ సందేహం అక్కర్లేదన్నారు. ఇది రోజమ్మను వ్యతిరేకించే వాళ్లకు చెవిలో సీసం పోసినట్లుంటుందన్నారు. రోజమ్మ లాంటి వ్యక్తిని బలోపేతం చేయడం, గెలిపించుకోవడం మనం బాధ్యతన్నారు. ఎన్నికల్లో అలవికాని హామీలు ఇచ్చి చంద్రబాబు చేసిన మోసం అందరికీ తెలుసున్నారు. చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలే అన్నారు. పరకామణి అబద్ధమే, నెయ్యి అబద్ధమే, సూపర్ సిక్స్ అబద్ధమే అన్నారు. వాటిని కప్పిపుచ్చడానికి టీడీపీకి ఉంపుడుగత్తే పత్రికలు, మాధ్యమాలు ఉన్నాయన్నారు. ఆ అబద్ధాలు ఎల్లకాలం సాగవన్నారు. కేసులకు భయపడే వాళ్ళు ఎవరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో లేరన్నారు. పార్టీని బలోపేతం చేసుకొని జగన్ మోహన్ రెడ్డిని సీఎం చేసుకోవాలని ప్రతి కార్యకర్త ముందుకు వస్తున్నారన్నారు.

**నగరిని నాలుగుసార్లు టీడీపీ శూన్యంలోకి తోసింది - మాజీ మంత్రి ఆర్కేరోజా**

నగరిని నాలుగుసార్లు టీడీపీ శూన్యంలోకి తోసిందన్నారు. ఆ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. నగరిలో అభివృద్ధి జరిగిందంటే అది వైఎస్సార్, జగనన్న పాలనలలోనే అన్నారు. అయితే ఆ అభివృద్ధిని మనం చెప్పుకోలేక పోయామన్నారు. నడిచేది ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం కాదని ఈవీఎం ప్రభుత్వమని అన్నారు. నగరిలో సీఎం సభ సాక్షిగా జనస్పందనతో ఇది నిరూపితమైందన్నారు. శ్రీనేత కార్మికులుకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అన్నారని జీవో ఇచ్చి రెండేళ్లు అవుతున్నా ఇప్పటికీ అమలుకు నోచుకోలేదన్నారు. 40వేల మంది మామిడి రైతులకు 380 కోట్లు బకాయిలు ఇప్పటికీ ఇవ్వలేదన్నారు. సీఎం చంద్రబాబుకు, లోకేష్కు దోచుకొని ఫారిన్లో దాచుకోవడానికే సరిపోతోందన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన ఎమ్మెల్యేలనే అదుపులో పెట్టలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో అరాచకాలు పెరిగిపోయిందన్నారు. తెలుగుదేశం పార్టీకి భవిష్యత్ లేకుండా చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మళ్లీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావ డం, జగనన్న ముఖ్యమం త్రి కావడం ఖాయమన్నా రు. 80 మంది సైనికుల్ని ప్రతి గ్రామంలో తయారు చేసుకోవాలని నాయకులకు సూచించారు. కమిట్మెం ట్తో పార్టీకి పనిచేసిన వారికి భవిష్యత్ ఉం టుందన్నారు. పార్టీలో పదవులు అనుభవించి మరోపార్టీకి వెళ్ళిన వారి నితిరిగి పార్టీలోకి రానివ్వ డం జరగదన్నారు.





**గ్రామస్థాయి కమిటీలు వేసి బలోపేతం చేస్తున్నాం**

గ్రామస్థాయి కమిటీలు వేసి బలోపేతం చేస్తున్నామని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన వారికి గుర్తింపు ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరినీ కలుపుకుపోవాలన్నారు. రాష్ట్రంలో కీచక, అరాచక పాలన సాగుతోందన్నారు. జగనన్నకోసం, జనం కోసం నిరంతరం కష్టపడే నాయకురాలు రోజమ్మ అన్నారు. అందరూ ఆమెకు అండగా నిలిచి మళ్ళీ ఎమ్మెల్యే చేసుకోవాలన్నారు.

**కార్యకర్తలే పార్టీకి పునాదులు**

కార్యకర్తలే పార్టీకి పునాదులని మాజీ ఎంపీ రెడ్డెప్ప అన్నారు. పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీసే చేయరాదన్నారు. కలసికట్టుగా పార్టీని పటిష్ఠం చేసుకుందాం అన్నారు. ఎప్పుడైనా ఎన్నికలు రావొచ్చని పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు రాహుల్ రెడ్డి, నగరి, పుత్తూరు మున్సిపల్ చైర్మన్లు నీలమేఘం, హరి, వైస్‌చైర్మన్ జయప్రకాష్, ఎంపీపీలు భార్గవి, మునివేలు, మున్సిపల్ అధ్యక్షులు రమేష్‌రెడ్డి, ఏకాంబరం, మండలాల తిరుమలరెడ్డి, అన్నాలోకనాథం, వేణురాజు, శివరాజు, సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర లీగల్ సెల్ జనరల్ సెక్రటరీ రవీంద్ర, రాష్ట్ర పంచాయతరాజ్ ప్రధనకార్యదర్శి గోవర్ధన్‌నాయుడు, రాష్ట్ర రైతువిభాగ కార్యదర్శి శేఖర్‌రెడ్డి, రాష్ట్ర ప్రచారవిభాగ కార్యదర్శి శేఖర్‌రాజు, రాష్ట్ర యువత విభాగ కార్యదర్శి గాంధీ, రాష్ట్ర ఎస్సీసెల్ కార్యదర్శి శ్యామ్‌లాల్, రాష్ట్ర మహిళా విభాగ కార్యదర్శి మేరీ జయరాం, రాష్ట్ర వాణిజ్యవిభాగ కార్యదర్శి మోహన్‌రెడ్డి, రాష్ట్ర ఎస్సీమాదిగ విభాగ కార్యదర్శి గంగాధరం, జిల్లాపార్టీ ఉపాధ్యక్షుడు బీడీ భాస్కర్, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, రాష్ట్ర, జిల్లా, నియోజక, మండల కమిటీ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో టీటీడీ ఆలయాల అభివృద్ధిని సమీక్షించండి

- టిటిడి ఈఓ, జేఈఓ లకు ఎమ్మెల్యే ఆదిమూలం వినతి
- కొత్తగా భాద్యతలు స్వీకరించిన జేఈఓ శరత్ కుమార్ కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు



ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం

సత్యవేడు నియోజకవర్గంలోని టిటిడి ఆలయాల అభివృద్ధిని సమీక్షించాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం టిటిడి ఈఓ అశోక్ సింఘాల్, జేఈఓ శరత్ కుమార్ లను కోరారు. బుధవారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తిరుపతి లోని టీటీడీ అడ్మినిస్ట్రేటివ్ భవనానికి చేరుకొని కొత్తగా భాద్యతలు స్వీకరించిన జేఈఓ శరత్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలుసుకొని శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణవనం, నాగలాపురంలలో టిటిడి ఆలయాలు ఉన్నాయని, సత్యవేడులో టిటిడి కల్యాణ మండపం నిర్మాణంలో ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. అలాగే కేవిబి పురం లో కొత్తగా టిటిడి కల్యాణ మండపం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, అలాగే నియోజకవర్గంలో పర్యటించి ఆలయాలను సందర్శించాలని ఎమ్మెల్యే ఆదిమూలం జేఈఓ శరత్ కుమార్ ను ఆహ్వానించారు. ఈఓ కార్యాలయంలో అందుబాటులో లేకపోవడంతో ఫోన్ ద్వారా ఆయనతో ఎమ్మెల్యే మాట్లాడి నియోజకవర్గానికి ఆహ్వానించారు. తన వినతులకు ఈఓ, జేఈఓలు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.

# మురికి ప్రాంతంగా గూడూరు ఆర్టీసీ

## అసౌకర్యాలతో ప్రయాణికులకు ఇబ్బంది





ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు టౌన్

ఏ గవర్నమెంట్ వచ్చినా ప్రజలకి ఇబ్బందులు తప్పవని మరొకసారి గుర్తు చేసుకోవాల్సిన పరిస్థితి ఆంధ్రప్రదేశ్ నెల్లూరు జిల్లా గూడూరు ఆర్టీసీ పరిస్థితి. కుంభ వర్షాలతో చెరువు నిండితే అప్పుడు ఏర్పడే ఆర్టీసీలో నీరు ఇప్పుడు వర్షం లేకున్నా ఎనీ టైం ఏ కాలమైనా సరే నేను నిండే ఉంటాను అంటున్న గూడూరు ఆర్టీసీ. చుట్టు పక్కల శుభ్రం లేక మురికి ప్రాంతంగా మారిన ఆర్టీసీ. సరైన సౌకర్యం లేక ప్రయాణికులకు ఇబ్బంది. ఆర్టీసీ బస్టాండు భవనము స్లాబ్ పెచ్చులు పెచ్చులుగా ఊడిపోయి కరెంటు వైర్ల తో సహా ఎలా పడితే అలా కట్టయ్యి జాయింట్లతో వేసి ఏ విధంగా దారుణ స్థితిలో ఉందో ఆర్టీసీ గూడూరు నియోజకవర్గ ప్రజలందరికీ తెలియనిది ఏమీ కాదు. కొరియర్ మరియు పార్సెల్ రవాణా కార్యాలయము ఎంత అందంగా చూడటానికి రెండు కళ్ళు సరిపోవడం లేదు. ఏ గవర్నమెంట్ వచ్చినా కూడా ఇటువంటి సమస్యలు పట్టించుకోరు అన్నది మరొకసారి రుజువైందంటూ ప్రజల ఆవేదన చెందుతున్నారు...

# చంద్రగిరి మార్కెట్కమిటీ డైరెక్టర్ లు గా ప్రమాణస్వీకారం చేసిన కుంభానాగరాజు,పసుపులేటి శాంతమ్మ



ప్రజాభూమి ప్రతినిధి:యర్రావారిపాలెం

యర్రావారిపాలెం మండలం నుంచి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆశీస్సులతో బుధవారం చంద్రగిరి మార్కెట్ కమిటీ డైరక్ట్ ర్ లుగా కుంభానాగరాజు, పసుపులేటి శాంతమ్మ చంద్రగిరి మార్కెట్ ఆవరణం లో ప్రమాణస్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండలపార్టీ అధ్యక్షులు దేశిరెడ్డిరఘునాధ, ప్రధానకార్యదర్శి మహేష్ నాయుడుకేశవనాయుడు, హరిచంద్ర,మురళి, గోపి, వెంకటేష్, అశోక్ రెడ్డి, నిరంజన్, బాలకృష్ణమనాయుడు,చిన్నపరెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. మార్కెట్ డైరక్ట్ ర్ లు తమకు పదవులు రావడానికి కారణం ఐ న ఎమ్మెల్యేపులివర్తి నానిగారికి,తమకు సహకారం అందించిన మండల నాయకులకు నాగరాజు, శాంతమ్మ భర్త మాజీ సర్పంచ్ రెడ్డప్ప హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తా -ఎమ్మెల్యే నెలవల.విజయశ్రీ

ప్రజాభూమి ప్రతినిధి - సూళ్లూరుపేట టౌన్

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. బుధవారం సూళ్లూరుపేట పట్టణంలో నిర్వహించిన మార్నింగ్ విత్ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా స్థానిక సాయి నగర్, సరసమ్మ కట్ట ప్రాంతాల్లో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పర్యటించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా ప్రాంతాల్లో డ్రైనేజీ కాలువలను పునరుద్ధరించి పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..సాయి నగర్, సరసమ్మ కట్ట ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరిగా పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు...



# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ

## చదువుతో పాటు క్రీడలు అవసరం

## రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఆదవరం నాగూరయ్య




ప్రజాభూమి ప్రతినిధి - నాయుడుపేట టౌన్

శారీరక దృఢత్వాన్ని పెంచి చురుకుదనం ఏకాగ్రత లాంటివి క్రీడల ద్వారా లభిస్తాయని నాయుడుపేట రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఆదవరం. నాగురయ్య అన్నారు. నాయుడుపేట పట్టణంలోని టంగుటూరి ప్రకాశం పంతులు ప్రాథమిక పాఠశాలలో బుధవారం లక్ష్మీనారాయణ సహకారంతో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సుమారు వంద మంది విద్యార్థులకు క్రికెట్ కిట్స్, క్లిప్పింగ్ కిట్స్ బాల్ బ్యాట్మెంటన్ కిట్స్ రింగ్ బాల్ కిట్స్ వంటి క్రీడా వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాగురయ్య మాట్లాడుతూ..విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరం అన్నారు. క్రీడల ద్వారా చురుకుధనం, ఏకాగ్రత, శరీర దృఢత్వం వస్తుందని చదువులో రాణించడం సులభం అవుతుందని క్రీడల ద్వారా వచ్చే ప్రయోజనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సెక్రటరీ సుబ్రహ్మణ్యం, ఎలెక్ట్ అసిస్టెంట్ గవర్నర్ జయరాజు గోపాల్, రోటరీ క్లబ్ సిఎస్ఆర్ ప్రెసిడెంట్ ఎం.రామచంద్ర రెడ్డి, రొటీరియన్స్ చంద్రశేఖర్, ప్రమీల దేవి, కుసుమకుమారి, సిహెచ్.శశిధర్, శ్రీనివాసులు, పిడి ఉదయ్ శంకర్, పి.హరి బాబు, ముని మోహన, చంద్రారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు...

# ప్రభుత్వ భూమి కబ్జా

## లక్షలు విలువ చేసే భూమి ని రాత్రికి రాత్రే చదును చేసిన వైనం -పట్టించుకోని అధికారులు



ప్రజాభూమి ప్రతినిధి - వెంకటగిరి టౌన్

తిరుపతి జిల్లా వెంకటగిరి మండలం లోని పారవోలు పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 1లో ఉన్న 4 ఎకరాలు ఆడవీ పోరంబోకు భూమి కబ్జాకు గురైంది. అధికార పార్టీ నేత అండదండలు తో ఆక్రమణ దారులు రాత్రికి రాత్రే చదును చేసి దుక్కి దున్నారు. అక్రమణకు గురైన భూమి వెంకటగిరి పట్టణం నుండి పారవోలు కు వెళ్లే రోడ్డు మార్గంలో కొత్తూరు కు సమీపంలో ఉండడం తో లక్షలు విలువ పలుకుతుంది. ఇటీవల పారవోలు కు చెందిన యువకులు సంక్రాతి సంబరాల్లో భాగంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించేందుకు చదును చేసినట్లు తెలుస్తుంది, రోడ్డు కు సమీపంలో ఖాళీ గా కనిపించడం తో కన్నేసిన అధికార పార్టీ నేతలు గత రెండ్రోజులు గా రాత్రికి రాత్రే ట్రాక్టర్ లతో దుక్కిలు చేశారు. లక్షలు విలువ చేసే భూమి కళ్ళేదుటే అక్రమణకు గురైన అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. ఉన్నతాధికారులు స్పందించి ఆక్రమణ లను తొలగించి ప్రభు త్వ భూమి ని కాపాడాలని పలువురు కోరుతున్నారు.

# విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించిన చిట్టమూరు ఎస్సై కె నాగరాజు

ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు





చిట్టమూరు మండలంలోని మెట్టు హై స్కూల్ లో బుధవారం స్థానిక ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలు,మరియు పలు జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులందరూ చదువు పైన పూర్తిగా నిగా ఉంచాలని మన భవిష్యత్తును మార్చేది చదువుతోపాటు క్రమశిక్షణ మాత్రమే అని అలానే క్రీడల్లో కూడా పట్టుండాలని ఇటు తల్లిదండ్రులు అటు ఉపాధ్యాయులు మన బంగారు భవిష్యత్తుకి మార్గాన్ని చూపే భగవంతులని నేటి సమాజంలో కంప్యూటర్ నాలెడ్జ్ ని లీడ్ చెయ్యాలి అంటే చదువు ఒక్కటే దానికి దీటైన ఆయుధమని అన్నారు. అలానే రోడ్డు భద్రతపై అవగాహన రోడ్డుపై వెళ్తున్నప్పుడు వాహనాలకు దూరంగా క్యూ లైన్ పాటించి రోడ్డుకి లెఫ్ట్ సైడ్ మాత్రమే నడుచుకు వెళ్లాలని వాహనాల ఇండికేషలను అవగాహన కలిగి ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకొని గమ్యాన్ని చేరాలని అన్నారు. అలానే మగ పిల్లలు మద్యపానానికి, ధూమపానానికి దూరంగా ఉండాలని వాటికి దగ్గరగా ఉన్న పెద్దవారితో దూరంగా ఉండాలని వీలైతే తల్లిదండ్రులకు కుటుంబ పనిలో సహాయంగా తోడునీడగా ఉండాలని అలానే సెల్ఫోన్లో వచ్చేటువంటి మెసేజ్లకు, సైబర్ నెరగాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎవరు కూడా ఊరికే డబ్బులు ఇవ్వరని దీని గ్రహించి జాగ్రత్త వహించాలని ముఖ్యంగా ఆడపిల్లలు విద్య అంటే ఒక అమ్మాయి మాత్రమే కాదు ఒక కుటుంబాన్ని, ఒక సమాజాన్ని వెలిగించే శక్తి అని సూచించారు. అలానే సంరక్షణ చట్టం, బాలలపై లైంగిక నేరాల వేధింపులు కు నిరోధక చట్టం వంటి నిబంధనలు బాలికల రక్షణకు బలమైన ఆయుధాలుగా నిలుస్తున్నాయని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో టోల్ ఫ్రీ నెంబర్112 లేదా 1091కి కాల్ చేసి ఆడబిడ్డ రక్షణకి కొన్ని చట్టాలు ఆయుధాలుగా ఉన్నాయని ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఈ సందర్భంగా ఎస్ఐ నాగరాజు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# సురుటుపల్లి వద్ద హైవేపై రోడ్డు ప్రమాదం - మహిళ మృతి

ప్రజా భూమి ప్రతినిధి– నాగలాపురం



ఉతుకోట్టై--పుత్తూరు చీఎ–716లూ ప్రధాన రహదారిపై, సురుటుపల్లి గ్రామ పరిధిలోని కుమార్ ప్లాస్టిక్ పైప్స్ గోడౌన్ సమీపంలో బుధవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు, తమిళనాడుకు చెందిన సి. రామరాజ్ (37) తన భార్య ఆర్. విద్య (35)తో కలిసి ద్విచక్ర వాహనంపై తిరుపతి వైపు వెళ్తుండగా, ప్రయాణ సమయంలో మృతురాలి చున్నీ వాహన వెనుక చక్రంలో చిక్కుకోవడంతో ఆమె సమతుల్యత కోల్పోయి రోడ్డుపై పడిపోయింది. అదే సమయంలో వెనుక నుంచి వచ్చిన గుర్తు తెలియని వాహనం అతి వేగంగా మరియు నిర్లక్ష్యంగా ఆమె తలపై దూసుకుపోవడంతో తీవ్ర గాయాలై ఆమె సంఘటన స్థలంలోనే మృతి చెందింది. ప్రమాదానికి కారణమైన వాహన డ్రైవర్ అక్కడి నుంచి వాహనంతో పాటుగా పరారయ్యాడు. ఈ ఘటనపై నాగలాపురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, పరారీలో ఉన్న వాహనం మరియు డ్రైవర్‌ను గుర్తించేందుకు దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా నాగలాపురం పోలీస్ స్టేషన్ ఎస్సై మాట్లాడుతూ, జనవరి నెలలో నాగలాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు వేర్వేరు రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయని తెలిపారు. ఈ ప్రమాదాలలో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయినట్లు వెల్లడించారు. మరణించిన ముగ్గురు వ్యక్తులు కూడా ద్విచక్ర వాహనాలపై వెనుక సీట్లో ప్రయాణిస్తున్నవారేనని, ముగ్గురికీ తలకు తీవ్రమైన గాయాలు కావడమే మృతికి కారణమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరికి పోలీసుల విజ్ఞప్తి ఏమనగా, వాహనం నడిపే వ్యక్తి మాత్రమే కాకుండా వెనుక కూర్చునే వ్యక్తి కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం వలన ప్రాణాపాయం నుండి రక్షణ లభిస్తుందని, ప్రమాదాల తీవ్రత గణనీయంగా తగ్గుతుందని తెలిపారు. అదేవిధంగా ద్విచక్ర వాహన ప్రయాణికులు అతివేగాన్ని నివారించాలి, రహదారి నియమాలను కచ్చితంగా పాటించాలి, సెల్ ఫోన్ వినియోగాన్ని పూర్తిగా మానుకోవాలని సూచించారు. రాత్రి వేళల్లో ప్రయాణించే వారు ప్రతిబింబించే దుస్తులు ధరించడం, వాహనాల స్థితిని ముందుగా పరిశీలించడం కూడా ఎంతో అవసరమని తెలిపారు. హెల్మెట్ ధరించి, రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ ప్రయాణం చేసి, సురక్షితంగా మీ కుటుంబ సభ్యుల వద్దకు చేరుకోవాలని నాగలాపురం పోలీసులు ప్రజలను కోరుతున్నారు.

# మహా పాపం నిజం..అది నెయ్యే కాదు! పామాయిల్ కెమికల్

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి



రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మహా పాపం నిజం..అది నెయ్యే కాదు! పామాయిల్ కెమికల్ కలిపిన ద్రవం అనే నినాదంతో తిరుపతి పార్లమెంట్ కమిటీ మరియు తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు పంచముఖ ఆంజనేయ స్వామి గుడి వద్ద నుండి నాలుగుకాళ్ళ మండపం వరకు ర్యాలీగా వెళ్లి నాలుగు కాళ్ల మండపం వద్ద మానవహారంతో ఈ కార్యక్రమం ముగుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నియోజకవర్గ పరిధి లో ఉన్న కార్యకర్తలు, నాయకులు, పార్లమెంట్ నాయకులు, రాష్ట్ర నాయకులు, అనుబంధం సంఘాల నాయకులు, మరియు మహిళా కమిటీల సభ్యులు, క్లస్టర్ ఇంచార్జ్ లు, యూనిట్ ఇంచార్జ్ లు, డివిజన్ కమిటీ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు, ముఖ్యంగా వెంకటేశ్వర స్వామి భక్తులు, ప్రజలు మరియుహాఅభిమానులు అందరు పాల్గొనాలని కోరారు..

# పంచాయతీరాజ్ మినిస్టరియల్ స్టాఫ్ అసోసియేషన్ క్యాలెండర్ ఘన ఆవిష్కరణ

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు



ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టరియల్ స్టాఫ్ అసోసియేషన్ వాకాడు తాలూకా యూనిట్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను వాకాడులో బుధవారం అత్యంత ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో సాయి ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సాయి ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగుల ఐక్యత, సమన్వయం,బాధ్యతాయుత సేవల ప్రతిబింబంగా ఈ క్యాలెండర్ నిలుస్తుందని ప్రశంసించారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి మినిస్టరియల్ సిబ్బంది సేవలు అమూల్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు వేము దినకర్ బాబు, భరత్, ఆనంద బాబు,మనోజ్ కుమార్ తదితరులు పాల్గొని క్యాలెండర్ రూపకల్పనలోని ప్రత్యేకతలను వివరించారు. ఉద్యోగుల హక్కులు,సంక్షేమం కోసం అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తుందని వారు స్పష్టం చేశారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగియడంతో వాకాడు తాలూకా మినిస్టరియల్ సిబ్బందిలో నూతనోత్సాహం వెల్లివిరిసింది.

# గణతంత్ర వేడుకల్లో అంబేద్కర్ పేరు ప్రస్తావించకపోవడంపై 'బహుజన ఐక్యవేదిక' ఆగ్రహం

ప్రజాభూమి ప్రతినిధి – కోట



77వ గణతంత్ర దినోత్సవ వేళ మహారాష్ట్రలో చోటు చేసుకున్న ఒక పరిణామం ఇప్పుడు దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమవు తోంది. భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్. అంబేద్క ర్ పేరు ప్రస్తావించకుండా గణతంత్ర వేడుకలు నిర్వహిం చడం పై బహుజన ఐక్యవేదిక తీవ్ర నిరసన వ్యక్తం చేస్తోంది. మహారాష్ట్రలో జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ఒక బిజెపి మంత్రి, తన ప్రసంగంలో ఎక్కడా బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును ప్రస్తావించకపోవడం గమనార్హం. ఈ చర్యను బహుజన ఐక్యవేదిక గౌరవ అధ్యక్షులు దాసరి.సుందరం, రాష్ట్ర అధ్యక్షులు మిజురు.మాధవ్‌లు తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగం వల్లే మంత్రి పదవులు అనుభవిస్తూ..అదే రాజ్యాంగ నిర్మాతను విస్మరించడం అంబేద్కర్‌ను అవమానించడమేనని వారు మండిపడ్డారు. ఇది పొరపాటున జరిగింది కాదు. ఉద్దేశపూర్వకంగానే అంబేద్కర్ గౌరవాన్ని తగ్గించే ప్రయత్నమని వారు ఆరోపించారు. ప్రపంచం మొత్తం గమనిస్తున్న ఇలాంటి వేదికల పై ఇలాంటి ధోరణి సరికాదని హితవు పలికారు. అదే కార్యక్రమంలో ఉన్న ఒక ప్రభుత్వ మహిళా అధికారి ప్రదర్శించిన ధైర్యం ఇప్పుడు అందరి ప్రశంసలు అందుకుంటోంది. మంత్రి ప్రసంగంలో అంబేద్కర్ పేరు లేకపోవడాన్ని ఆమె జీర్ణించుకోలేకపోయారు. వెను వెంటనే మంత్రిని నిలదీస్తూ..cఅంబేద్కర్ పేరు ప్రస్తావించకుండా రిపబ్లిక్ డే చేస్తారా? అని ఆమె ప్రశ్నించిన తీరు గర్వించదగ్గ విషయమని దాసరి.సుందరం, మిజురు. మాధవ్ లు కొనియాడారు. కార్యక్రమంలో బహుజన ఐక్య వేదిక గౌరవ అధ్యక్షుడు దాసరి సుందరం, రాష్ట్ర అధ్యక్షులు మీజురు మాధవ్, టీచర్ పాల మల్లికార్జున రావు, భూపతి మోహన్ సాయి, కనుపూరు.వెంకట కృష్ణయ్య, లెక్చరర్ మిజురు. శ్రీనివాసలు పాల్గొన్నారు...

# చిన్నారులను సోషల్ మీడియాకు దూరంగా ఉంచాల్సిందే...!

**–ఫేక్ పోస్టులు పెట్టే హెబిచ్యువల్ ఎఫెండర్స్ పై కఠినచర్యలు**

**–మంత్రి లోకేష్ నేతృత్వంలో సోషల్ మీడియాపై మంత్రుల బృంద సమావేశం**

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

నిర్ణీత వయసుకు లోబడిన మైనర్లను సోషల్ మీడియాకు దూరంగా ఉంచే విషయమై విధివిధానాలను రూపొందించాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. సోషల్ మీడియా జవాబుదారీతనాన్ని బలోపేతం చేయడంపై సచివాలయంలో ఏర్పాటుచేసిన మంత్రుల బృందం సమావేశానికి మంత్రి లోకేష్ అధ్యక్షత వహించారు. సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... చిన్నారులపై సోషల్ మీడియా నిషేధం విధించే అంశంపై సింగపూర్, ఆస్ట్రేలియా, మలేషియా, ఫ్రాన్స్ లో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాల్సిందిగా సూచించారు. ఈ విషయంపై సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ ను పరిగణనలోకి తీసుకుని మార్గదర్శకాలు రూపొందించాలని అన్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ... మలేషియాలో మై డిజిటల్ ఐడీ, పాస్ పోర్టు వివరాలతో ఈ–కేవైసీ అనుసంధానం ద్వారా 16సంవత్సరాల పైబడిన వారికి మాత్రమే సోషల్ మీడియా యాక్సెస్ ఉందని తెలిపారు. చిన్నారులను సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలన్న విషయమై మంత్రుల బృంద సమావేశంలో ఏకాభిప్రాయం వ్యక్తమైంది. అయితే ఎంత వయోపరిమితి విధించాలనే విషయమై వివిధ దేశాల్లో చట్టాలను పరిశీలించాల్సిందిగా మంత్రుల బృందం అధికారులకు సూచించింది.

# గంజాయి, డ్రగ్స్ నిర్మూలన పట్ల 70శాతం మంది ప్రజలు సంతృప్తిగా ఉన్నారు నినిపూర్తిగా అరికట్టే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## గంజాయి, మాదక ద్రవ్యాల నియంత్రణపై మంత్రుల ఉపసంఘం సమావేశంలో మంత్రి లోకేష్



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కూటమి ప్రభుత్వం చేపట్టిన చర్యలు పట్ల 70శాతం మంది ప్రజలు సంతృప్తిగా ఉన్నారు. మిగిలిన 30శాతంపై కూడా దృష్టి పెట్టాలని అధికారులను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ ముప్పును అరికట్టేందుకు ఇప్పటివరకు తీసుకున్న చర్యలు, ప్రణాళికలపై హోంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన కేబినెట్ సబ్ కమిటీ భేటీలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం చేపట్టిన కఠిన చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. పూర్తిగా అరికట్టే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ఎన్జీవోల ఆధ్వర్యంలో డీ అడిక్షన్ కేంద్రాల నిర్వహణకు కార్యాచరణ రూపొందించాలి. డ్రగ్స్ పై విద్యార్థుల్లో అవగాహన కలిగించేలా కేజీ నుంచి పీజీ వరకు డ్రగ్–ఫ్రీ ఏపీ కరిక్యులమ్ అమలుకు చర్యలు తీసుకోవాలి. ఈగల్ యాప్ ను లీప్ యాప్ కు అనుసంధానించాలని మంత్రి ఆదేశించారు. నినిగంజాయి సాగును పూర్తిగా అరికట్టాం నినిగంజాయి, డ్రగ్స్ నియంత్రణకు ఈగల్(ఎలైట్ యాంటీ–నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ ఫోర్స్ మెంట్) ఆధ్వర్యంలో ఇప్పటివరకు చేపట్టిన చర్యలను ఈ సందర్భంగా అధికారులు వివరించారు. రాష్ట్రంలో గంజాయి సాగును పూర్తిగా అరికట్టినట్లు తెలిపారు. జీరో గంజాయి సాగు రాష్ట్రంగా ఏపీ మారింది. ఎన్ కార్డ్ ప్రణాళికతో పూర్తిగా అనుసంధానం కావడం జరిగింది. ప్రణాళికాబద్ధంగా గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణ నెట్ వర్క్ లను ధ్వంసం చేసినట్లు అధికారులు వివరించారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణ చర్యల్లో ఇతర రా(ష్ట్రాలకు ఏపీ నమూనాగా నిలిచిందని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. ఇప్పటివరకు 1,721 ఎన్డీపీఎస్(నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్ స్టాన్సెస్) కేసులు నమోదు చేసి, 4,421 మందిని అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. 40వేల ఈగల్ క్లబ్స్ ఏర్పాటుచేయడంతో పాటు 35,400 అవగాహనా కార్యక్రమాల ద్వారా విద్యార్థులు, ప్రజల్లో గంజాయి, డ్రగ్స్ వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించినట్లు తెలిపారు. నినిఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తో పాటు డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# శ్రీ పల్లి కొండేశ్వర స్వామిని దర్శించుకున్న పోతు గుంట విజయబాబు



ప్రజాభూమి ప్రతినిధి,నాగలాపురం

టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయబాబు బుధవారం నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీ పల్లి కొండేశ్వర స్వామి ఆలయానికి దర్శనార్థం చేశారు. ఆలయబోర్డు సభ్యులు ఆలయ సిబ్బంది ఆయనకు ఆలయంలో దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం టిడిపి నాయకుడు పిసి రుద్రయ్య పోతుగుంట విజయబాబుకు ప్రసాదాలు అందజేసి ఆలయ చరిత్రను వివరించారు. ఈరోజు సురుటుపల్లి లో జరిగిన మహారద ప్రతిష్ట కుంభాభిషేకం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

# స్కీం కార్మికుల సమ్మె నోటీస్

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్





కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12న జరగనున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొంటున్నట్లు బుధవారం శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల్లోని స్కీం కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో అధికారులకు సమ్మె నోటీస్ అందజేశారు. సీఐటీ యూ జిల్లా కార్యదర్శి పెనగడం.గురవయ్య మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక, పారిశ్రామిక విధానాల వల్ల ప్రజలు,కార్మిక వర్గాలు తీవ్రంగా నష్టపోనున్నారని చెప్పారు. కేంద్రం తీరుకు వ్యతిరేకంగాఅన్ని వర్గాల కార్మికులు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమ్మె నోటీస్ అందించిన వారిలో వెలుగు, ఉపాధి హామీ కార్మికులు ఉన్నారు. యానిమేటర్ల సంఘం జిల్లా నాయకులు గెడి.వేణు, సీఐటీయూ నాయకులు గంధం.మణి, గురునాధం తదితరులు పాల్గొన్నారు...

# మహా శివరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తాం - చైర్మన్ మధుసూదన్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలం పంట్రంగం గ్రామంలో వెలసి ఉన్న కామాక్షి సమేత శ్రీ పాండురంగ స్వామి ఆలయం లో ఫిబ్రవరి 15వ తేదీన మహాశివ రాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని ఆలయ కమిటీ చైర్మన్,టిడిపి మండల కన్వీనర్ దువ్వూరు మధుసూదన్ రెడ్డి అన్నారు. వాకాడు మండలం తీర ప్రాంతంలో చరిత్ర కలిగిన పంట్రశీగం గ్రామంలో వెలసివున్న కామాక్షి సమేత శ్రీ పాండురంగ స్వామి ఆలయం ఉత్సవాలను ఎండోమెంట్ అధికారి పెంచల వరప్రసాద్ ఆధ్వర్యంలో చైర్మన్ మధుసూదన్ రెడ్డి,మాజీ చైర్మన్ వాసుదేవ రెడ్డి,మాజీ ఎంపీపీ దువ్వూరు మధుసూదన్ రెడ్డి, గ్రామస్తులు కలిసి ఉత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు తగిన ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు,ఈ సందర్భంగా చైర్మన్ మధుసూదన్ రెడ్డి,ఎండోమెంట్ అధికారి పెంచల వరప్రసాద్ కలిసి మాట్లాడుతూ మహాశివరాత్రి జరిగే ఉత్సవాలను ఎలాంటి ఆటంకం లేకుండా భక్తులకు వసతులు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు,ఆలయంలోని దేవుని దర్శనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు పక్కాగా నిర్వహిస్తున్నామన్నారు,ఆలయం ఆవరణంలోని ప్రత్యేక సాంస్కృతి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

# పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్లు పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలం మూలపడవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మండల టిడిపి కన్వీనర్ దువ్వూరు మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో సాయి ప్రసాద్, తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్, ఎంఈఓలు ఆనంద్,నసీం అలి కలిసి విద్యసామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సాయి ప్రసాద్ మాట్లాడుతూ దువ్వూరు మధుసూదన్ రెడ్డి చదువుకున్న పిల్లలకు విద్యసామాగ్రిని వితరణ చేయడం అభినందనీయమన్నారు, తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో పిల్లలు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించలన్నారు,మండల టిడిపి పార్టీ కన్వీనర్ దువ్వూరు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని కోరారు,చదివే ఆయుధంగా చదవాలన్నారు,బాగా చదువుకున్న వారు అత్యున్నత స్థానంలో ఉన్నారన్నారు. మూల పడవ పాఠశాల చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు అందరూ చదివి మంచి మార్కులు సాధించి ఊరికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది తదితరులు ఉన్నారు.



ప్రజాభూమి
జనరల్
గురువారం, జనవరి 29, 2026


# సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి

**మంత్రులు సవిత, డోల బాలవీరాం జనేయుల స్వామి, ఫరూక్ భేటీ**

**హాస్టళ్లు, గురుకులాల నిర్వహణపై చర్చ**

**నాణ్యమైన భోజనం, ఆరోగ్య భద్రతతో కూడిన విద్యే లక్ష్యం**

**ప్రత్యేక బృందాలతో హాస్టళ్ల నిరంతర పర్యవేక్షణ : మంత్రి సవిత**

ప్రజాభూమి,అమరావతి :

రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. మెనూ అమలు, హాస్టళ్లలో పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్య భద్రతతో పాటు సాంకేతిక విద్య పకడ్బందీగా అందించేలా చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా మంత్రులు సవిత, డోలా బాల వీరాంజనేయుల స్వామి, ఎన్ఎండీ ఫరూక్ అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో బుధవారం భేటీ అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల నిర్వహణపై చర్చించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆహారంతో పాటు ఆరోగ్య భద్రతతో కూడిన విద్య అందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రులు సవిత, డోలా బాల వీరాంజనేయుల స్వామి, ఎన్ఎండీ ఫరూక్ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులకు గత ప్రభుత్వం పెట్టిన డైట్ బకాయిలు, కాస్మొటిక్ ఛార్జీలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెల్లించిందన్నారు. ముఖ్యంగా విద్యార్థుల కడుపు నింపేలా సన్నబియ్యంతో భోజనం అందిస్తున్నామన్నారు. హాస్టళ్లలో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ విద్యార్థులకు, వార్డెన్లకు, ఇతర సిబ్బందికి ఎఫ్ఆర్ఎస్ పెట్టామన్నారు. హాస్టళ్లలో రుచికరమై భోజనం తయారీకి కుక్, కమాటీ పోస్టులు భర్తీ చేశామన్నారు. త్వరలో బీసీ హాస్టళ్లలో పారిశుధ్యం అమలు కోసం సిబ్బందిని నియమించనున్నామన్నారు. సాంకేతి విద్య కోసం గురుకులాల్లో కంప్యూటర్ ల్యాబ్ లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సీసీ కెమెరాలు, ఆర్వో ప్లాంట్లు, ఇన్వర్టర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. హాస్టళ్ల నిర్మాణాలకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. సీఎస్ఆర్, డీఎంఎఫ్ నిధులు కూడా అందజేస్తున్నామన్నారు. బడుగు, బలహీన వర్గాల బిడ్డల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంక్షేమ వసతి గృహాల తనిఖీకి ప్రత్యేక అధికారుల బృందాలను ఏర్పాటు చేస్తోందన్నారు. ఈ బృందాలు తరుచూ హాస్టళ్లను సందర్శించి, పనితీరు మెరుగుకు కృషి చేస్తాయని మంత్రి సవిత వెల్లడించారు. ఈ సమావేశంలో ఆయా సంక్షేమ శాఖాధికారులు పాల్గొన్నారు.





# అక్రమ దుకాణాలు తొలగించాలి

**-రెవెన్యూ అధికారులకు కాలనీవాసుల వినతి**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం రూరల్ పరిధిలోని కిరికెర పంచాయతీ బసవనపల్లి సమీపంలోని ఇందిరమ్మ కాలనీలో ప్రభుత్వ స్థలంలో అక్రమంగా ఏర్పాటు చేసిన దుకాణాలను వెంటనే తొలగించాలని కాలనీవాసులు బుధవారం రెవెన్యూ అధికారులను కోరారు. ఈ మేరకు అధికారులకు వినతిపత్రం సమర్పించారు. కాలనీలో కొంతమంది వ్యక్తులు ప్రభుత్వానికి చెందిన భూమిలో ఇనుప పెట్టెలతో తాత్కాలిక దుకాణాలు ఏర్పాటు చేసి ఆక్రమించుకున్నారని పేర్కొన్నారు. దీంతో ప్రజా అవసరాలకు ఉపయోగపడాల్సిన స్థలం వ్యక్తిగత ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి ప్రభుత్వ ఆస్తిని రక్షించాలని, ఆ స్థలాన్ని సప్రజా ఉపయోగాల కోసం కేటాయించాలని వినతిలో కోరారు. ఈ కార్యక్రమంలో సి. హరీష్, బాలాజీ, ఆంజనేయులు, చెన్నకేశవ, గోపాల్, రామాంజనమ్మ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రహదారి నియమాలు పాటిస్తే ప్రమాదాలు దూరం

**హిందూపురం రూరల్ సీఐ జనార్ధన్, ఎస్సై నరేంద్ర సూచన**

ప్రజాభూమి, లేపాక్షి :



వాహన చోదకులు రహదారి నియమాలను పాటిస్తే ప్రమాదాలను దూరం చేయవచ్చని హిందూపురం రూరల్ సిఐ జనార్ధన్, ఎస్సై నరేంద్రలు వాహన చోదకులకు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అతివేగం ప్రమాదకరమన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. కార్లను నడిపేవారు విధిగా సీటు బెల్టు ధరించాలన్నారు. సీటు బెల్టు ధరించడం వల్ల కలిగే లాభాలను వివరించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. వాహనాలు నడిపే సమయంలో మిమ్మల్ని నమ్ముకున్న కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. రహదారి నిబంధనను పాటిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం తక్కువని వాహనదారులకు సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జీవనోపాదులే లక్ష్యం



**-ప్రతి మహిళా ఒక పారిశ్రామిక వేత్తగా ఎదగాలి**

**-జిల్లా సమాఖ్య సమీక్షలో ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

మహిళలకు జీవనోపాధులే లక్ష్యంగా, అర్థికాభివృద్ధి చెందడానికి అవసరమైన అన్ని సలహాలు, సూచనలు ఇచ్చి, ప్రతి మహిళా ఒక పారిశ్రామిక వేత్తగా ఎదిగేంఉఉదకు అవసరమైన అన్ని శిక్షణలు మహిళలకు ఇస్తామని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని వెలుగు కార్యాలయంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు విజయలక్ష్మీ అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, సంఘ సభ్యులు తీసుకుంటున్న రుణాలు కేవలం వినియోగం కోసమే కాకుండా ఆదాయం తీసుకొచ్చే జీవనోపాదులుగా మారాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అకాంక్షించినట్లుగా "ప్రతి ఇంటికీ ఒక పారిశ్రామిక వేత్త' తయారయ్యేలా మెప్మా వ్యవస్థ పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి సీఓ స్వయం సహాయక సంఘాల బలోపేతం, మహిళల ఆర్థిక స్వావలంబన, ప్రతి కుటుంబంలో ఉపాధి అవకాశాల సృష్టి లక్ష్యాలతో పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎంసి గంగులయ్య, వాసుదేవరెడ్డి, రమాదేవి, తెలుగు తల్లి పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు విజయలక్ష్మీ , కార్యదర్శి సరస్వతి, కోశాధికారి సుజాత, భరతమాత పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు నళినాక్షి, కార్యదర్శి శంకరమ్మ, కోశాధికారి శివజ్యోతి. ఆర్ పీలు నర్మద, నవ్యకళతో పాటు హిందూపురం మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్లపై తిరిగే పశువులు గోశాలకు తరలిస్తాం...


**-పశువులను రోడ్లపై వదలితే యజమానులపై కేసులు నమోదు చేస్తాం**

**-మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

రహదారులపై తిరిగే పశువులను ఇకపై నేరుగా గోశాలకు తరలించడమే కాకుండా వాటి యజమానులపై మున్సిపల్ చట్టం మేరకు కేసులు నమోదు చేస్తామని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. పట్టణంలో రహదారులపై తిరుగుతున్న పశువులను మున్సిపల్ సిబ్బంది పట్టకొని, వాటిని పశువుల ఆసుపత్రికి తీసుకెళ్లి పరీక్షలను నిర్వహించి, కర్నాటక రాష్ట్రం మధుగిరి దగ్గరలో ఉన్న సురభి గోశాలకు తరలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, హిందూపురం పురపాలక సంఘం పరిధిలో ప్రధాన రహదారులపై ఆవులు, గేదెలు విచ్చలవిడిగా సంచరించడం వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో పురపాలక సంఘం అధికారులు కఠిన చర్యలు ప్రారంభించామన్నారు. ప్రజల ప్రాణ భద్రతకు ముప్పు కలిగిస్తున్న ఈ సమస్యను అరికట్టేందుకు ఇప్పటికే పశువుల యజమానులకు నోటీసులు జారీ చేసి, ఎవరికి చెందిన పశువులను వారు వారి ఇంటి వద్దే ఉంచుకోవాలని హెచ్చరించారు. అయినప్పటికి వారు వారి పశువులను రోడ్లపై వదులుతున్నారని, పశువులు రోడ్లపై సంచరించడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. దీంతో వాటిని పట్టుకొని గోశాలకు తరలించామని తెలిపారు. ఇకపై పశువుల యజమానులు వారి పశువులను ఇంటి వద్దనే కట్టడి చేసి ఉంచాలని, రోడ్లపైకి వదలరాదని స్పష్టం చేశారు. ఇకపై నిబంధనలను ఉల్లంఘిస్తూ పశువులను రోడ్లపై సంచరింపజేస్తే వాటిని గోశాలకు తరలించడమే కాకుండా, సంబంధిత జమానులపై పురపాలక సంఘం చట్టం- 1965 ప్రకారం కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్య క్రమంలో శానిటరీ ఇన్స్ పెక్టర్ శంకర్, నిజాం తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.





# అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

అజీజియా స్కూల్ కాంప్లెక్స్ లో సిఆర్ ఎంటిగా విధులు నిర్వహిస్తున్న కే. రాజశేఖర్ ను మండల విద్యాశాఖ అధికారులు ఘనంగా సన్మానించారు. విద్యారంగంలో ఆయన అందించిన సేవలను గుర్తించి ఇటీవల గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో కలెక్టర్, డీఈఓ చేతులమీదుగా ఉత్తమ సిఆర్ ఎంటీ అవార్డు అందుకున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం మండల విద్యా శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజశేఖర్ కు పుష్పగుచ్ఛాలు అ అందించి, శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఎహెచ్. గంగప్ప మాట్లా డుతూ, రాజశేఖర్ చేసిన కృషి ఇతరులకు ఆదర్శమని ఉపాధ్యాయ వర్గం విద్యా ప్రమాణాల పెంపుకు ఇలాంటి సేవాభా వంతో పని చేయాలని సూచించారు. రిటైర్డ్ ఎంఈఓ ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ, అవార్డులు బాధ్యతను మరింత పెంచుతాయని, రాజశేఖర్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిఆర్ఎంటీలు లక్ష్మన్న, ప్రవీణ్, సురేష్ కుమార్, ఐఈఆర్పీలు లలిత తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలి

**-సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ పిలుపు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్




ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను కార్మికులు, రైతులు, ఉద్యోగులు విజయవంతం చేయాలని సిపిఐ శ్రీ సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ పిలుపునిచ్చారు. హిందూపురం నియోజకవర్గ సమితి సమావేశం హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ అధ్యక్షతన బుధవారం లేపాక్షిలోని చేతన్ ఫంక్షన్ హాలులో జరిగింది. ఈ సందర్భంగా వేమయ్య యాదవ్ మా ట్లాడుతూ, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్శక్తులకు వత్తాసు పలుకుతోందని ఆరోపిం చారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ, దేశ ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తున్నారని విమర్శించారు. కార్మికులపై పని గంటల భారాన్ని పెంచే ప్రయత్నాలు జరుగుతున్నాయని, 12 గంటల పని విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసి, పాత 44 కార్మిక చట్టాలను కొనసాగించాలని కోరారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, హంద్రీ-నీవా ద్వారా జిల్లాలోని చెరువులన్నింటికీ నీరు అందించాలన్నారు. కియా సహా ఇతర పరిశ్ర మల్లో స్థానికులకు ప్రాధాన్యంతో ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకానికి కేంద్రం 90 శాతం నిధులు కొనసాగించాలని, పథకం నుంచి మహాత్మా గాంధీ పేరు తొలగించడం సరికాదన్నారు. రాబోయే రోజుల్లో పోరాటాలను మరిం త ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన వినోద్ కుమార్ మాట్లాడుతూ, బలవంతపు భూసేకరణను తక్షణమే నిలిపివేయాలని, మార్కెట్ విలువకు మూడింతలు పరిహారం రైతులకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరిశ్రమల పేరుతో భూములు స్వాధీనం చేసుకుని పరిశ్రమలు స్థాపించకపోవడాన్ని తప్పుబట్టారు. లేపాక్షి హబ్, ఏపీఐఐసీ భూముల్లో వెంటనే పరిశ్రమలు ఏర్పాటు చేసి సత్యసాయి జిల్లా నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దాదాపీర్, తాలూకా నాయకులు శివప్ప, బాబు, మారుతి రెడ్డి, రవికుమార్, సమీవుల్లా, చలపతి , సాబిర్, జ్యోతి, మాబ్జాన్, గుల్జార్, రోజా, ముంతాజ్, లేపాక్షి మండల కార్యదర్శి గౌతమ్, సహాయ కార్యదర్శి నాగరాజు, బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రోడ్డు రవాణ శాఖ అద్వర్యంలో నిర్వహిస్తున్న రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా బుధవారం అర్టీసీ డిపో ప్రాంగణంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని రవాణా శాఖ. రోటరీ క్లబ్, రోడ్డు రవాణా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా రవాణ శాఖ అధికారి కరణ సాగర్ రెడ్డి, డిఎస్పీ మహేష్, బాలయ్య పీఏ వీరయ్యతో పాటు మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు గోవర్ధన్ రెడ్డి డ్రైవర్లు, కండక్టర్లకు కంటి పరీక్షలు నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాల్లో ఒకటైన చూపు సమస్యలను ముందుగానే గుర్తించి చికిత్స పొందాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీమని చైర్మన్ పేర్కొన్నారు. రోడ్డు భద్రత అంటే కేవలం ట్రాఫిక్ నియమాలు పాటించడం మాత్రమే కాకుండా, శారీరక ఆరోగ్యం కూడా ముఖ్యమని డిఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు, రోటరీ క్లబ్ ప్రతినిధులు, అర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ రహదారుల పై ప్రమాదాలను అరికట్టండి..

**రహదారులపై వేగ పరిమితుల సూచిక బోర్డులు ఏర్పాటు చేయండి...**

**ఓవర్ లోడింగ్ వాహనాలపై నిఘా పెట్టండి:కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నప్పటికి జిల్లాలో రోడ్డు ప్రమాదాల మరణాలు ఘననీయంగా తగ్గుముఖం పట్టినప్పటికీ పూర్తి స్థాయిలో అరికట్టేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు.స్థానిక కలెక్టరేట్లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో బుధవారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధ్యక్షతన 87వ జాతీయ రహదారి భద్రత మసోత్సవాల సందర్భంగా జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు.సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025 సంవత్సరంలో రోడ్డు భద్రత పై చేపట్టిన చర్యల కారణాంగా ప్రమాదాల సంఖ్య 1,105 ఉండగా, వీటిలో 873 మరణాలు సంభవించాయని, 967 మంది క్షతగాత్రులైయ్యారన్నారు. ఈ ఏడాది మరణాల సంఖ్య తగ్గుముఖం పట్టినప్పటికీ పూర్తి స్థాయిలో నివారించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కువ శాతం ప్రమాదాలు సాయంత్రం 6 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల మధ్య అధిక ప్రమాదాలు జరుగుతున్నాయని నివేధికలు తెలియజేస్తున్నాయన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు మరణాలు అధికంగా ద్విచక్ర వాహనాల వల్లే జరుగుతున్నాయన్నారు. జాతీయ రహదారిలో ఎన్ హెచ్ 65 లో ఎక్కువ ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. రహదారులపై వేగ పరిమితులను (స్పీడ్ లిమిట్స్) తెలిపే సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని గత సమావేశంలో నిర్ణయం తీసుకున్నప్పటికీ పూర్తి స్థాయిలో ఆచరణలోకి తీసుకురాక పోవడం సరికాదన్నారు. ఓవర్ బోడ్ తో వెళుతున్న వాహనాలను నియంత్రించాలని, సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. తరచూ ప్రమాదాలు సంభవించే బ్లాక్ స్పాట్స్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పౌరులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేయడానికి కొత్త యాప్ ను తీసుకొస్తున్నట్లు తెలిపారు. పశ్చిమ బైపాస్ పనులు పూర్తి అయ్యాయని తర్వలో పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చి రాకపోకలు కొనసాగిస్తే నగరంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయన్నారు. స్వచ్ఛంధ సంస్థల అధ్యయన నివేదికలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి రహదారి ప్రమాదాలు జరక్కుండా పటిష్ట కార్యాచరణ అవసరమన్నారు. ఎన్హెచ్-16పై 17 బ్లాక్ స్పాట్లు, ఎన్హెచ్-30పై 17, ఎన్హెచ్-65పై 49, ఎహెచ్-192పై 1, ఎహెచ్-236పై 3, ఎన్హెచ్-32పై 3, ఇతర రహదారులపై 49 మొత్తం 139 హాట్స్పాట్లను గుర్తించినందున, ఆయా ప్రాంతాల్లో ఒక్క ప్రమాదమూ జరక్కుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్రాంతాల్లో నిర్వహించిన సంయుక్త తనిఖీల్లో వెలుగుచూసిన అంశాలపై దృష్టిపెట్టి ముమ్మందు ప్రమాదాలు జరక్కుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అవసరం మేరకు స్పీడ్ బ్రేకర్లు, సైన్ బోర్డులు, హెచ్చరిక బోర్డులు, స్పీడ్ లిమిట్ బోర్డులు వంటి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, ఫుట్ ఓవర్ బ్రిడ్జ్. అండర్పాసపై ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారులపైనా దృష్టిపెట్టాలని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు.సమావేశంలో డీసీపీ (ట్రాఫిక్) షేక్ షెరీన్ బేగం, ఎసిపిలు రామచంద్రరావు, వంశీ, డిటిసి ఎ మోహన్, ఎన్హెచ్ఎ పిడి విద్యాసాగర్, అర్డివో అర్ ప్రవీణ్, డిపిఒ లావణ్య, డిఎంఅండ్ హెచ్వో డా. ఎం సుహాసిని, పోలీస్, రవాణా శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఉన్నారు.



# గత ప్రభుత్వ రీసర్వే గందరగోళం వల్ల 7.80 లక్షల భూ ఫిర్యాదులు



**కూటమి - ప్రభుత్వం వాటిని పరిష్కరిస్తూ పట్టాలు ఇస్తోంది: ఎమ్మెల్యే మాధవీరెడ్డి**

ప్రజాభూమిప్రతినిధి,మంగళగిరి:-సర్వే రాళ్లపై జగన్ బొమ్మ వేయించేందుకు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి, సుమారు రూ.700 కోట్లను వైకాపా ప్రభుత్వం దోచుకుందని ఎమ్మెల్యే మాధవీరెడ్డి గారు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఘాటుగా స్పందించారు. ఆయన మాట్లాడుతూ.. వైసీపీ పార్టీ నాయకులు 'క్రెడిట్ చోరీ' అంటూ పెద్ద ఎత్తున గగ్గోలు పెడుతున్నారు. డబ్బులు పెట్టుకుని మాట్లాడించే పేటీఎం బ్యాచ్‌ను ముందు పెట్టుకుని ప్రజలను తప్పుదారి పట్టించాలనే ప్రయత్నం చేస్తున్నారు. కానీ అసలు నిజం ఏంటంటే, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందజేస్తుండటమే వీళ్ల భయానికి కారణం. ఒక ఆయుధం పిచ్చోడు చేతిలో ఉంటే ఎలా నాశనం చేస్తుందో, అదే ఆయుధం మంచి వ్యక్తి చేతిలో ఉంటే ఎలా ప్రజలకు ఉపయోగపడుతుందో.. ఈరోజు పట్టాదారు పాస్ పుస్తకాలు దానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి.జగన్మోహన్ రెడ్డి భూ రీసర్వే పేరుతో గత ఐదేళ్లలో చేసిన దోపిడీలు, ఆక్రమణలు ప్రజలు ఇంకా మర్చిపోలేదు.

అందుకే పట్టాదారు పాస్ పుస్తకాలు చేతికి వస్తే తమ దుర్మార్గాలు మళ్లీ గుర్తొస్తాయేమో అన్న భయంతో, వీళ్లంతా బయటకు వచ్చి 'క్రెడిట్ చోరీ' అంటూ మాట్లాడుతున్నారు. కానీ వాస్తవం ఏమిటంటే, 2018లోనే తెలుగుదేశం ప్రభుత్వం మంచి ఉద్దేశంతో, రైతుల భూములకు భద్రత కల్పించాలనే లక్ష్యంతో భూ రీసర్వే ప్రక్రియను ప్రారంభించింది.తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే జగ్గయ్యపేట నియోజకవర్గంలోని తక్కెల్లపాడులో పైలట్ ప్రోగ్రామ్‌గా భూ రీసర్వే మొదలుపెట్టింది. కంటిన్యూస్ ఆపరేటింగ్ రెఫరెన్స్ స్టేషన్స్ (CORS) ద్వారా సాంకేతికంగా రీసర్వే చేయాలనే ఉద్దేశంతో 2018 సెప్టెంబర్ 25న జీఓ నెంబర్ 1348ను కూడా జారీ చేసింది. అయితే 2019లో దురదృష్టవశాత్తు టీడీపీ ఓడిపోవడంతో, వైకాపా పార్టీ అధికారంలోకి వచ్చి ఈ భూ రీసర్వేను ప్రజల భూములు దోచుకునే ఆయుధంగా మార్చింది. వైకాపా ప్రభుత్వం రీసర్వే పేరుతో భూవివాదాలు సృష్టించి, ప్రజలను కోర్టుల చుట్టూ తిరగలేని పరిస్థితి తీసుకొచ్చింది. వేలాది భూములను 22-A జాబితాలో చేర్చి, సమస్యలు పరిష్కరించకుండా ప్రజలను అల్లకల్లోలం చేసింది. ఆ తర్వాత 'క్లియర్ టైటిల్స్ ఇస్తాం' అని మోసం చేస్తూ 2023 అక్టోబర్ 31న ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను తీసుకొచ్చింది. ఈ చట్టం ద్వారా ప్రజల స్వేచ్ఛను హరించి, ఆస్తులను లాక్కోవాలనే దురుద్దేశమే స్పష్టంగా కనిపించింది.నీతి ఆయోగ్ సూచనల ప్రకారం నిపుణులు, న్యాయ అధికారులు ఉండాల్సిన అపిలేట్ ట్రిబ్యునల్‌లో 'ఏనీ పర్సన్' అనే పదాన్ని చేర్చి, వైసీపీ తన కార్యకర్తలనే నియమించుకునేలా వ్యవస్థను వక్రీకరించింది. స్థానిక కోర్టులకు వెళ్లే అవకాశం లేకుండా చేసి, నేరుగా హైకోర్టుకు వెళ్లాల్సిన పరిస్థితి తెచ్చింది. రెవెన్యూ వ్యవస్థ మొత్తాన్ని రిజిస్ట్రేషన్ అధికారుల చేతుల్లో పెట్టి, ప్రజల ఆస్తులను గుప్పెట్లో పెట్టుకోవాలనే పెద్ద కుట్ర ఇది.

రిజిస్ట్రేషన్ చేసిన తర్వాత అసలు డాక్యుమెంట్లు ఇవ్వకుండా, డూప్లికేట్ కాపీలు ఇస్తామని, అసలు పత్రాలు ప్రైవేట్ కంపెనీల వద్ద ఉంచుతామని చట్టంలో చేర్చడం అత్యంత ప్రమాదకరం. తరతరాలుగా ప్రజల దగ్గరే ఉన్న ఆస్తి పత్రాలను ప్రభుత్వమే స్వాధీనం చేసుకోవాలనుకోవడం వైసీపీ దురుద్దేశానికి నిదర్శనం. ఈ కుట్రను ప్రజలు గుర్తించారు కాబట్టే 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి భారీ మెజారిటీ ఇచ్చారు.వైకాపా ప్రభుత్వం సర్వే రాళ్ల పేరుతో ఒక నాయకుడి బొమ్మను పాతి, దానికి 700 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసింది. మా భూముల్లో దిష్టి బొమ్మలు పెట్టుకోవాలంటే మేమే పెట్టుకుంటాం, ప్రభుత్వ ఖర్చుతో నాయకుల బొమ్మలు ఎందుకు అన్న ప్రశ్నకు వైకాపా వద్ద సమాధానం లేదు. అలాగే పట్టాదారు పాస్ పుస్తకాలపై బొమ్మల కోసం మరో 20 కోట్లు వృథా చేశారు. కానీ రాజముద్రతో వచ్చిన కొత్త పాస్ పుస్తకాలు చూసి ప్రజలు నిజమైన మార్పు ఏంటో గుర్తించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేసింది. ఆ నిర్ణయంతో ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. తర్వాత పూర్తిగా పారదర్శకంగా, సాంకేతికత ఆధారంగా భూ రీసర్వేను మళ్లీ ప్రారంభించింది. ప్రతి నియోజకవర్గం, మండలం, పంచాయతీలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, రైతుల సమక్షంలోనే రీసర్వే చేపట్టింది. దాదాపు 7 లక్షల 78 వేల ఫిర్యాదులను స్వీకరించి, ఒక సంవత్సరం లోపే పరిష్కరించడం గత పాలనలో జరిగిన భయాందోళనలకు ప్రత్యక్ష సాక్ష్యం.గ్రామ సభల్లో ఆస్తి వివరాలు నిర్ధారించిన తర్వాతే కేవైసీ పూర్తి చేసి, భారతదేశ రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందజేశారు.

ప్రజలు గర్వంగా తమ పాస్ పుస్తకాలు చేతబట్టి, "మా ఇంట్లోని దరిద్రమైన ఫోటో పోయింది" అని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇదే నిజమైన ప్రజాపాలనకు గుర్తు.వైసీపీ క్రెడిట్ చోరీ అంటోంది. కానీ 2018లో జారీ చేసిన జీఓలు, పైలట్ ప్రాజెక్టులు అన్నీ భూ రీసర్వే క్రెడిట్ పూర్తిగా తెలుగుదేశం పార్టీకేనని స్పష్టం చేస్తున్నాయి. మీరు కొనసాగించింది కేవలం టీడీపీ మొదలుపెట్టిన ప్రక్రియనే. పేటీఎం బ్యాచ్‌తో ఎంత డ్రామా చేసినా, ప్రజలు నిజాన్ని గుర్తించారు కాబట్టే 2024లో 164 సీట్లతో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారు. భూవివాదాలు సృష్టించిన క్రెడిట్, రెవెన్యూ వ్యవస్థను నాశనం చేసిన క్రెడిట్, ప్రజలను భయాందోళనకు గురి చేసిన క్రెడిట్ అంతా వైసీపీకే. ఆ క్రెడిట్‌ను మేము దోచుకోవాల్సిన అవసరం లేదు. తెలుగుదేశం పార్టీ, కూటమి ప్రభుత్వం ప్రజల ఆస్తుల రక్షణ, యువత భవిష్యత్, అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తుంది. రాబోయే కాలంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ముందంజలో నిలపాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు అడుగులు వేస్తున్నారు.ఆ ప్రయాణంలో కార్యకర్తలంతా సైనికుల్లా నిలబడతామని మాధవి గారు స్పష్టం చేశారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677

ప్రజాభూమి

జనరల్ 13

గురువారం 29, జనవరి 2026

# బాల్య వివాహ రహిత కాకినాడ జిల్లాగా తీర్చిదిద్దాలి

- బాల వివాహ్ విముక్త్ భారత్ ప్రచార కార్యక్రమాలు విజయవంతం చేయాలి..
- బాల వివాహ్ విముక్తభారత్ ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ అపూర్వ భరత్..

ప్రజా భూమి ప్రతినిధి–కాకినాడ

జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ లక్ష్మి ఆధ్వర్యంలో జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ సీఆర్ఏఎఫ్ స్వచ్ఛంద సంస్థ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ – జేఆర్సీ సంయుక్తంగా బాల వివాహ్ విముక్త్ భారత్ రథం ప్రచారాన్ని బుధవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహ రహిత జిల్లాగా కాకినాడ నుంచి ఎందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. భారత ప్రభుత్వం ప్రారంభించిన బాల వివాహ్ విముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అవగాహన కార్యక్రమాలు ప్రజలకు చేరేలా విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ఈ ప్రచార కార్యక్రమం జిల్లాలో ఈ నెల 28 నుంచి ఫిబ్రవరి 12 వరకు కొనసాగుతుందన్నారు. బాల్య వివాహాలు పిల్లల భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా వారి ఆరోగ్యం, విద్య, సామాజిక అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. బాల వివాహాల నిర్మూలనే లక్ష్యంగా గ్రామ గ్రామానికి, వార్డు వార్డుకు అవగాహన రథం ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావడం ఈ ప్రచార ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. బాల్య వివాహం ఒక చట్టపరమైన నేరం.. రండి..మనందరం కలిసి దీనిని మూలాలు నుంచే నిర్మూలిద్దాం అని ఆయన పిలుపునిచ్చారు. బాల్యవివాహాలు చట్ట విరుద్ధమని, బాల్య వివాహ నిషేధ చట్టం – 2006 ప్రకారం శిక్షార్హమైన నేరమని ప్రజలకు వివరించడం, అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు పూర్తి కాకుండా వివాహం చేయరాదన్నారు. ఎవరైనా బాల్యవివాహాలు చేస్తే రెండు సంవత్సరాలు జైలు శిక్ష మరియు లక్ష రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందన్నారు.



ఈ ప్రచార రథం ద్వారా బాలికలకు విద్య ఎంతో కీలకమని, చదువు పూర్తి చేయడం ద్వారానే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని, తల్లిదండ్రులు, సంరక్షకులు బాల్య వివాహాల దుష్పరిణామాలను తెలుసుకుని బాధ్యతగా వ్యవహరించాలన్న సందేశం ఇవ్వడం, బాలికలు, బాలురు ఇద్దరికీ సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరంపై అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఐసీడీఎస్ పీడీ సీహెచ్.లక్ష్మి మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, మహిళా సంఘాలు, స్వయం సహాయక సంఘాలు, విద్యా శాఖ, పోలీస్ శాఖ సమన్వయంతో ఈ ప్రచారాన్ని మరింత ప్రభావవంతంగా నిర్వహించేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రత్యేకంగా స్కూల్స్, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు, గ్రామ సభలు, వార్డు సమావేశాల ద్వారా బాల్య వివాహాల నివారణపై చర్చ జరగాలని సూచించారు. బాల్య వివాహాలపై సమాచారం అందిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా పోలీస్ 112 కి ఫోన్ చేసి తెలియజేయాలని సంబంధిత అధికారులకు తెలియజేయాలని, ఫిర్యాదులు ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆమె భరోసా ఇచ్చారు. బాల్య వివాహాలను అరికట్టడం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతని ఆమె గుర్తు చేశారు. పిల్లలకు బాల్యం అనేది చదువు, కలలు, భవిష్యత్తు కోసం ఉండాలి పెళ్లిళ్ల కోసం కాదన్నారు. అందరూ కలిసి పనిచేస్తేనే బాల వివాహ్ విముక్త్ జిల్లాగా మార్చగలమని" ఆమె అన్నారు. ఈ ప్రచార వాహనం కాకినాడ జిల్లా లోని అన్ని మండలంలో ఉన్న దేవాలయాలు, చర్చిలు, మసీదులు మరియు ఇతర పెళ్లి చేసి ప్రదేశాలలో తిరుగుతిందని ముఖ్యముగా కాకినాడ మండలం, పెదపూడి, తాళ్లరేవు, సామర్లకోట, యూ కొత్తపల్లి లోని అన్ని గ్రామములలో ప్రచారం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి సీహెచ్ వెంకటరావు, పీఓఎన్ఐసీ జి. విజయ, పీఓఐసీ బి. శ్రీనివాస్, క్రాఫ్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ కుమారి, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి. శ్రీనివాసరావు, క్రాఫ్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది బి. లక్ష్మి, ఆర్. పుష్ప, బి.చంద్రిక, బి.రత్న పాల్గొన్నారు.

## నగరంలో పార్కులు ఈట్ స్వీట్ స్టాల్స్ బీచ్ ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలి

### కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ అపూర్వ భరత్



ప్రజా భూమి ప్రతినిధి–కాకినాడ

కాకినాడ అర్బన్ డెవలప్ మెంట్అథారిటీ వైస్ చైర్మన్ ,జిల్లా ఇంచార్జి కలెక్టర్ అపూర్వ భారత్‌చే సమీక్షా సమావేశం నిర్వహించబడినది. ఇందులో భాగంగా జిల్లాలో వివిధ అభివృద్ధి పనులు ,బీపీఎస్, ఎల్ ఆర్ ఎస్, మరియు ఐ పి ఎల్ పి అప్లికేషన్ల పై వివరములు వాటి పురోగతిని ప్లానింగ్ సెక్షన్ నుండి తెలుసుకొనుట జరిగినది . ఇంజనీరింగ్ సెక్షన్ వారిని కుడా బీచ్ పార్క్ నిత్యం పరిశుభ్రమైనదిగా , మౌలిక సదుపాయాల కల్పన , ప్రజలకు మరియు పిల్లలకు ఆహ్లాదము కల్పించుటకు , మరియు ఈట్ స్ట్రీట్ స్టాల్స్ అభివృద్ధి చెయ్యాలని , యునైటెడ్ నేషన్ వారి బ్లూ ఫ్లాగ్ (బ్లూ ఫ్లాగ్ ) అప్లికేషను లో మన కుడా బీచ్ పార్క్ భాగం చేసే ఏర్పాటు చేయాలని సూచించారు.

## రేపే బాలరావమ్మ అమ్మవారి తిరునాళ్లు ఘనారంభం

ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ దుగ్గిరాల బాలరావమ్మ అమ్మవారి మాఘ పౌర్ణమి తిరునాళ్ల మహోత్సవాలు శుక్రవారం నుంచి ఆదివారం వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి సిహెచ్ సాయి తెలిపారు. శుక్రవారం ఉదయం విఘ్నేశ్వర పూజ, అఖండ దీపారాధన, అమ్మవారికి పంచామృతాభిషేకం, శ్రీ చండీ హోమం, పల్లకీ సేవలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పాతూరి వెంకటసుబ్బారావు (ఎన్ఆర్ఐ) దంపతులచే అన్న ప్రసాద వితరణ జరగనుండగా, సాయంత్రం తోటపల్లి గ్రామంలో అమ్మవారి ప్రభ మహోత్సవం జరుగుతుందని తెలిపారు.

## తూర్పు గోదావరి జిల్లా డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా బుడ్డెపు నగేష్ బాధ్యతలు స్వీకరణ

ప్రజా భూమి ప్రతినిధి–రాజమహేంద్రవరం


తూర్పు గోదావరి జిల్లా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా బడ్డెపు నగేష్ బుధవారం రాజమహేంద్రవరం వైటిసి ఆవరణలోని డీఆర్‌డీఏ కార్యాలయంలో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ (ఏపిడి) వై సత్యం నాయుడు, పలువురు అధికారులు, కార్యాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. బుడ్డెపు నగేష్ సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్‌గా సహకార శాఖలో పనిచేస్తున్నారు. ప్రస్తుతం డిప్యూటీ రిజిస్ట్రార్ ఫ్యాకల్టీగా రాందాస్ కోఆపరేటివ్ ట్రైనింగ్ సెంటర్, రాజమండ్రిలో విధులు నిర్వర్తిస్తున్నారు. విస్తృత పరిపాలనా అనుభవం కలిగిన ఆయన గతంలో శ్రీకాకుళం, వైఎస్సార్ కడప, విజయనగరం జిల్లాల్లో పలు కీలక పదవుల్లో పనిచేశారు. సీఈఓ, జడ్పీ (శ్రీకాకుళం, వైఎస్సార్ కడప), ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా డీఆర్‌డీఏ, ఎంఈపీఎంఏ, ఎన్‌సీఎల్పీ, ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా సర్వ శిక్షా అభియాన్, జిల్లా ఫైనాన్స్ మేనేజర్‌గా ఎంజీఎన్ఆర్ఈజీఎస్, ఆడిట్ ఆఫీసర్‌గా జీసీసీ, లిక్విడేటర్‌గా విజయనగరం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, సాలూరు కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తించారు. అదేవిధంగా జిల్లా మేనేజర్‌గా విపత్తు నిర్వహణ, జిల్లా ప్రత్యేక అధికారిగా గ్రామ/వార్డు సచివాలయాలు, జిల్లా కోఆర్డినేటర్‌గా కోవిడ్--19 టీకా కార్యక్రమం, ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీగా



డీసీసీబీ లిమిటెడ్, డిప్యూటీ డైరెక్టర్‌గా గిరిజన సంక్షేమం, డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్‌గా ఐటీడీఏ సీతంపేట, ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా హౌసింగ్, జిల్లా కోఆపరేటివ్ ఆఫీసర్‌గా శ్రీకాకుళం జిల్లాల్లో సేవలందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లాలో గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసి, పేదల జీవనోపాధి మెరుగుదలే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.

## ఎస్ యానాం సంక్రాంతి సంబరాలుపై జగన్‌కు ఎమ్మెల్సీ ఇజ్రాయల్ ఫిర్యాదు

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం



ఉప్పలగుప్తం మండలం ఎస్ యానంలో అమలాపురం ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు నిర్వహించిన సంక్రాంతి సంబరాలపై జరిగిన అవకతవకలు, కూటమినేతలు తనపై చేసిన వ్యక్తిగత విమర్శలపైన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి తాడేపల్లిలోని వారి స్వగృహం నందు స్వయంగా కలిసి ఎమ్మెల్సీ ఇజ్రాయల్ వివరించారు. దీనిపై జగన్ మోహన్ రెడ్డి స్పందిస్తూ ఎస్ యానంలో సంక్రాంతి సంబరాల ముసుగులో జరిగిన అవకతవకలపై సీనియర్ వైయస్సార్సీపి నాయకులతో కలిపి నిజనిర్ధారణ కమిటీ ఏర్పాటు చేసి ఈ విషయాన్ని నిగ్గు తేల్చాలని సజ్జల రామకృష్ణారెడ్డికు ఆదేశాలు ఇచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్ల నిబద్ధతతో, అంకితభావంతో పనిచేసే ప్రతి కార్యకర్తకు వైఎస్ఆర్సిపి పార్టీ అండగా ఉంటుందని వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. అదేవిధంగా పార్టీ కోసం, ప్రజా సమస్యలపై నిబద్ధతతో అంకితభావంతో పోరాడుతున్న ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులుబొమ్మి ఇజ్రాయిల్ ని అభినందిస్తున్నానని అన్నారు.

### బాధితులకు న్యాయం చేయాలంటూ

# దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు

### గంటి నుండి కొత్తపేట ఆర్డీఓ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

కొత్తపేట – గంటి గ్రామంలో ఈనెల 2వ తారీఖున దళిత యువకులపై జరిగిన దాడిని నిరసిస్తూ, వారిపై బనాయించిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ దళిత సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన 'చలో గంటి' కార్యక్రమం బుధవారం ఉవ్వెత్తున సాగింది. గంటి గ్రామం నుంచి కొత్తపేట ఆర్డీఓ కార్యాలయం వరకు వందలాది మంది యువతతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పోలీసులు 144 సెక్షన్, సెక్షన్ 30 అమలులో ఉన్నాయని హెచ్చరించినప్పటికీ, ఆంక్షలను లెక్కచేయకుండా దళిత యువత, అంబేద్కర్ వాదులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి నిరసనకు దిగారు. ర్యాలీ అనంతరం ఆర్డీఓ కార్యాలయాన్ని ముట్టడించిన



నిరసనకారులు ఆర్డీవో పి.శ్రీకర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు కీలక డిమాండ్లు ఉంచారు. దళిత యువకులపై దాడి చేసిన నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంతో పాటు హత్యాయత్నం కేసులు నమోదు చేయాలని, నిర్దోషులపై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బాధిత యువకులకు మెరుగైన వైద్యం, భద్రత కల్పించాలని కోరారు. న్యాయం జరగకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఫిబ్రవరి 2న కలెక్టర్, ఎస్పీలను కలిసి కేసు పురోగతిని సమీక్షించి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. అంతవరకు గ్రామ ప్రజలు, బాధిత కుటుంబాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విసికె పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొంతు రమణ, బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు చందు, మాలమహానాడు నాయకులు జక్కల అరుణ్ కుమార్, చికురుమెల్లి మంగరాజు, దళిత నాయకులు కొనాల అంబేద్కర్, పెయ్యిల పరశు రాముడు, కోనాల లాజర్, భీమ్ సైనిక్ రాష్ట్ర అధ్యక్షులు తొర్లపాటి శీతల్, జల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఛలో కాకినాడ కలెక్టరేట్

### సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పిలుపు



ప్రజా భూమి ప్రతినిధి–ఏలేశ్వరం

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుందాం అనే ప్రధానమైన డిమాండ్ ఫిబ్రవరి 25 న కాకినాడ కలెక్టర్ కార్యాలయం ముందు ఉపాధి కూలీలతో ధర్నా నిర్వహిస్తున్నట్లు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి కే జనార్ధన్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మానుకొండ లచ్చబాబులు పిలుపునిచ్చారు. ప్రత్తిపాడు పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశంలో ప్రధానంగా ఉపాధి హామీ చట్టం కాపాడుకుందాం అనే నినాదంతో పాటు స్థానిక సంమస్యలపై పోరాటాలను ఉధృతం చేయడానికి కార్యచరణప్రణాళికను రూపొందించామన్నారు. మండలంలో ప్రతి గ్రామంలో ప్రచారం చేస్తూ మోడీ ప్రభుత్వం ఉపాధి కూలీలను ఏ విధంగా మోసం చేస్తుందనేది వివరిస్తామన్నారు. మోడీ ప్రభుత్వం తన కుట్ర పూరిత మోసపూరిత విధానాలతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా రద్దు చేసే విధంగా ఒక నూతన వి జీ రామ్ జీమిషన్ ను తీసుకు వచ్చిందని దీని ద్వారా ఉపాధి హామీ చట్టం పూర్తిగా ఎత్తివేసి కార్పొరేట్లకు దేశ సంపదను ధరాధత్తం చేయటానికి ఉపాధి నిరుపేదలైన ఉపాధి కూలీల హక్కు చట్టాన్ని రద్దు చేసే కుటిల ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఉపాధి కూలీలు వలసలు పోయే విధంగా భవిష్యత్తులో నిరుపేద ఉపాధి కూలీల జీవన పరిస్థితులు మరింత దుర్భరంగా ఉంటాయని అన్నారు. ఉపాధి కూలీ చట్టాన్ని పరిరక్షించు కునేందుకు 25 చలో కలెక్టరేట్ విజయవంతం చేయాలని ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు భారీ సంఖ్యలో పాల్గొని పోలీ కేకను అన్న వినిపించాలని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాడి నాగేశ్వరరావు, ఈరట నాగ సూర్య కుమారి, చిన్నం అర్జునుడు, చిన్నం వీరాబాబు, మరివాడ మణిక్యం తదితరులు పాల్గొన్నారు

# షెడ్యూల్డ్ కులాల సంక్షేమ పథకాల అమలుపై శాఖల వారీగా సమీక్ష

- వివక్షకు తావులేకుండా అర్హులకు పథకాలు అందాలి
- ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్

ప్రజా భూమి ప్రతినిధి–రాజమహేంద్రవరం

రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కే.ఎస్. జవహర్ బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రయోజనాలపై శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ కే.ఎస్.జవహర్ మాట్లాడుతూ గతంలో తాను ఎక్సైజ్ మంత్రిగా పనిచేసిన సమయంలో ప్రజలందరికీ సంక్షేమ పథకాలు సమానంగా అమలు చేయడమే లక్ష్యంగా బాధ్యతతో పనిచేశామని తెలిపారు. ప్రస్తుతం ఎస్సీ కమిషన్ చైర్మన్‌గా 20 శాతం ప్రజల పట్ల ప్రత్యేక బాధ్యత వహించాల్సి ఉందని, నిబంధనల మేరకు 15 శాతం షెడ్యూల్డ్ కులాలకు అందాల్సిన ప్రయోజనాలు సక్రమంగా అందుతున్నాయా లేదా పర్యవేక్షణ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో ఇంకా అసమానతలు ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని, రెండు గ్లాసులు విధానం కాకుండా నేటి సమాజంలో రెండు బెంచీలు విధానం కొనసాగుతోందన్న వాస్తవాన్ని గుర్తించామని పేర్కొన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా అధికారులు పనిచేస్తూ అర్హత కలిగిన పేద షెడ్యూల్డ్ కుల కుటుంబాలకు చేదోడు వాదోడుగా నిలవాలని సూచించారు. పేదల కోసం పనిచేసే సేవాభావన ప్రతి ఒక్కరిలో ఉండాలని, "మనమే ఆ స్థితిలో ఉంటే" అనే ఆలోచనతో విధులు నిర్వర్తించాలని కోరారు. సంక్షేమ పథకాల అమలులో వివక్ష, సంఘర్షణ చోటు చేసుకుంటున్నట్లు ఆందోళన వ్యక్తం చేస్తూ, కమిషన్ నిర్దేశించిన అధికారాలకు విశేష అధికారాలు ఉన్నప్పటికీ అవి హోదా ప్రదర్శన కోసం కాదని, అర్హులకు న్యాయం చేయడానికేనని స్పష్టం చేశారు. తూర్పు గోదావరి జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం ఉదయం రాజమహేంద్రవరం ఆర్ అండ్ బి అతిథి గృహంలో వివిధ దళిత సంఘాల నాయకులు, ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన అనంతరం చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ, ప్రతి జిల్లాలో సమీక్షలు నిర్వహించి దళిత వర్గాల సమస్యలను గుర్తించి సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కార చర్యలు తీసుకుంటామని తెలిపారు. దళితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, సమాన అవకాశాలు, సమాన భావన కల్పించడమే కమిషన్ బాధ్యతగా తీసుకుంటుందని చెప్పారు. కులరహిత సమాజ నిర్మాణం, అందరూ సమానం అనే భావనను పెంపొందించేందుకే కమిషన్ విస్తృత పర్యటనలు చేస్తోందని వివరించారు. అర్హులకు పథకాలు అందించే ప్రక్రియలో వివక్ష చోటుచేసుకుంటోందని పేర్కొంటూ, ఈ పర్యటన అధికార ప్రదర్శన కోసం కాదని, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన తన వర్గ ప్రజలకు చేరేలా చూడడమే లక్ష్యమన్నారు. రాజకీయాలకు అతీతంగా పనిచేయాలనే ఉద్దేశంతో ఎస్సీ కమిషన్ చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అప్పగించిన ఈ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తున్నామని, ఇందుకు అందరి సహకారం అవసరమని కోరారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు దాటినా రిజర్వేషన్లు ఎందుకన్న ప్రశ్నలు వస్తున్నాయని, తాను కూడా ఒకప్పుడు అలా అనుకున్నానని, కానీ



క్షేత్రస్థాయి పర్యటనల్లో ఇంకా వివక్ష వాస్తవంగా ఉందని గ్రహించానన్నారు. పట్టణ ప్రాంతాల్లో కొంత మేర వివక్ష తగ్గినా, గ్రామీణ ప్రాంతాల్లో అది ఇంకా కొనసాగుతోందని పేర్కొన్నారు. తనకు హోదా ఉన్నందున గౌరవం లభిస్తోందని, కానీ తన సామాజిక వర్గంలో పుట్టిన సాధారణ ప్రజలకు ఇంకా తగిన గుర్తింపు, గౌరవం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి శాఖ తమ శాఖల వారీగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై వాస్తవ సమాచారాన్ని తెలియజేయాలని, తప్పుడు సమాచారం ఇస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అర్హత ఉన్నప్పటికీ ఇప్పటివరకు అందని పథకాలను క్యారీ ఫార్వర్డ్ చేయాలని, వెనరబుల్ ఏరియాలను గుర్తించి ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రెవెన్యూ పరంగా 32, పోలీసు పరంగా 9 అర్జీలు పరిష్కరించాల్సి ఉండగా, వాటిని సంబంధిత అధికారులకు అందజేసి తగిన సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. అవసరమైన అంశాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డీజీపీకి కూడా సమాచారం ఇచ్చి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఎస్సీ కమిషన్ కార్యదర్శి ఎన్. చిన్న రాముడు మాట్లాడుతూ, కమిషన్‌కు అందిన అర్జీలను శాఖల వారీగా వర్గీకరించి, పరిష్కార ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తామని తెలిపారు. అర్హులకు న్యాయం జరిగే వరకు కమిషన్ స్థాయిలో ఫాలోఅప్ కొనసాగుతుందని పేర్కొన్నారు. ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై. మేఘా స్వరూప్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎస్సీ కమిషన్ సూచించిన మార్గదర్శకాలు, ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని శాఖల ద్వారా తగిన చర్యలు తీసుకుని, షెడ్యూల్డ్ కులాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు మరింత సమర్థవంతంగా జరిగేలా పర్యవేక్షణ చేస్తామని తెలిపారు. జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ మాట్లాడుతూ, ఎస్సీ కమిషన్ సూచనల మేరకు పోలీస్ శాఖకు సంబంధించిన అర్జీలను ప్రాధాన్యతతో పరిశీలించి, వివక్ష, అన్యాయాలకు తావు లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. షెడ్యూల్డ్ కులాల భద్రత, హక్కుల పరిరక్షణకు పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందన్నారు. ఈ సమావేశంలో కార్యదర్శి ఎన్. చిన్న రాముడు, జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్, డీఆర్వో టి. సీతారామమూర్తి, ఎస్డీసీ కె. భాస్కర్ రెడ్డి, ఆర్డీవో రాణి సుస్మిత, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎం.డి. ఘయాజుద్దిన్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సమావేశాల లో పాల్గొన్న... నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణ రాజు



ప్రజా భూమి ప్రతినిధి-ప్రత్తిపాడు

తాడేపల్లిగూడెం నియోజకవర్గం కార్యకర్తలు ఆత్మీయ సమావేశం బుధవారం తాడేపల్లిగూడెం నియోజకవర్గం సమన్వయకర్త వడ్డె రఘురాం అధ్యక్షతనలో కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాద్ రాజు మాజీ మంత్రి ప్రకాశం జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ తణుకు నియోజకవర్గం సమన్వయకర్త కారుమూరి నాగేశ్వరరావు నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణ రాజుమాజీ మంత్రి పిఏసి మెంబర్ ఆచంట నియోజకవర్గం సమన్వయకర్త చెరుకువాడ శ్రీ రంగనాథరాజు ,గోపాలపురం నియోజకవర్గం సమన్వయకర్త మాజీ హోమ్ మినిస్టర్ తానేటి వనిత రాజానగరం నియోజకవర్గ సమన్వయకర్త మరియు యువజన విభాగ రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా మాజీ ఎంపీ అమలాపురం రాష్ట్ర మహిళ విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ చింత అనురాధ ఉంగుటూరు నియోజకవర్గ సమన్వయకర్త పుప్పల వాసుబాబు ఎమ్మెల్సీ వంక రవీందర్ ,ఉండి నియోజకవర్గ సమన్వయకర్త పివిఎల్ నరసింహారాజు రాష్ట్ర రైతు విభాగ అధ్యక్షులు రామారావు వివిధ హోదాలో ఉన్న నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సేవా పురస్కారం అందుకున్న ఎమ్మార్వో సూర్యప్రభకు వీఆర్వోలు ఘన సన్మానం



ప్రజా భూమి ప్రతినిధి-ప్రత్తిపాడు

కాకినాడలో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ అపూర్వ భరత్ ఇతర ఉన్నతాధికారులు చేతుల మీదుగా ప్రజా సేవలో విశిష్ట ప్రతిభ చూపినందుకు సేవా పురస్కారాలు,ప్రశాంస పత్రాలు అందుకున్న ప్రత్తిపాడు ఎమ్మార్వో ఎం. సూర్యప్రభ, టైపిస్ట్ ప్రసన్నలను ఆర్.ఐ గోపాలకృష్ణ,మండల వీఆర్వోల సంఘ అధ్యక్షుడు ఈపి రాజేష్ ఆధ్వర్యంలో మండలానికి చెందిన వీఆర్వోలు,మండల రెవెన్యూ సిబ్బంది శాలువాలు కప్పి బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వీఆర్వోలు మాట్లాడుతూ ఎమ్మార్వో ఎం సూర్యప్రభ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో పారదర్శకమైన సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. భూ సంబంధిత సమస్యల పరిష్కారంలో,ప్రభుత్వ పథకాల అమలులో ఎమ్మార్వో సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఆమె సేవా పురస్కారం అందుకోవడం ఎమ్మార్వో కార్యాలయానికి గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు,ప్రజా ప్రతినిధులు, నాయకులు ఎమ్మార్వో ఎం సూర్యప్రభకు,టైపిస్టు ప్రసన్నకు శుభాకాంక్షలు తెలిపారు.

## వేదిరేశ్వరం వాసుల ఆందోళన -కలెక్టర్‌కు వినతిపత్రం




ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

రావులపాలెం - మండలం వేదిరేశ్వరం గ్రామానికి చెందిన కాపురస్తులు ఎన్ హెచ్-216ఈ జాతీయ రహదారి విస్తరణతో తమ ఇళ్లకు నష్టం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తూ సోమవారం అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. రావులపాలెం నుంచి అమలాపురం వరకు జాతీయ రహదారి పక్కన చేపట్టనున్న 24 మీటర్ల రోడ్డు విస్తరణను కాలువ వైపు మార్చాలని వారు కోరారు. ఈ రహదారి విస్తరణ వల్ల వేదిరేశ్వరం సోమసుందరరెడ్డి నగర్ నుంచి రాళ్లగండి వరకు సుమారు 100 కుటుంబాలు ఇళ్లను కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఎస్సీ మాల, బీసీ రజక, బీసీ శెట్టిబలిజ, బీసీ పద్మశాలి, ఓసీ బ్రాహ్మణ, కాపు, క్షత్రియ తదితర వివిధ కులాలకు చెందిన కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని పేర్కొంటూ, ఇళ్లు కోల్పోయే వారికి ప్రత్యామ్నాయంగా ఇంటి స్థలాలు మంజూరు చేసి, అక్కడే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్‌ను కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన కలెక్టర్ తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వేదిరేశ్వరం వాసులు అమలాపురంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూపతిరాజు రామకృష్ణంరాజు, జి. బాలకృష్ణ, నాగచంద్ర, రత్నరాజు, ఎం. నాగరాజు, ఏడుకొండలు, టేకి రాముడు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధారణ తప్పనిసరి


ప్రజా భూమి ప్రతినిధి - నూజివీడు



ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనే అంశంపై నూజివీడు గ్రామీణ సీఐ కె. రామకృష్ణ ఆధ్వర్యంలో నూజివీడు సమీపంలోని తుక్కులూరు హైవేపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో హెల్మెట్ కీలక పాత్ర పోషిస్తుందని, హెల్మెట్ ధరించకపోవడం వల్ల ప్రాణాపాయం ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వాహనదారులకు వివరించారు. హెల్మెట్ ధరించడం చట్టపరంగా తప్పనిసరిగా అమలు చేయాల్సిన నిబంధన అని స్పష్టం చేస్తూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు గ్రామీణ ఎస్సై లక్ష్మణ్?తో, జ్యోతి బసు పాటు పోలీస్ సిబ్బంది పాల్గొని ద్విచక్ర వాహనదారులకు ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించని వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# శాస్త్రోక్తకంగా ప్రారంభమైన శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి కల్యాణోత్సవాలు

- టిటిడి నుంచి పట్టువస్త్రాలు తీసుకొచ్చిన ప్రతినిధులు
- భారీగా పోటెత్తిన భక్తజనం

ప్రజా భూమి ప్రతినిధి-రామచంద్రపురం

పంచరామ క్షేత్రాలలో ఒకటిగా అష్టాదశ మహాశక్తి పీఠాల్లో ఒకటిగా విరాజిల్లుతున్న మహా మహిమాన్వితమైన శైవ క్షేత్రం గా విరాజిల్లుతున్న ద్రాక్షారామ శ్రీ మాణిక్యంబా సమేత శ్రీ భీమేశ్వర స్వామి వార్ల దివ్య కళ్యాణ మహోత్సవాల్లో బాగంగా బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు బుధవారం రాత్రి రోహిణి నక్షత్ర యుక్త సింహళగ్నమందు 10:17 ని.లకు జరుగనున్న సుముహూర్తనికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆలయ ప్రాంగణంతోపాటు స్వామి వార్ల దివ్య కళ్యాణానికి ప్రత్యేకంగా తయారు చేసిన కళ్యాణవేదిక వివిధ రకాల పుష్పాలతో అలంకరించిన వేదిక ప్రత్యేకతను సంతరించుకుని ,మిరుమిట్లు గొలిపే కాంతులతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. బుధవారం నుండి ఫిబ్రవరి 3వతేది మంగళవారం వరకు దేవస్థానంలో వారంరోజుల పాటు స్వామి వార్ల దివ్య కళ్యాణానోత్సవాలు జరగనున్నాయి. నిత్య కార్యక్రమాల్లో భాగంగా బుధవారం ఉదయం 4.30ని.లకు మేలుకొలుపు సుప్రభాత సేవతో ప్రారంభం కానున్న ప్రాతఃకాలార్చన ఉదయం 5.గంటలకు తీర్థపు బిందె, బాలభోగ నివేదన ఉదయం 5.45ని.లకు కళ్యాణమూర్తులను ఆహ్వానించుట ఉదయం 8.15ని.లకు ప్రథమాభిషేకం, లక్షరుద్రాక్ష పూజ, మధ్యాహ్నం 3.30ని. లకు అంకురార్పణ, ధ్వజారోహణం,సాయంత్రం గ 6.గంటలకు నంది వాహనం పై శ్రీ స్వామి వార్ల నగరోత్సవం కార్యక్రమాలు వేదపండితులచే శాస్త్రోక్తంగా నిర్వహించారు. అలాగే సాయంత్రం 5గలకు గరిమెళ్ళ నిఖితా శ్రీవల్లి (ఆల్ ఇండియా రేడియో గ్రేడ్ ఆర్టిస్ట్ మరియు బ్యాక్ సింగర్) బృందంచే శాస్త్రీయ మరియు భక్తి సంగీతం కార్యక్రమం నిర్వహించగా రాత్రి 10.17 ని.లకు శ్రీ స్వామి వార్లకు దివ్య కళ్యాణ మహోత్సవములు అంగరంగ వైభవంగా నిర్వహించారు నీరాజన మంత్రపుష్పములు, ప్రసాద వినియోగం రాత్రి 12 గంటలకు కవాట బంధనంతో తొలిరోజు కార్యక్రమం ముగిసింది. ఈకార్యక్రమానికి టిటిడి నుంచి ప్రతినిధులు స్వామి వార్ల దివ్య కళ్యాణానికి పట్టువస్త్రాలు సమర్పించారు. దీంతో స్వామి వార్ల కళ్యాణం తిలకించేందుకు నియోజకవర్గ నలుమూల నుండి బారీగా భక్తులు తరలివచ్చారు. ద్రాక్షారామం ఎస్ఐ లక్ష్మణ్ ఆద్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ కళ్యాణమహోత్సవ కార్యక్రమంలో దేవాలయం సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వాహణాధికారిణి అల్లు దుర్గా భవాని, వెంకన్న బాబు,ఆలయ అర్చకులు, వేద పండితులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అస్సాగో కాలుష్య సమస్య పరిష్కారం కోసం సబ్ కలెక్టర్ వారికి కాంగ్రెస్ పార్టీ అల్టిమేటం



ప్రజా భూమి ప్రతినిధి-జగ్గంపేట

తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బోడా వెంకట్ తో కలిసి జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివగణేష్ ఆధ్వర్యంలో గోకవరం మండలం గుమ్మల దొడ్డి గ్రామంలో నిర్మాణం చేసిన "అస్సాగో ఇథైల్ ఆల్కహాల్ పరిశ్రమ" కాలుష్య సమస్యను జనవరి నెల ఆఖరి లోపు పరిష్కరించకపోతే స్థానిక ప్రజలతో కలిసి గాంధీయ మార్గంలో శాంతియుత ఆమరణ నిరాహార దీక్షలకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ అల్టిమేటం వినతి పత్రాన్ని రాజమండ్రి సబ్ కలెక్టర్ వారి కార్యాలయంలో సమర్పించారు. అదేవిధంగా గోకవరం మండలంలో ఆ ఆ అపరిష్కృతంగా ఉన్న మరో నాలుగు సమస్యలైనటువంటి శ్రీ సత్య సాయి బాబా మంచినీటి సరఫరా పథకం నిర్వహణ గోకవరం పట్టణంలో ఏజెన్సీ ముఖద్వారం వద్ద శాశ్వత పరిష్కృతంగా ఉన్న ఇరుకు వంతెన అనే జెడ్ బ్రిడ్జి పునర్నిర్మాణం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అనే ప్రభుత్వ ఆసుపత్రి లో సంపూర్ణంగా వైద్యుల నియామకం, ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలలో అదనపు మరుగుదొడ్ల నిర్మాణం, నీటి సదుపాయం కల్పించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు బోడ వెంకట్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యేవరకు కాంగ్రెస్ పార్టీ ప్రజా సమూహాలతో కలిసి ప్రజల కోసం పనిచేస్తూనే ఉంటుందని అన్నారు. జగ్గంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మరోతి శివ గణేష్ మాట్లాడుతూ ఈ జనవరి నెలాఖరులోపు అస్సాగో కాలుష్య సమస్యను పరిష్కరించడం (లేదా) పరిశ్రమను మూసివేయించడం (లేదా) పరిశ్రమను స్థానచలనం చేయడం చేయకపోతే ఫిబ్రవరి ఒకటో తారీకు నుండి స్థానిక బాధితులతో కలిసి గాంధీ మార్గంలో శాంతియుత నిరసన తెలియజేస్తూ సామూహిక ఆమరణ నిరాహార దీక్షలకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అదేవిధంగా గోకవరం మండలంలోని ప్రధాన సమస్యలైన శ్రీ సత్య సాయి బాబా మంచినీటి పథకం నిర్వహణ, గోకవరం ఇరుకు వంతెన నిర్మాణం, ప్రభుత్వాసుపత్రి అయిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు సంపూర్ణంగా వైద్యులను నియమించడం, ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలలో అదనపు మరుగుదొడ్లు, మంచినీరు, వాడుకనీరు సదుపాయాలను వెంటనే ప్రభుత్వం సమకూర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మల్ల దొడ్డి సర్పంచ్ శరకణం మురళి, వైస్ సర్పంచ్ అబ్బిరెడ్డి సత్యనారాయణ, తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరావు, గోకవరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్రాల రత్నజీరావు, గండేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నేదురి భాస్కరరావు, ఏపీ సీసీ ఎస్సీ సెల్ కన్వీనర్ కొండ శ్రీను, రంపచోడవరం నియోజకవర్గం నాయకులు గొంప కొండబాబు యాదవ్, గోమ్మల దొడ్డి స్వరూప్, కాకినాడ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జోడ చైతన్యకుమార్, గోకవరం మండల కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏగుపాటి మహేష్ మరియు గుమ్మలదొడ్డి అచ్యుతాపురం గ్రామాలకు చెందిన నాయకులు, బాధితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## ఆర్ అండ్ ఆర్ కాలనీలలో మిగిలిన పనులు మార్చి 31 నాటికి పూర్తికీ లక్ష్యం

- 50 కోట్ల రూపాయలు నిధులు మంజూరు
- హౌసింగ్ డి ఇ - వర్మ



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

ఆర్ అండ్ ఆర్ కాలనీలలో మిగిలిన ఇళ్లను మార్చి 31 లోపు పూర్తి చేయడం కోసం లక్ష్యంశీ నిర్దేశించుకున్నామని హౌసింగ్ డీ ఈ వర్మ చెప్పారు. తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ నార్లవరం, కొత్తూరు, తూర్పు మెట్ట, టేకూరు, సిద్ధారం, ఎర్రంపేట, చిత్తరెడ్డిపాలెం లలో మిగిలిన 3000 ఇల్లు పూర్తి చేయడం కోసం లక్ష్యాలు నీదేశించామని అని చెప్పారు. ఇప్పటికే ఆయా గ్రామాలలో పనులను ముమ్మరం చేశామని చెప్పారు. ఆయా గ్రామాలలో అంగన్వాడి సెంటర్లు, పంచాయితీ ఆఫీసులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, రైతు భరోసా కేంద్రాలు, ఆయుష్మాన్ భారత్ కేంద్రాలు పూర్తి చేయవలసి ఉందని చెప్పారు. డ్రైనేజీలు, వాటర్ ట్యాంకులు కూడా పూర్తి చేయవలసి ఉందన్నారు. స్కూలు పిల్లలు ఆట స్థలాలు కూడా పూర్తి చేస్తామన్నారు. వీటిలో 331 పూర్తి చేయడం కోసం పనులు ప్రారంభం మించమని చెప్పారు. దర్భ గూడెం సెక్టార్లు మిగిలిన పనులను ఇంతకాలము సకాలంలో బిల్లులు మంజూరు కాక మిగిలిపోయాయని చెప్పారు. ఇప్పటికే ఈ పనులు కోసం 50 కోట్ల రూపాయలు నిధులు మంజూరయ్యాయని చెప్పారు. పనులను సకలలో పూర్తి చేయడం కోసం ఆయా ప్రాంతాలలో అధికారులను అప్రమత్తం చేస్తున్నట్లు చెప్పారు. టార్గెట్ నిర్దేశించి ప్రతివారం కాంట్రాక్టర్కు తగు ఆదేశాలు జారీ చేస్తున్నామని అన్నారు. కాంట్రాక్టర్కు అందుబాటులో జె ఈ లు, వర్క్ ఇన్స్పెక్టర్లను కూడా నియమించినట్లు చెప్పారు. ప్రతి 15 రోజులకు పై స్థాయి అధికారులకు నివేదిస్తున్నట్లు చెప్పారు.

### జాతీయ భద్రతా మాస ఉత్సవాలో భాగంగా" హెల్మెట్ ధారణ తప్పనిసరి




ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు.

నగరంలోని స్థానిక జూట్ మిల్ సెంటర్ వద్ద జాతీయ భద్రతా మాస ఉత్సవాల్లో భాగంగా ఆదిత్య కాలేజీ విద్యార్థులతో స్లాష్ ఫోక్ సాంగ్ వినూత్న రీతిలో రోడ్డుపై ప్రజలందరకు అర్థమయ్యేలా డాన్స్ రూపంలో ప్రదర్శించడం జరిగింది. హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని, తాగి వాహనం నడపవద్దని,అలాగే రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత ఫ్లకార్డులు ప్రదర్శించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఉప రవాణా శాఖ అధికారులు కాలేజీ యాజమాన్యం సిబ్బంది స్థానిక వాహనదారులు పాల్గొన్నారు.

# ప్రతి వాహనదారుడు రహదారి భద్రతా నియమాలు పాటించాలి



ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు

ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్, నూజివీడు డిఎస్పీ కె వి వి ఎన్ వి ప్రసాద్ యొక్క ఆదేశాలపై పెదవేగి ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజశేఖర్ ఆధ్వర్యంలో పెదపాడు ఎస్సై ఆర్. శ్రీను సిబ్బందితో కలిసి రహదారి ప్రమాదాల నివారణ కొరకు కలపర్రు టోల్ గేట్ వద్ద హెల్మెట్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ లేనటువంటి ద్విచక్ర వాహనదారులు హైవేలపై ప్రయాణం చేయడం చాలా ప్రమాదకరమని ఏదైనా ప్రమాదం జరిగితే అది ప్రాణానికి హాని అని తెలియజేస్తూ హెల్మెట్ లేనటువంటి ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను అక్కడకక్కడే కొనుగోలు చేయించి వారికి హెల్మెట్లు ధరించడం గురించి పలు సూచనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వాహనదారులకు రోడ్డు భద్రత గురించి పలు సూచనలు తెలియజేశారు. కారులో ప్రయాణం చేసేటటువంటి వారు సీట్ బెల్ట్‌లు తప్పక ధరించాలని ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ల కలిగి ఉండాలని, రహదారి నియమ నిబంధనలను పాటిస్తూ గబ్యస్థానాల కు సురక్షితంగా చేరాలని మీ కొరకు మీ కుటుంబం ఎదురుచూస్తూ ఉంటుందని అశ్రద్ధ నిర్లక్ష్యం ద్వారా వాహనాలు నడిపితే మీకే కాకుండా ఎదుటివారికి కూడా ప్రాణహాని కలుగుతుందని ప్రతి ఒక్కరూ గ్రహించాలని, వాహనాలను నిర్లక్ష్యంగా అతివేగంగా నడపడం వలన ఏ తప్పు చేయనటువంటి వారికి కూడా ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రమాదాల నివారణ కొరకు ప్రతి ఒక్కరు బాధ్యతతో జాగ్రత్తగా వాహనాలను నడపాలని ఈ సందర్భంగా ప్రజలకు అవగాహనను కల్పించిన పెదపాడు ఎస్సై ఆర్. శ్రీను తెలిపారు.

# ఎస్ ఎస్ సి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ వెట్రీ సెల్వి



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

జిల్లాలో ఎస్ఎస్ సి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి విద్యా శాఖాధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి ఎస్ఎస్ సి పరీక్షల సన్నద్ధత, 100 రోజుల ప్రణాళికలపై ఉపాధ్యాయులు, బుధవారం ఎం ఈ ఓలు, విద్యా శాఖాధికారులతో కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఎస్ఎస్ సి పరీక్షలలో జిల్లా నూరు శాతం ఉతీర్ణత సాదించేందుకు జిల్లాలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రధాన ఉద్దేశ్యమని, ఉపాధ్యాయులు ఆ దిశగా కృషి చేయాలన్నారు. 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో ఇంతవరకు 56 రోజులు పూర్తి అయిందని, తరగతుల వారీగా విద్యార్థుల విద్యా సామర్థ్య స్థాయిలు తెలుసుకుని, విద్యార్థులు ఏ సబ్జెక్టు లో వెనుకబడి ఉన్నారో తెలుసుకుని ఆయా సబ్జెక్టుల బోధనపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి మిగిలిన 46 రోజులు విద్యార్థులు కష్టపడి విద్యాభ్యాసం చేసేలా పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు. విద్య ప్రాధాన్యత పట్ల, విద్యా ద్వారా ఉన్నతస్థాయికి ఏ రకంగా చేరుకోవచ్చో అనే అంశాలపై విద్యార్థులలో ప్రేరణ కలిగిస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. నూరు శాతం అత్యుత్తమ ఫలితాలు సాదించేందుకు కృషిచేసిన పాఠశాలలను సత్కరిస్తామన్నారు. పరీక్షలకు సన్నద సమయంలో విద్యార్థినీ, విద్యార్థులలో ఎటువంటి ఒత్తిడి లేకుండా ఉపాధ్యాయులు చూడాలన్నారు. డీ ఈ ఓ వెంకటలక్ష్మమ్మ, ఎంఈ ఓ లు, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### చిన్న గరుడ వాహనంపై శ్రీ శోభనాచల స్వామి

ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

మాఘమాస రథసప్తమి ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు బుధవారం ఆగిరిపల్లి గ్రామంలోని స్వయంభూ శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహ స్వామి వారు చిన్న గరుడ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారని ఆలయ కార్యనిర్వహణ అధికారి సిహెచ్ సాయి తెలిపారు. వేకువఝామున స్వామివారికి సుప్రభాత సేవ, అభిషేక స్నానం, విశేష అలంకరణతో నిత్య పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించగా, ఉదయం 10 గంటలకు వలివేటి వారి ఆధ్వర్యంలో శాంతి కళ్యాణం, రాత్రి 7 గంటలకు యండూరి వారి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వేదాంతం శేషబాబు, గుడిపూడి అనంతకృష్ణ శాంతి కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం చిన్న గరుడ వాహనంపై స్వామి వారు ఆగిరిపల్లి మాడవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చుగా, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.